జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం




రంగారెడ్డి | శుక్రవారం 7 ఫిబ్రవరి 2025 | సంపుటి : 17 | సంచిక : 280 | వెల: రూ.5 | పేజీలు: 08 | RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పూర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

# ఎవరినీ ఉపేక్షించను

- మంత్రులకు సీఎం చంద్రబాబు క్లాస్
- అప్పుడు పర్వాలేదు..
- కానీ ఇప్పుడు ఊరుకునేది లేదు..
- మంత్రులు స్లోగా ఉంటే కుదరదు...
- అనంతరం మంత్రులతో మాట్లాడిన చంద్రబాబు
- తొలి ఆరు నెలలు మంత్రులను పట్టించుకోలేదని వెల్లడి
- మంత్రులు ఇక గేర్లు మార్చాల్సిందేనని స్పష్టీకరణ



ప్రజాజ్యోతి అమరావతి

కేబినెట్ సమావేశం అనంతరం మంత్రులతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దిశానిర్దేశం చేశారు. కేబినెట్ సమావేశం అనంతరం మంత్రులతో వేరుగా భేటీ అయిన ముఖ్యమంత్రి.. పలు కీలక అంశాలను పేర్కొన్నారు. మంత్రుల పనితీరు మెరుగుపడాలని స్పష్టం చేశారు. అధికారంలోకి వచ్చిన తొలి 6 నెలలు రాష్ట్రాన్ని చక్కదిద్దుకోవడంపైనే దృష్టి కేంద్రీకరించానని, మంత్రుల పనితీరు గురించి పెద్దగా పట్టించుకోలేదని అన్నారు. కానీ ఇకపై మంత్రుల పనితీరుపై ఫోకస్ పెడతానని, ఎవరినీ ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. మంత్రులు నిదానంగా ఉంటే కుదరదని, గేర్లు మార్చి ముందుకు వెళ్లాలని అన్నారు. మంత్రుల పనితీరుపై నిరంతర పర్యవేక్షణ ఉంటుందని చంద్రబాబు పేర్కొన్నారు. ఇక, మంత్రులు ఆప్కోస్ ద్వారా కాకుండా... శాఖల వారీగా ఔట్ సోర్సింగ్ సిబ్బందిని తీసుకోవచ్చని సూచించారు. అందరూ గేర్ మార్చాలని.. పనితీరు మెరుగుపరుచుకోవాలని సూచించారు సీఎం. మంత్రుల ఫైల్స్ క్లియరెన్స్‌పై పెర్ఫార్మెన్స్‌ను సీఎం చదివి వినిపించారు. మొదటి ఆరునెలలు పర్వాలేదని.... ఇక ఊరుకునేది లేదన్నారు. ఫైల్స్ క్లియరెన్స్‌లో సాక్షాత్తు ముఖ్యమంత్రి 3వ స్థానంలో - మిగతా3లో

## మంత్రులకు ర్యాంకులు.. పనితీరు.. మంత్రులకు ర్యాంకులు

- అగ్రస్థానంలో ఫరూక్.. ఆఖరి ర్యాంకు వాసంశెట్టి సుభాష్
- సీఎం చంద్రబాబుకు ఆరో ర్యాంకు
- డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కు పదో ర్యాంకు



# జగన్‌కు మతి భ్రమించింది

- పయ్యావుల కేశవ్
- 30 ఏళ్లు తానే సీఎం అని జగన్ కలలు కంటున్నారంటూ కేశవ్ ఎద్దేవా
- కేడర్ లో నమ్మకం నింపడానికి ప్రయాసపడుతున్నారని వ్యాఖ్య
- జగన్ కలలు కల్లలుగానే మిగిలిపోతాయన్న కేశవ్

అమరావతి

వైసీపీ అధినేత జగన్ పై ఏపీ ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. 30 ఏళ్లు తానే సీఎం అని జగన్ కలలు కనడంలో తప్పు లేదని... అయితే ఆ కలలను నిజం అనుకోవడంలోనే ఇబ్బంది ఉందని అన్నారు. జగన్ ఆ మాత్రం కలలు కనకపోతే... ఆయనకు, ఆయన కేడర్ కు నిద్ర పట్టదని ఎద్దేవా - మిగతా3లో

# బీసీ కార్పొరేషన్ రుణాల దరఖాస్తు గడువు పెంపు

- రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత
- ఈ నెల 12 వరకూ దరఖాస్తుల స్వీకరణ
- 2 నెలల్లో యూనిట్లు గ్రౌండయ్యేలా చర్యలు
- అర్హులకే ఆర్థిక చేయూతనివ్వండి : మంత్రి సవిత



ప్రజాజ్యోతి విజయవాడ

ప్రభుత్వమందిస్తున్న బీసీ కార్పొరేషన్ల రుణాలను అర్హులందరికీ అందజేయాలని, గడువులోగా యూనిట్లు గ్రౌండింగయ్యేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖమంత్రి ఎస్.సవిత స్పష్టంచేశారు. లబ్ధిదారుల నుంచి వస్తున్న వినతులను దృష్టిలో పెట్టుకుని బీసీ, ఈడబ్ల్యూఎస్, కాపు సహా వివిధ కార్పొరేషన్ల ఆధ్వర్యంలో మంజూరు చేస్తున్న యూనిట్లకు దరఖాస్తుల గడవును ఈ నెల 12 వ తేదీన వరకూ పెంచుతున్నట్లు వెల్లడించారు. గురువారం విజయవాడ నగరం గొల్లపూడిలో ఉన్న బీసీ భవన్ లో రాష్ట్రంలో వివిధ బీసీ కార్పొరేషన్ల చైర్మన్లు, డైరెక్టర్లతో - మిగతా3లో



## బీజేపీకి మొదటి ప్రాధాన్యత దేశమే

- కులమత ద్వేశాలను కాంగ్రెస్ రెచ్చగొట్టే ప్రయత్నం
- కాంగ్రెస్‌ను చీల్చి చెండాడిన మోదీ
- ప్రజల మధ్య చిచ్చు పెట్టేందుకు ప్రయత్నం చేస్తుంది
- మా విధానాలలో "నేషన్ ఫస్ట్" అనే స్ఫూర్తిని పరిగణించాం
- 2014 తర్వాత దేశం ఒక కొత్త నమూనాను చూసింది
- కాంగ్రెస్ స్వార్థపూరిత రాజకీయాలు అందరినీ మోసం చేశాయి
- వీరి సమయంలో దేశం అత్యవసర పరిస్థితిని కూడా చూసింది

## అక్రమ వలసదారుల తరలింపు కొత్తేమీ కాదు




# ఏపీలో ప్రశ్నించే స్వరాలు పెరిగాయి


- చంద్రబాబు చొక్కాలు పట్టుకునే రోజులు దగ్గర్లోనే ఉన్నాయి
- చంద్రబాబును నమ్మడమంటే పులినోట్లో తలపెట్టడమేనని అప్పుడే చెప్పా
- చీటింగ్‌లో చంద్రబాబు పీహెచ్ డీ చేశారంటూ తీవ్ర వ్యాఖ్యలు
- తాడేపల్లిలోని వైసీపీ కార్యాలయంలో జగన్ ప్రెస్ మీట్
- చంద్రబాబు అబద్ధాలు, మోసాలను ప్రజలకు వివరిస్తామన్న మాజీ సీఎం
- విజయసాయిరెడ్డికైనా, మరెవరికైనా... విశ్వసనీయత ముఖ్యం: జగన్
- భయపడో, రాజీపడో వెళ్లిపోతే ఎలాగని జగన్ ప్రశ్న
- ఐదేళ్లు కష్టపడితే మన సమయం వస్తుందని వ్యాఖ్య



ప్రజాజ్యోతి అమరావతి

చంద్రబాబు మోసాల్లో పీహెచ్‌డీ.. నటనలోనూ మేటి అని వైయస్ఆర్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో ఆర్థిక వ్యవస్థపై చంద్రబాబు వక్రీకరణ చేస్తున్నారు. బాబు హయాంలో దేశంలో ఏపీ జీడీపీ వాటా 4. 47 శాతం ఉంది. వైఎస్సార్‌సీపీ హయాంలో దేశంలో ఏపీ జీడీపీ వాటా రాష్ట్ర వాటా 4.80కి పెరిగింది. దావోస్ పర్యటనలకు వెళ్లి.. ఎన్నో అబద్ధాలు చెప్పారు 12 మంది ఎంపీలున్న బీహార్.. బడ్జెట్‌లో - మిగతా3లో

# బీజేపీకి మొదటి ప్రాధాన్యత దేశమే



**న్యూఢిల్లీ :** సమాజంలో కాంగ్రెస్ కులమత ద్వేశాలను రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తుందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ఈ క్రమంలో ప్రజల మధ్య చిచ్చు పెట్టేందుకు ప్రయత్నం చేస్తుందని రాజ్యసభలో ధన్యవాద తీర్మానంపై చర్చించిన క్రమంలో పేర్కొన్నారు. మా విధానాలలో "నేషన్ ఫస్ట్" అనే స్ఫూర్తిని పరిగణించామని పేర్కొన్నారు. 2014 తర్వాత దేశం ఒక కొత్త నమూనాను చూసిందని చెప్పారు. కాంగ్రెస్ స్వార్థపూరిత రాజకీయాలు అందరినీ మోసం చేశాయని మోదీ వ్యాఖ్యానించారు.

**బాబా సాహెబ్ ఆలోచనలు..**

మేము బాబా సాహెబ్ ఆలోచనలను ముందుకు తీసుకెళ్లి పేదలకు సహాయం చేశామని మోదీ అన్నారు. కాంగ్రెస్ దానిని గతంలో తీవ్రమైన సంక్షోభంగా మార్చిందని గుర్తు చేశారు. 2014లో మా ప్రభుత్వం ఈ ఆలోచనను పూర్తిగా మార్చేసింది. నైపుణ్యాభివృద్ధి, పారిశ్రామిక వృద్ధికి మేము ప్రాధాన్యత ఇచ్చామని చెప్పారు. ఆ క్రమంలో మొదటిసారి వ్యాపారంలోకి వస్తున్న వారికి ముద్ర పథకం ద్వారా ఎలాంటి హామీ లేకుండా రుణం ఇస్తున్నట్లు వెల్లడించారు.

**రంగులు మార్చడంలో..**

మనం చరిత్రను పరిశీలిస్తే కాంగ్రెస్ బాబా సాహెబ్ అంబేద్కర్‌ను ద్వేషించిందని, ఆయనపై ఎంత కోపంగా ఉందో మనకు తెలుస్తుందన్నారు మోదీ. బాబా సాహెబ్‌ను భారతరత్నకు ఎప్పుడూ అర్హులుగా పరిగణించలేదన్నారు. కానీ ప్రస్తుతం ఈ దేశ ప్రజలు బాబా సాహెబ్ భావాలను గౌరవించారు. ఈ సమయంలో కాంగ్రెస్ తప్పక జై భీమ్ అనాల్సి వస్తుందన్నారు. వాళ్ళు ఎప్పటికప్పుడు రంగులు మార్చుకుంటారని ఎద్దేవా చేశారు. రాష్ట్రపతి ప్రసంగం స్ఫూర్తిదాయకంగా, ప్రభావవంతంగా, భవిష్యత్తు పనుల కోసం మనందరికీ మార్గదర్శకంగా ఉందన్నారు.

**నెహ్రూ సమయంలో కూడా..**

దేశానికి తొలి ప్రభుత్వ సమయంలో నెహ్రూ గారు ప్రధానమంత్రిగా ఉన్నారు. ఆ క్రమంలో ముంబైలో కార్మికుల సమ్మె జరిగింది. అందులో ప్రముఖ గీత రచయిత మజ్రూహ్ సుల్తాన్‌పురి బానిస అనే పాటను పాడారు. దీనికి గాను నెహ్రూ జీ అయనను జైల్లో పెట్టారు. ఆ క్రమంలో ప్రముఖ నటుడు బలరాజ్ సాహ్ని ఊరేగింపులో పాల్గొన్నారు. ఆయనను కూడా జైల్లో పెట్టారు. లతాజీ సోదరుడు హృదయనాథ్ మంగేష్కర్ ఆల్ ఇండియా రేడియోలో వీర్ సావర్కర్ పై ఒక కవిత పఠించాలని అనుకున్నారు. దీని కారణంగా అయనను ఆకాశవాణి నుంచి బహిష్కరించారు.

**రాజ్యాంగ స్ఫూర్తిని..**

వీరి సమయంలో దేశం అత్యవసర పరిస్థితిని కూడా చూసిందన్నారు మోదీ. రాజ్యాంగాన్ని ఎలా తుడిచిపెట్టారో గుర్తు చేశారు. రాజ్యాంగ స్ఫూర్తిని తుంగలో తొక్కారు. ఇదంతా వారి అధికారం, ఆనందం కోసమే జరిగింది. అత్యవసర పరిస్థితి సమయంలో ప్రముఖ కళాకారుడు దేవ్ ఆనంద్‌ని అత్యవసర పరిస్థితికి మద్దతు ఇవ్వమని కోరారు. దేవ్ ఆనంద్ నిరాకరించారు. దీంతో దూరదర్శన్‌లో దేవ్ ఆనంద్ సినిమాలు నిషేధించబడ్డాయి. ఆ తర్వాత కిషోర్ కుమార్ కాంగ్రెస్ తరపున పాడటానికి నిరాకరించారు. దీంతో కాంగ్రెస్ పార్టీ ఆల్ ఇండియా రేడియోలో కిషోర్ పాటలను నిషేధించింది.

**దశాబ్దాలుగా పెండింగ్ ప్రాజెక్టులకు..**

గతంలో పనులు ఎలా జరిగేవో ప్రధాని మోదీ ఉదాహరణతో సహా చెప్పారు. ఉత్తరప్రదేశ్‌లో వ్యవసాయం కోసం సరయు కాలువ ప్రాజెక్టు ఉంది. దీనికి 1972లో ఆమోదం లభించింది. అది 5 దశాబ్దాలుగా అలాగే కొనసాగింది. కానీ 2021లో మేము వచ్చి దీన్ని ప్రారంభించాము. జమ్మూ కశ్మీర్‌లోని ఉధంపూర్-శ్రీనగర్-బారాముల్లా ప్రాజెక్టుకు 1994లో ఆమోదం లభించింది. 3 దశాబ్దాల తర్వాత మేము దానిని 2025లో పూర్తి చేశాము. ఒడిశాలోని హరిదాస్‌పూర్-సారదీప్ రైల్వే లైన్ 1996లో ఆమోదించబడింది. మేము దీన్ని 2019లో కూడా కంప్లీట్ చేశాం. అసోంలోని బోగి బ్రిట్ 1989లో మంజూరు చేశారు. ఇది 2018లో పూర్తయింది. కాంగ్రెస్ హయాంలో ప్రాజెక్టులను ఆలస్యం చేయడం ఒక సంస్కృతిగా మారిపోయిందన్నారు మోదీ. ఈ కాంగ్రెస్ సంస్కృతిని వదిలించేందుకు మేము 'ప్రగతి' అనే వ్యవస్థను సృష్టించి పూర్తి చేశామని మోదీ స్పష్టం చేశారు.

# అక్రమ వలసదారుల తరలింపు కొత్తేమీ కాదు



**న్యూఢిల్లీ :** అమెరికా అక్రమ వలసదారులను తిరిగి స్వదేశానికి పంపుతోన్న తరుణంలో.. వారి పట్ల ఆ దేశం వ్యవహరిస్తున్న తీరుపై రాజ్యసభలో ప్రతిపక్షాలు గురువారం తీవ్ర నిరసన వ్యక్తం చేశాయి. ఈ నేపథ్యంలో కేంద్ర విదేశాంగ శాఖ మంత్రి ఎస్. జైశంకర్ రాజ్యసభలో స్పందించారు. అక్రమ వలసదారులను స్వదేశానికి పంపడం నేడు కొత్తేమి కాదన్నారు. ఇది ఆ దేశ ప్రామాణిక విధానమని ఆయన తెలిపారు. విమానంలో వారిని తిరిగి తీసుకు వస్తున్న తరుణంలో వారి పట్ల అమర్యాదగా ప్రవర్తించడం మాత్రం సరికాదని మంత్రి జైశంకర్ అభిప్రాయపడ్డారు. విదేశాలల్లో చట్టవిరుద్ధంగా నివసిస్తున్నట్లు తేలితే తమ పౌరులను తిరిగి తీసుకు రావడం అన్ని దేశాల ప్రాథమిక బాధ్యత అని మంత్రి జైశంకర్ స్పష్టం చేశారు. అయితే ఇలా దేశం నుంచి వెనక్కి పంపుతోన్న వారి పట్ల అమర్యాదగా ప్రవర్తించకుండా ఉండాలని.. అమెరికా అధికారులతో తాము సంప్రదింపులు జరుపుతోన్నట్లు ఆయన తెలిపారు. ఇక బహిష్కరణకు గురైన వారు అందించిన సమాచారం ఆధారంగా.. ఏజెంట్లు.. ఏజెన్సీలపై కఠిన చర్యలు ఉంటాయన్నారు. ఈ అంశంపై అమెరికా ప్రభుత్వంతో చర్చిస్తున్నామన్నారు. ఇదే సమయంలో.. చట్టబద్ధమైన ప్రయాణికులకు వీసాలను సులభతరం చేయడంతోపాటు .. అక్రమ వలసదారులపై కఠినమైన చర్యలు తీసుకోవడం ఉండాలన్నారు. అయితే మహిళలు, చిన్న పిల్లలతో ఈ విధంగా వ్యవహరించడం లేదని తమకు సమాచారం అందిందని తెలిపారు.

మరోవైపు లోక్‌సభలో.. యూఎస్‌లో అక్రమంగా నివసిస్తున్న వారిని తిరిగి స్వదేశానికి పంపడంపై కాంగ్రెస్ ఎంపీలు మాణికం ఠాగూర్, గౌరవ్ గోగొయ్‌లతోపాటు కేసీ వేణుగోపాల్ ఇచ్చిన వాయిదా తీర్మానానికి సంబంధించి నోటీసులు అందజేశారు. అమృత్‌సర్‌లో బుధవారం సీ 17 యుద్ధ విమానంలో 104 మంది భారతీయ అక్రమ వలసదారులు యూఎస్ నుంచి తిరిగి వచ్చిన సంగతి తెలిసిందే. ఇంకోవైపు యూఎస్ నుంచి స్వదేశానికి తిరిగి వచ్చిన వలసదారుల చేతులకు సంకెళ్లు వేశారంటూ విమర్శలు వెల్లువెత్తాయి. దీనిపై ప్రతిపక్షాలు సైతం మండిపడుతోన్నాయి.

**బహిష్కరణపై ప్రభుత్వం మౌనం..**
**మండిపడుతోన్న ప్రతిపక్షాలు..**

అమెరికా నుంచి బహిష్కరణకు గురైన భారతీయుల పట్ల ప్రభుత్వం వ్యవహరించిన తీరును ప్రతిపక్ష పార్టీలకు చెందిన పలువురు ఎంపీలు విమర్శించారు. అక్రమ వలసదారుల పట్ల వ్యవహరించిన తీరు పట్ల ఈ సందర్భంగా వారు ప్రశ్నించారు. ఈ ప్రయాణంలో తమ చేతులకు సంకెళ్లు వేశారని.. అమృత్‌సర్ విమానాశ్రయానికి చేరుకున్న అనంతరం తమ చేతులకు ఉన్న సంకెళ్లు విప్పారంటూ అక్రమ వలసదారులు పేర్కొన్నారు. అదీకాక ఈ వ్యవహారంపై కాంగ్రెస్ పార్టీ ఎంపీలు మల్లికార్జున్ ఖర్గే, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, ఎస్పీ అధినేత అఖిలేష్ యాదవ్‌తోపాటు ఇతర ప్రతిపక్ష ఎంపీలు అమెరికా అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అందుకు నిరసనగా.. పార్లమెంట్‌లో ప్రదర్శన నిర్వహించారు. అలాగే మరికొంత మంది నాయకులు అయితే చేతులకు సంకెళ్లు ధరించారు.

# వన్ టైమ్ టోల్ పాస్




**న్యూఢిల్లీ :** జాతీయ రహదారులపై ప్రయాణించే మధ్యతరగతి, ప్రైవేట్ కార్ల యజమానులకు టోల్ ఛార్జీల వసూల నుంచి కొంత ఉపశమనం కల్పించేందుకు కేంద్ర రోడ్డు, రవాణా శాఖ సరికొత్త ఆలోచన చేస్తోంది. ఇప్పటి వరకు ఎప్పుడు టోల్ రోడ్డు ఎక్కితే.. అప్పుడు టోల్ ఛార్జ్ వసులూ చేస్తున్నారు. ప్రయాణించే దూరం, వాహనం రకాన్ని బట్టి ఈ టోల్ ఉంటుంది. అయితే.. కొత్త విధానంలో వార్షిక టోల్ పాస్ విధానాన్ని ప్రవేశపెట్టాలని కేంద్రం భావిస్తోంది. ఇది.. మధ్యతరగతి వర్గాలకు, ప్రైవేట్ కార్ల యజమానుల లబ్ధి చేకూర్చనుంది. కేంద్ర రోడ్డు రవాణా శాఖ ప్రతిపాదిస్తున్న "వార్షిక టోల్ పాస్" ఆఫర్ ను తీసుకోవాలంటే.. కారు యజమానులు రూ. 3,000 చెల్లించాల్సి ఉంటుంది. పాస్ తీసుకున్నప్పటి నుంచి ఆ కారులో 12 నెలల పాటు దేశంలోని టోల్ రోడ్లపై అపరిమిత ప్రయాణం చేసే అవకాశం పొందుతారు. అదే తీరుగా.. "జీవితకాల పాస్" ఆప్షన్‌ను కూడా ప్రవేశపెట్టే అవకాశాలున్నాయని కేంద్ర ప్రభుత్వ వర్గాలు తెలుపుతున్నాయి. ఈ విధానంలో.. వాహన యజమానులు ముందుగానే రూ. 30 వేలు ముందస్తు చెల్లింపులు చేయాల్సి ఉంటుంది. ఈ ఆప్షన్ లో పాసు తీసుకున్న వారికి లైఫ్ టైమ్ అంటే.. 15 సంవత్సరాల పాటు టోల్ పాస్ పొందవచ్చు. జాతీయ రహదారుల ద్వారా ప్రయాణించే ప్రైవేట్ కార్ల యజమానులకు నెలవారీ పాస్‌లు అందిస్తున్నారు. వాళ్లు తీసుకున్న ఫాస్ట్ ట్యాగ్ లోనే ఈ సౌకర్యం కల్పించగా.. ఇందుకోసం నెలకు రూ. 340 చెల్లించాల్సి ఉంటుంది. అంటే సంవత్సరానికి ఒక్కో కారు యజమాని రూ. 4,080 చెల్లిస్తున్నట్లు. అలాంటి వాళ్లంతా.. ఈ కొత్త ఆఫర్ ద్వారా రూ. 3,000 తోనే, 12 నెలల పాటు టోల్ రోడ్లపై అపరిమిత ప్రయాణం చేసే అవకాశం కల్పిస్తారని సమాచారం. అంటే.. ఏడాదికి రూ. 1,080 ఆదా చేసుకోవచ్చు. ఈ కొత్త ఆఫర్ ను సైతం ఫాస్ట్‌ట్యాగ్ సిస్టమ్‌లోనే అమలు చేయనున్నారు. ఇప్పుడు వాడుతున్న ఫాస్ట్ ట్యాగ్ లోనే సరికొత్తగా ఏడాది, లైఫ్ టైమ్ ఆఫర్లను జోడించనున్నారు. ఫాస్ట్‌ట్యాగ్ ద్వారా ఆ వివరాలు ఆటోమేటిక్‌గా గుర్తించనున్నారు. ఇది నిత్యం టోల్ రోడ్లపై తిరిగే ప్రయాణికులకు సౌకర్యవంతంగా ఉంటుందని కేంద్రం భావిస్తోంది. దేశంలో టోల్ రోడ్లు, వసూలు చేస్తున్న టోల్ రుసుములపై కొంత అసంతృప్తి ఉన్న విషయం అందరికీ తెలుసు. అందుకే.. కేంద్రం సైతం క్రమంగా టోల్ వసూళు లో కొత్త విధానాలు, ఆఫర్లు ప్రకటిస్తోంది. ప్రస్తుత ఆలోచన కార్యరూపం దాల్చితే.. హైవే వినియోగదారులకు టోల్ ఛార్జుల నుంచి మరింత ఉపశమనం కలుగుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు. కేంద్ర రోడ్డు, రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ ఈ విషయంపై ఇటీవల ప్రకటన ఇచ్చారు, ప్రైవేట్ కార్ల యజమానులకు వీలుగా, సౌకర్యం కలిగించే ఆఫర్లను తీసుకువస్తున్నట్లు ఆయన వెల్లడించారు. గత సంవత్సరం 2023-24లో దేశంలో రూ. 55,000 కోట్ల టోల్ ఆదాయం వసూలైంది. ఈ ఆదాయంలో ప్రైవేట్ కార్ల భాగస్వామ్యం కేవలం 8,000 కోట్ల వరకు మాత్రమే ఉంటుందని అధికారులు తెలుపుతున్నారు. అయితే, టోల్ లావాదేవీలు, వసూళ్ల ధోరణి పరిశీలిస్తే.. 53% లావాదేవీలు ప్రైవేట్ కార్లవే అని తెలుస్తోంది. కానీ టోల్ వసూళ్లలో వాటా కేవలం 21% మాత్రమేగానే ఉంటోంది. అందుకే.. సరికొత్త విధానంలో వీరికి కొంత మేర లబ్ధి చేకూర్చాలని కేంద్రం ఆలోచన చేస్తున్నట్లు తెలుస్తోంది. అంతేకాకుండా, టోల్ ప్లాజాలలో ఉదయం 6 గంటల నుంచి రాత్రి 10 గంటల మధ్య దాదాపు 60 శాతం ట్రాఫిక్ ప్రైవేట్ వాహనాలదే. అయినప్పటికీ, వాణిజ్య వాహనాల రాకపోకలు పగలు, రాత్రి అంతా దాదాపు సమానంగా ఉంటుంది. ఈయర్లీ పాస్ ఆఫర్ అమలు చేస్తే మొదట్లో నేషనల్ హైవే అథారిటీ కొంత ఆదాయాన్ని కోల్పోవచ్చని అంటున్నారు. అయినప్పటికీ, కొన్ని సంవత్సరాలలో ఈ పాస్‌లకు గిరాకీ పెరుగుతుందని, వాహనదారులు ఈ పాస్ లను తీసుకుంటారని అంటున్నారు. ముఖ్యంగా ప్రైవేట్ కార్ల యజమానులు.. ఈ కొత్త సౌకర్యాన్ని ఉపయోగించుకొని జాతీయ రహదారులపై మరింత దూరం, మరిన్ని ఎక్కువ సార్లు ప్రయాణాలు చేస్తారని అంచనా వేస్తోంది.

## ఢిల్లీలో మేము ఓడిపోతాం.. గెలుపు ఆపార్టీదే

తేల్చేసిన కాంగ్రెస్ అగ్రనేత

ఎగ్జిట్ పోల్స్‌లో బీజేపీదే గెలుపు అంటూ అన్ని సర్వేలు స్పష్టం చేశాయి.




**న్యూఢిల్లీ :** ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు మరికొన్ని గంటల్లో వెలువడనున్నాయి. ఇక ఈ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ముగియగానే.. ఎగ్జిట్ పోల్స్‌లో బీజేపీదే గెలుపు అంటూ అన్ని సర్వేలు స్పష్టం చేశాయి. అలాంటి వేళ.. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, ఢిల్లీ మాజీ సీఎం షీలా దీక్షిత్ కుమారుడు సందీప్ దీక్షిత్ గురువారం న్యూఢిల్లీలో ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఫిబ్రవరి 5వ తేదీన జరిగిన న్యూఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీ మళ్లీ అధికారాన్ని చేపడుతోందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. ఎగ్జిట్ పోల్స్‌లో సర్వేలు బీజేపీ విజయం సాధిస్తుందని చెబుతున్నప్పటికీ.. ఢిల్లీలో మాత్రం ఆప్ చాలా బలంగా ఉందన్నారు. అయితే ఎగ్జిట్ పోల్స్ అంచనాలు ఆప్‌ను తక్కువ అంచనా వేశాయన్నారు. ఈ ఎగ్జిట్ పోల్స్ సర్వేలను విశ్వసించలేమని చెప్పారు. ఢిల్లీ ప్రజలు సైతం ఆమ్ ఆద్మీ పార్టీ ఇచ్చిన హామీల పట్ల ఆసక్తి కనబరిచారని పేర్కొన్నారు. శనివారం ఈ ఎన్నికల ఫలితాలు వెలువడనున్నాయని చెప్పారు. ఇక ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ.. ప్రభావం చూపిందన్నారు. ఈ ఎన్నికల్లో తమ పార్టీ 17 నుంచి శాతం ఓట్లు సాధించ వచ్చని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ ఎన్నికల్లో పార్టీ బాగా పోరాడిందన్నారు.

అయితే ఓటర్లు ఏ మేరకు మద్దతు తెలిపారో.. ఈ ఎన్నికల ఫలితాల్లో ప్రతిబింబించాలన్నారు. మరోవైపు కాంగ్రెస్ ఎంపీ ప్రమోద్ తివారీ మాట్లాడుతూ.. ఆప్, బీజేపీపై మండిపడ్డారు. ఈ ఎన్నికల్లో ఈ రెండు పార్టీలు.. ఓటర్లకు నగదు పంచి.. ఎన్నికల విశ్వసనీయతను దారుణంగా దెబ్బతీశాయన్నారు. తాను ఈ ఎగ్జిట్ పోల్స్‌ను విశ్వసించనన్నారు. ప్రజా తీర్పు.. బీజేపీ, ఆప్‌కు వ్యతిరేకంగా రానుందన్నారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తన సత్తా చాటుతోందని ఎంపీ ప్రమోదు తివారీ వెల్లడించారు. మొత్తం 70 స్థానాలున్న ఢిల్లీ అసెంబ్లీకి ఫిబ్రవరి 5వ తేదీన ఎన్నికల పోలింగ్ జరిగింది. ఈ ఎన్నికల ఫలితాలు ఫిబ్రవరి 8వ తేదీన వెలువడనున్నాయి. ఎగ్జిట్ పోల్స్‌లో బీజేపీనే విజయం సాధిస్తుందంటూ దాదాపు అన్ని సర్వేలు స్పష్టం చేశాయి. కానీ కేకే సర్వే మాత్రం ఆప్ ఘన విజయం సాధిస్తుందని ప్రకటించింది. అంతేకాదు.. ఢిల్లీ అసెంబ్లీ నియోజకర్గంలోని మొత్తం 9 జిల్లాల్లో ఆప్‌కి, బీజేపీకి ఎన్ని సీట్లు వస్తాయో సోదాహరణగా ఈ సర్వే వివరించింది. ఇక న్యూఢిల్లీ అసెంబ్లీ స్థానం నుంచి ఆప్ అభ్యర్థిగా ఆ పార్టీ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా సందీప్ దీక్షిత్, బీజేపీ అభ్యర్థిగా పర్వేష్ వర్మ బరిలో నిలిచారు.?

## ఫిబ్రవరి 10న పరీక్షా పే చర్చ



**న్యూఢిల్లీ :** విద్యార్థుల్లో పరీక్షల భయం పోగెట్టేందుకు పరీక్షల సీజన్‌లో ప్రధాన మంత్రి మోదీ ఏటా పరీక్షా పే చర్చ కార్యక్రమాన్ని నిర్వహిస్తోన్న సంగతి తెలిసిందే. ఈ ఏడాది కూడా ఈ కార్యక్రమాన్ని ఫిబ్రవరి 10వ తేదీన ఢిల్లీలోని భారత్ మండపం టౌన్ హాల్‌లో నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రదాన్ సోషల్ మీడియా వేదికగా స్పెషల్ ఇన్విటేషన్ పలికారు. 'పరీక్షల సీజన్ తిరిగి వచ్చేసింది. పరీక్షా పే చర్చ ఈ ఏడాది కూడా మీ ముందుకొస్తుంది. అయితే ఈ సారి పరీక్షా పే చర్చ 2025 కార్యక్రమాన్ని కొత్త ఫార్మాట్‌లో సరికొత్తగా నిర్వహిస్తున్నాం. ప్రధాని మోదీ విద్యార్థులను ఉత్సాహపరిచేందుకు, పరీక్షల ఆందోళన, ఒత్తిడిని అధిగమించడంలో సహాయపడటానికి అనుకూల చిట్కాలతో తిరిగి మీ ముందుకు వస్తున్నారు. పరీక్ష పే చర్య కార్యక్రమానికి విద్యార్థులను, వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులను స్వాగతిస్తున్నా. రండి.. ప్రధాని మోడీతో కలిసి ఒత్తిడిని తగ్గించుకుందాం. ఈ కార్యక్రమం ఫిబ్రవరి 10న ఉదయం 11 గంటలకు ప్రసారం అవుతుంది' అని తన ఎక్స్ ఖాతాలో వీడియో పోస్టులో మంత్రి ధర్మేంద్ర ప్రదాన్ అందరికీ ఆహ్వానం పలికారు. కాగా ఈ ఏడాది ప్రధాని మోదీతో పాటు పరీక్ష పే చర్చ 2025 కార్యక్రమానికి బాలీవుడ్ నటీనటులు, ఇతర రంగాల ప్రముఖులు కూడా ఇందులో పాల్గొనున్నట్లు అధికారులు ఇప్పటికే వెల్లడించారు. వీరిలో సద్గురు జగ్గీ వాసుదేవ్, బాలీవుడ్ నటి దీపికా పదుకొణె, 12 ఫెయిల్ నటుడు విక్రాంత్ మస్సే, భూమి పడ్నేకర్, దిగ్గజ బాక్సర్ మేరీ కోమ్, పారా అథ్లెట్ అవని లేఖరా, రచయిత రుజుతా దివేకర్, ఎడెల్‌వీస్ మ్యూచువల్ ఫండ్ సీఈఓ రాధికా గుప్తా, మానసిక నిపుణురాలు సోనాలీ సబర్వాల్, ఫుడ్ ఫార్మర్ రేవంత్ హిమత్‌సింగ్కా, టెక్నికల్ గురూజీ గౌరవ్ చౌధరీ వంటి ఎందరో ప్రముఖులు ఈ కార్యక్రమంలో కనిపించనున్నారు. ఈ పాడ్‌కాస్ట్ ఎపిసోడ్‌లో వీరు తమ అనుభవాలను విద్యార్థులతో పంచుకుని వారిలో స్ఫూర్తి నింపేందుకు వస్తున్నారు.

## కుప్పకూలిన మిరాజ్ యుద్ధ విమానం..

## పైలెట్లకు తీవ్ర గాయాలు..



వైమానిక దళానికి చెందిన మిరాజ్ 2000 యుద్ధ విమానం ఆకస్మాత్తుగా కూలిపోయింది. ఈ ప్రమాదం సమయంలో అందులో పైలెట్ సహా మొత్తం ఇద్దరు వ్యక్తులు ఉన్నారు. మిరాజ్ 2000 సాధారణ శిక్షణ కోసం బయలుదేరినప్పుడు ఈ ప్రమాదం జరిగింది. ఈ క్రమంలో సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు, ఆర్మీ బృందాలు వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్నాయి. సహాయ చర్యలు చేపడుతున్నాయి. అయితే యుద్ధ విమానం కూలిపోవడానికి గల కారణం ఇంకా తెలియాల్సి ఉంది. ఈ ఘటన మధ్యప్రదేశ్‌లోని శివపురి జిల్లాలో చోటుచేసుకుంది.

**ప్రమాదానికి కారణమిదేనా..**

విమానం నేలను ఢీకొట్టడానికి ముందే పైలట్లు బయటకు దూకేశారని అంటున్నారు. వారికి గాయాలు కాగా, ఇద్దరిని ఆసుపత్రికి తరలించారు. సాంకేతిక కారణాల వల్లే విమానం కూలిపోయిందని పలువురు అధికారులు చెబుతున్నారు. ఈ ఘటనపై వైమానిక దళం, జిల్లా పరిపాలన అధికారులు ప్రమాద స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. ఆ చుట్టుపక్కల ప్రాంతాలను పర్యవేక్షించారు. ఆ ప్రదేశం నుంచి శిథిలాలను తొలగించే పని జరుగుతోంది. ఈ ప్రమాదం తర్వాత వైమానిక దళ అధికారులు మొత్తం ఈ ఘటన గురించి పూర్తి సమాచారాన్ని సేకరిస్తున్నారు. మిరాజ్ 2000 ప్రమాదం వైమానిక దళానికి ఆందోళన కలిగించే విషయమని చెప్పవచ్చు. ఈ ఘటన వెనుక గల కారణాలు తెలియాల్సి ఉంది. ఈ క్రమంలో సైన్యం విచారణకు ఆదేశించింది.

## ఛత్తీస్‌గడ్‌లో మరో భారీ ఎన్‌కౌంటర్..

## నలుగురు మావోలు మృతి

ఛత్తీస్‌గడ్ : వరుస ఎన్‌కౌంటర్లు మావోయిస్టు పార్టీకి కోలుకోలేని ఎదురుదెబ్బ తగులుతోంది. తాజాగా ఛత్తీస్‌గడ్‌లోని నారాయణపూర్ జిల్లాలో భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. భద్రతా బలగాలకు మావోయిస్టులకు జరిగిన ఎదురుకాల్పుల్లో నలుగురు మావోయిస్టులు మృతి చెందారు. పలువురు గాయపడినట్లు తెలుస్తోంది.

# మంత్రులకు ర్యాంకులు.. పనితీరు.. మంత్రులకు ర్యాంకులు

**అమరావతి :** మొదటి ఆరు నెలలు ఫర్వాలేదు.. ఇక ఊరుకోనని మంత్రులకు సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. కేబినెట్ భేటీ అనంతరం మంత్రులకు సీఎం చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఫైల్స్ క్లియరెన్స్‌లో మంత్రుల పనితీరును సీఎం చంద్రబాబు వివరించారు. తాను 6వ స్థానంలో ఉన్నట్లు సీఎం చంద్రబాబు తెలిపారు. ఫైల్స్ వేగంగా క్లియర్ చేయాలని మంత్రులకు సీఎం సూచించారు. అయితే ఫైల్స్ క్లియరెన్స్‌లో తొలి స్థానంలో ఎన్ఎండీ ఫరూఖ్ ఉంటే.. చివరి స్థానంలో వాసంశెట్టి సుభాష్ ఉన్నారన్నారు.
ఇక మంత్రులు వరుసగా.. కందుల దుర్గేష్ (2), కొండపల్లి శ్రీనివాస్ (3), నాదెండ్ల మనోహర్ (4), డోలా బాల వీరాంజనేయులు (5), సీఎం చంద్రబాబు (6), సత్యకుమార్ (7), లోకేష్ (8), బీసీ జనార్ధన్ రెడ్డి (9), పవన్ కల్యాణ్ (10), సవిత (11), కొల్లు రవీంద్ర (12), గొట్టిపాటి రవికుమార్ (13), నారాయణ (14), టీజీ భరత్ (15), ఆనం రాంనారాయణరెడ్డి (16), అచ్చెన్నాయుడు (17), రాంప్రసాద్ రెడ్డి (18), గుమ్మడి సంధ్యారాణి (19), వంగలపూడి అనిత (20), అనగాని సత్యప్రసాద్ (21), నిమ్మల రామానాయుడు (22), కొలుసు పార్థసారథి (23), పయ్యావుల కేశవ్ (24), చివరి 25వ స్థానంలో వాసంశెట్టి సుభాష్ ఉన్నట్లు సీఎం చంద్రబాబు వివరించారు.
తక్కువ ఫైల్స్ ఉండే వాళ్లు కూడా క్లియరెన్స్‌లో వెనుకబడి ఉంటే ఎలా? అంటూ వెనుకబడిన మంత్రులను ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు ప్రశ్నించారు. మధ్యాహ్న భోజన పథకానికి న్యాణ్యమైన బియ్యం ఇవ్వాలని మంత్రులను ఆదేశించారు. రెవెన్యూ, పోలీస్ శాఖపై ఫిర్యాదులు వస్తున్నాయి.. వాటిని తగ్గించాల్సి ఉందన్నారు. రెవెన్యూపై ఫిర్యాదులను త్వరలో తగ్గిస్తామని ఈ సందర్భంగా ఆ శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్ పేర్కొన్నారు. ఇన్‌చార్జ్ మంత్రులు ఇసుక, మద్యంలో ఫిర్యాదులపై వెంటనే సమీక్షించాలన్నారు. బనకచర్ల ప్రాజెక్ట్‌పై వెంటనే నిర్ణయం



తీసుకోవాల్సి ఉందన్నారు. రెండు, మూడు నెలల్లో విధివిధానాలు ఖరారు చేయాలని ఆదేశించారు.
2028 లోపు బనకచర్ల ప్రాజెక్ట్ పూర్తి చేయాలన్నారు. అలాగే ఇన్‌చార్జ్ మంత్రులు సూర్యఘర్‌పై దృష్టి పెట్టాల్సి ఉందన్నారు. అందులోభాగంగా 10 లక్షల కనెక్షన్లు లక్ష్యంగా పెట్టుకోవాల్సి ఉందని చెప్పారు. హైదరాబాద్‌లో మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల సంస్థలా.. రాష్ట్రంలో ఓ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్ ఏర్పాటు చేసుకోవాల్సి ఉందన్నారు. అందుకోసం మంత్రులు లోకేష్, పయ్యావుల, నారాయణతో కమిటీ ఏర్పాటు చేస్తున్నామన్నారు. అనంతపురంలో కస్టమ్స్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్ పరిశీలించాలని మంత్రులను సీఎం చంద్రబాబు ఆదేశించారు. అయితే ఫైల్స్ క్లియరెన్స్‌లో దేశంలోనే రాష్ట్రం మూడో స్థానంలో ఉన్నామన్నారు. శాఖలపరంగా ఇకపై మంత్రులు పని తీరు పెంచాల్సి ఉందన్నారు. కేంద్ర బడ్జెట్ వచ్చింది.. మార్చిలో మన బడ్జెట్ వస్తుందని తెలిపారు. ఢిల్లీలోని వివిధ శాఖల్లో మిగిలి పోయిన బడ్జెట్‌ను మనం తెచ్చుకోవాల్సి ఉందన్నారు. జీఎస్‌డీపీపై దృష్టి కేంద్రీకరించేందుకు సచివాలయం సిబ్బందిలో.. మండలానికి ఒకరు చొప్పున పెట్టుకోవాలని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. మరోవైపు వాట్సాప్ గవర్నెన్స్‌కు ప్రజల నుంచి మంచి స్పందన వస్తోందన్నారు. డీఎస్సీ స్కూల్ ప్రారంభం కాక ముందే తల్లికి వందనం ఇస్తాని తెలిపారు. అలాగే ద్రవ్యోల్బణంపై రెగ్యులర్‌గా మానిటరింగ్ జరిగాల్సి ఉందన్నారు. అయితే దావోస్‌లో మంచి ఫీడ్‌బ్యాక్ వచ్చిందని చెప్పారు. అయితే అమెరికా నుంచి మన వారిని వెనక్కి పంపుతున్నారంటూ ఈ సందర్భంగా సీఎం చంద్రబాబుకు మంత్రులు తెలిపారు. తెలుగు వాళ్లకు పెద్దగా ఇబ్బంది ఉండక పోవచ్చన్నారు. ఏపీసీవోఎస్ ద్వారా కాకుండా ఔట్‌సోర్సింగ్ సిబ్బందిని.. శాఖల వారీగా చేసుకోమని.. అలాగే ఏజెన్సీలో ద్వారా చేసుకోవాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు.

# ఏపీలో ప్రశ్నించే స్వరాలు పెరిగాయి

-మొదటిపేజీ తరువాయి

ఎన్నో సాధించుకుంది చంద్రబాబు విధ్వంసాలు అన్నీ విన్నీ కావు మా హయాంలో తాడిపత్రిలో ఎన్నికల పారదర్శకంగా జరిపాం హ్యాట్సాఫ్ జగన్ అని అక్కడి టీడీపీ ఇంఛార్జి చెప్పారు నాలాగా చంద్రబాబు ఎందుకు బటన్ నొక్కలేకపోతున్నారు? రాజకీయాల్లో క్రెడిబిలిటీ ఉండాలి ఫలానా వాళ్లు మా నాయకులని కాలర్ ఎగరేసుకునేలా ఉండాలి అసెంబ్లీ ఎన్నికల సమయంలో చంద్రబాబును నమ్మొద్దని ప్రజలకు ఎంతగానో విజ్ఞప్తి చేశానని, చంద్రబాబును నమ్మడమంటే పులి నోట్లో తలపెట్టడమేనని చెప్పినట్లు వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ పేర్కొన్నారు. చంద్రబాబును నమ్మడమంటే చంద్రముఖిని నిద్రలేపడమేనని చెప్పినట్లు గుర్తుచేశారు. గురువారం ఉదయం జగన్ మీడియా ముందుకు వచ్చారు. తాడేపల్లిలోని పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. ఐదేళ్ల పాలనలో ఒక్క సంవత్సరం జరిగిన ఒడిదుడుకులను తీసుకుని ప్రజల్లో తప్పుడు ప్రచారం చేశారని చంద్రబాబుపై విరుచుకుపడ్డారు.
చంద్రబాబు అధికారంలోకి వచ్చిన ఈ తొమ్మిది నెలలలోనే ఏపీలో ఆర్థిక విధ్వంసం జరిగిందని ఆరోపించారు. అప్పులు చేయడంలో చంద్రబాబు సర్కారు అన్ని రికార్డులను బద్దలు కొట్టిందని విమర్శించారు. ఈ తొమ్మిది నెలల కాలానికి బడ్జెటరీ అకౌంట్ అప్పులే రూ.80 వేల కోట్లని జగన్ వివరించారు. అమరావతి పేరుతో రూ.52 వేల కోట్లు, మార్క్‌ఫెడ్, సివిల్ సప్లయి ద్వారా రూ.8 వేల కోట్లు, ఏపీఎండీసీ ద్వారా రూ. 5 వేల కోట్లు.. మొత్తంగా రూ. 1.45 లక్షల కోట్లు అప్పులు చేశారని మండిపడ్డారు. మరి ఇన్ని అప్పులు చేసిన ప్రభుత్వం ఎన్ని బటన్ లు నొక్కిందని,



ఎంతమంది పేదలకు డబ్బు పంచిందని జగన్ నిలదీశారు.

**వైసీపీ ప్రభుత్వ పథకాలకు బ్రేక్**

తమ సర్కారు ప్రతిష్ఠాత్మకంగా తీసుకొచ్చిన మత్స్యకార భరోసా, కాపు నేస్తం, ఈబీసీ నేస్తం, జగనన్న చేదోడు, లా నేస్తం, రైతు భరోసా, వసతి దీవెన తదితర పథకాలకు కూటమి సర్కారు మంగళం పాడిందని జగన్ ఆరోపించారు. ఆ పథకాలను నిలిపివేసిందని విమర్శించారు. ఈ ప్రభుత్వం వచ్చాక వలంటీర్లను ఎలా మోసం చేసిందో చూశామని, కొత్తగా ఉద్యోగాలు కల్పించలేదని మండిపడ్డారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 2.6 లక్షల మంది వలంటీర్లతోపాటు బెవరేజెస్ లోని 18 వేల మంది ఉద్యోగులను ప్రభుత్వం తొలగించిందని చెప్పారు. పీఆర్సీ చైర్మన్ తో బలవంతంగా రాజీనామా చేయించిన చంద్రబాబు సర్కారు.. ఐఆర్ పేరుతో ఉద్యోగులను మోసం చేసిందన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు ఇంకా మూడు డీఏలు పెండింగ్ లోనే ఉన్నాయని ఆరోపించారు. ఒకటో తారీఖున జీతాలు ఇస్తున్నామని ప్రభుత్వం అబద్ధాలు చెబుతోందన్నారు. ఆర్థిక విధ్వంసం అంటే ఇదేనని జగన్ చెప్పారు. చంద్రబాబు చెప్పిన అబద్ధాలను, చేసిన మోసాలను ప్రజలకు వివరిస్తామని జగన్ తెలిపారు.

**విజయసాయిరెడ్డికైనా, మరెవరికైనా... విశ్వసనీయత ముఖ్యం: జగన్**

వైసీపీకి, రాజ్యసభ సభ్యత్వానికి విజయసాయిరెడ్డి రాజీనామా చేయడం రెండు తెలుగు రాష్ట్రాల్లో చర్చనీయాంశంగా మారింది. ఈ అంశంపై సీఎం జగన్ ఈరోజు స్పందిస్తూ... బయటకు వెళ్లే ప్రతి రాజ్యసభ సభ్యుడికి విశ్వసనీయత ఉండాలని జగన్ అన్నారు. ప్రలోభాలకు లొంగో, భయపడో లేదా రాజీపడో వెళ్లిపోతే ఎలాగని ప్రశ్నించారు. రాజకీయాల్లో కష్టాలు ఉంటాయని... ఐదేళ్లు కష్టపడితే మన సమయం వస్తుందని అన్నారు. విజయసాయిరెడ్డికైనా, మరెవరికైనా విశ్వసనీయత ముఖ్యమని చెప్పారు. అసెంబ్లీ సమావేశాలను తాము బహిష్కరించలేదని జగన్ అన్నారు. శాసనసభ సమావేశాలకు హాజరయ్యే విషయంలో కోర్టుకు కూడా వెళ్లామని తెలిపారు. అసెంబ్లీ సమావేశాలకు గైర్హాజరుపై వాళ్లు ఏం చేసుకున్నా వాళ్ల ఇష్టమని అన్నారు. ఎదురెదురుగా ఉండి కొట్టుకోవడం ఎందుకని అన్నారు. తనకు ప్రతిపక్ష నేత హోదా ఇవ్వకపోవడంపై కోర్టుకు అసెంబ్లీ స్పీకర్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. లిక్కర్ వ్యవహారంతో మిథున్ రెడ్డికి ఏం సంబంధం? అని జగన్ ప్రశ్నించారు. మిథున్ తండ్రి పెద్దిరెడ్డి ఏ శాఖకు మంత్రి? ఆయనకు లిక్కర్ కు ఏం సంబంధమని అడిగారు. ఎవరినో ఒకరిని ఇరికించడం, కేసు పెట్టడం వాళ్లకు అలవాటేనని విమర్శించారు.

## ఇక తెలుగులో జీవోలు

**విజయవాడ :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇటీవల కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై ప్రభుత్వ ఉత్తర్వులను (జీవోలు) ఇంగ్లీష్‌తో పాటు తెలుగులోనూ జారీ చేయాలని నిర్ణయించింది. సాధారణ పరిపాలన శాఖ అన్ని శాఖలకు ఈ మేరకు ఆదేశాలు ఇచ్చింది. ముందుగా ఇంగ్లీష్‌లో ఉత్తర్వులు జారీ చేసి, వాటిని వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయాలని,




అనంతరం రెండు రోజుల్లోగా అవే ఉత్తర్వులను తెలుగులోనూ జారీ చేయాలని సూచించింది. అనువాద ప్రక్రియ కోసం డైరెక్టర్ ఆఫ్ ట్రాన్స్‌లేషన్ సేవలను వినియోగించుకోవాలని సూచించారు.తెలుగు భాష ప్రాముఖ్యతను దృష్టిలో ఉంచుకుని, 98% మంది తెలుగు మాట్లాడే రాష్ట్రంలో ప్రభుత్వ ఉత్తర్వులు సులభంగా అందుబాటులోకి రావాలనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నారు. భాషా ప్రయుక్త రాష్ట్రంగా ఏర్పడిన ఆంధ్రప్రదేశ్‌లో ఇది భాషా సమగ్రతకు తోడ్పడుతుందని ప్రభుత్వం పేర్కొంది. ఇటీవల విజయవాడలో నిర్వహించిన ప్రపంచ తెలుగు రచయితల మహాసభలో కూడా పాలనా వ్యవహారాలు తెలుగులో జారీ చేయడం అవసరమని తీర్మానించారు. తాజాగా తీసుకున్న నిర్ణయం తెలుగు కవులు, రచయితల నుండి ప్రశంసలు పొందుతోంది. తాజాగా ఒక ఖైదీ పెరోల్‌కు సంబంధించిన ఉత్తర్వులను తెలుగులో విడుదల చేసింది ఏపీ హోం శాఖ.ఈ నిర్ణయాన్ని అమలు చేసే మొదటి చర్యగా, హోం శాఖ తాజాగా ఒక ఖైదీ పెరోల్‌కు సంబంధించిన ఉత్తర్వులను తెలుగులో విడుదల చేసింది. ఇది ప్రజలకు ప్రభుత్వ నిర్ణయాలను మరింత అవగాహన కలిగించే దిశగా తొలి అడుగు అని పేర్కొంది. ప్రభుత్వ జీవోలు తెలుగులో విడుదల కావడంతో, ప్రజలు వాటిని సులభంగా అర్థం చేసుకునే అవకాశం ఉంటుందని భావిస్తున్నారు. ఈ విధంగా, ప్రభుత్వ ఉత్తర్వులను ఇంగ్లీష్‌తో పాటు తెలుగులోనూ జారీ చేయడం ద్వారా ప్రజలకు అవగాహన పెరగడమే కాకుండా, భాషా సమగ్రతకు కూడా తోడ్పడుతుందంటున్నారు భాషా అభిమానులు.

## ఎమ్మెల్యే వర్సెస్ ఎంపీ

**కడప :** కడప జిల్లాలో బీజేపీ ఉనికి నామమాత్రంగా ఉంటుంది. అయినా కూటమి లెక్కలు కలిసి వచ్చి ఆ జిల్లాకు చెందిన ఇద్దరు కీలక నేతలు బీజేపీ ప్రజాప్రతినిధులుగా గెలిచారు. సీనియర్లు అయిన ఆ ఎమ్మెల్యే, ఎంపీలు ఒకే అసెంబ్లీ నియోజకవర్గానికి చెందిన వారైనప్పటికీ వారి మధ్య సఖ్యత




లేకుండా పోయింది.. నువ్వా నేనా అన్నట్లు కత్తులు దూసుకుంటూ ఆధిపత్యపోరు కొనసాగిస్తున్నారు. ఎక్కడో గెలిచిన ఎంపీ జిల్లాకు వచ్చి ఎమ్మెల్యే వర్గంపై పెత్తనం చేస్తుండటం చర్చనీయాంశంగా మారింది. ఇంతకీ ఎవరా నాయకులు? ఆ నియోజకవర్గంలో అసలేం జరుగుతుంది? కమలం పార్టీలో అంతలావు కీచులాటలకు కారణమేంటి?కడప జిల్లా జమ్మలమడుగు నియోజకవర్గంలో పాలిటిక్స్ ఎప్పుడు హాట్ హాట్‌గానే ఉంటాయి. ఏదో ఒక సంచలనానికి కారణమవుతుంటాయి. ఇప్పుడు ఇక్కడ ఒకే పార్టీకి చెందిన ఇద్దరు నేతలు ఢీ అంటే ఢీ అంటుండటం నియోజకవర్గంలో కాక రేపుతోంది. జమ్మలమడుగు బీజేపీ ఎమ్మెల్యే అయిన దేవగుడి ఆదినారాయణరెడ్డిది ఒకప్పుడు ఫ్యాక్షన్ బ్యాక్ గ్రౌండ్ ఉన్న ఫ్యామిలీ. ఉత్తరాంధ్రలోని అనకాపల్లి ఎంపీగా బీజేపీ నుంచి గెలిచిన సీఎం రమేష్ కాంట్రాక్టర్ అయిన బిగ్‌షాట్. ఇప్పుడు ఆదినారాయణ రెడ్డి, సీఎం రమేష్‌లు మధ్య విభేదాలు నియోజకవర్గ రాజకీయాల్లో హీట్ పెంచేస్తున్నాయి. ఈ ఇద్దరు కమలం పార్టీ నుండి తొలిసారి పోటీ చేసి గెలిచిన వారే. వారిద్దరి స్వగ్రామాలు జమ్మలమడుగు నియోజకవర్గంలోనే ఉండటం విశేషం.దేవగుడి ఆదినారాయణ రెడ్డి స్వగ్రామం జమ్మలమడుగు.. సీఎం రమేష్ నాయుడు స్వగ్రామం ఎర్రగుంట్ల దగ్గర పొట్లదుర్తి. పొత్తులో భాగంగా అనకాపల్లి ఎంపీ బీజేపీ టికెట్ దక్కించుకున్న సీఎం రమేష్ అనకాపల్లికి వెళ్లి తక్కువ కాలంలోనే అక్కడ చక్రం తిప్పి విజయం సాధించారు. అనకాపల్లి ఎంపీగా ఉన్న సీఎం రమేశ్ జమ్మలమడుగు నియోజకవర్గంలోని విషయాలపై ఫోకస్ పెట్టడం హాట్ టాపిక్ అయి కూర్చుంది. ఆయన దూకుడుతో సొంత పార్టీ ఎమ్మెల్యే అయిన ఆదినారాయణరెడ్డి అసంతృప్తిగా ఉన్నారట.

## బీసీ కార్పొరేషన్ రుణాల దరఖాస్తు గడువు పెంపు

-మొదటిపేజీ తరువాయి

రుణాలు-సద్వినియోగంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ, వెనుకబడిన తరగతుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని స్వయం ఉపాధి పథకాల కోసం రుణాలు మంజూరు చేసినట్లు తెలిపారు. 2024-25 ఆర్థిక సంవత్సరం మరో 2 నెలల్లో ముగినుందని, తక్షణమే అర్హులను గుర్తించే ప్రక్రియ చేపట్టాలని స్పష్టంచేశారు. లబ్ధిదారుల ఎంపికలో అర్హులకు మాత్రమే ప్రాధాన్యమివ్వాలన్నారు. ప్రభుత్వం అందజేసే ఆర్థిక చేయూతను వినియోగించుకునేలా లబ్ధిదారుల్లో చైతన్యం కలిగించి, తక్షణమే యూనిట్లు గ్రౌండింగయ్యేలా చూడాలన్నారు. ప్రస్తుత ప్రభుత్వంలో కార్పొరేషన్లకు విధులతో పాటు నిధులు కూడా కేటాయించామన్నారు.

**12 వరకూ దరఖాస్తుల గడువు పెంపు**

లబ్ధిదారుల నుంచి వస్తున్న వినతులను దృష్టిలో పెట్టుకుని బీసీ కార్పొరేషన్ల ద్వారా స్వయం ఉపాధి కల్పనకు స్వీకరిస్తున్న దరఖాస్తుల గడువును ఈ నెల 12 తేదీ వరకూ పొడిగిస్తున్నట్లు మంత్రి సవిత వెల్లడించారు. ఇదే విషయమై జిల్లాల్లో లబ్ధిదారులకు సమాచారమందించాలని సూచించారు. కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాల జారీలో ఆలస్యం చోటుచేసుకోకుండా తహసీల్దార్లతో సమన్వయం చేసుకోవాలన్నారు. రాబోయే బడ్జెట్ లో బీసీ కార్పొరేషన్ల మరింత నిధులు కేటాయించేలా కృషి చేస్తామన్నారు. కార్పొరేషన్ల చైర్మన్లు, డైరెక్టర్లు వ్యక్తం చేసిన సమస్యలను సీఎం చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకెళ్ల పరిష్కారానికి కృషి చేస్తానని మంత్రి సవిత హామీ ఇచ్చారు. అనంతరం మంత్రి సవితను కార్పొరేషన్ల చైర్మన్లు, డైరెక్టర్లు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు వీరంకి గురుమూర్తి, డూండీ రాకేశ్, నందం అబద్ధయ్య, సదాశివం, దేవేంద్రప్ప, కృష్ణంనాయుడు, చిలకలపూడి పాపారావు, సావిత్రి, పీవీజీ కుమార్, మళ్ల సురేంద్ర, కప్పట్రాల సుశీలమ్మ, పాలవలస యశస్వివి, నరిసింహ యాదవ్ సహా పలువురు డైరెక్టర్లు పాల్గొన్నారు.

## ఎవరినీ ఉపేక్షించను

-మొదటిపేజీ తరువాయి

ఉన్నారు. "శాఖలపరంగా ఇక మీరు పెర్ఫార్మెన్స్ పెంచాలి. అందరు గేర్ అప్ కావాలి. కేంద్ర బడ్జెట్ వచ్చింది.. మార్చ్‌లో మన బడ్జెట్ వస్తుంది. ఢిల్లీలో వివిధ శాఖల్లో మిగిలిపోయిన బడ్జెట్ ఉంటుంది.. ఆ నిధులను మనం తెచ్చుకోవాలి" అని సూచించారు.

**ప్రజల నుంచి మంచి స్పందన...**

సచివాలయం సిబ్బందిలో ఐదుగురికి ఎంపిక చేసి ఒక్కో మండలానికి ఒక్కొక్కరిని పెట్టుకోవాలని.. వీళ్ళకు ఒక ప్రొఫెషనల్ ఉంటారని.. వీళ్ళకు ఒక స్పెషల్ ఆఫీసర్ ఉంటారని తెలిపారు. వీళ్లు జీఎస్‌డీపీపై దృష్టి కేంద్రీకరిస్తారని తెలిపారు. వాట్స్ ఆప్ గవరెన్స్‌కు మంచి స్పందన వస్తుందని అన్నారు. రెగ్యులర్‌గా సర్వేలు చేయిస్తున్నానని.. అన్ని పథకాలపై ప్రజల నుంచి ప్రభుత్వానికి మంచి పాజిటివ్ రెస్పాన్స్ వస్తుందన్నారు. దీనిని ఇంకా మరింత పెంచుకోవాలని చెప్పారు. ఈ ఏడాది విద్యాసంవత్సరం ప్రారంభంకాక ముందే తల్లికి వందనం నిధులు వేస్తామని.. అలాగే డీఎస్సీ నియామకాలను కూడా పూర్తి చేస్తామని చెప్పారు. ద్రవ్యోల్బణంపై ఆర్థికశాఖ మంత్రి ఆధ్వర్యంలో ఉన్న కమిటీ రెగ్యులర్‌గా మానిటరింగ్ జరిగాలన్నారు. దావోస్‌లో గ్రీన్ ఎనర్జీ, హైడ్రోజన్ ఎనర్జీతో పాటు వివిధ అంశాలపై మంచి ఫీడ్ బాక్ వచ్చింది.. మన బ్రాండ్ ఇమేజ్ బాగుందని మంత్రులకు సీఎం చెప్పారు.

## డబుల్ వర్క్ చేయాల్సి వస్తోంది..

-మొదటిపేజీ తరువాయి

పూర్తి చేస్తామని మంత్రి నిమ్మల రామానాయుడు స్పష్టం చేశారు. రాష్ట్రాన్ని కరువు రహితంగా మార్చే శక్తి ఇరిగేషన్ శాఖకే ఉందని పేర్కొన్నారు.

## జగన్‌కు మతి భ్రమించింది

-మొదటిపేజీ తరువాయి

చేశారు. జగన్ కు మతి భ్రమించిందని అన్నారు. కేడర్ లో నమ్మకం నింపడానికి, మనసుకు సర్ది చెప్పుకోవడానికి జగన్ ప్రయాస పడుతున్నారని కేశవ్ అన్నారు. అసెంబ్లీని ఎదుర్కొనే ధైర్యం లేకే ఇలా మాట్లాడుతున్నారని విమర్శించారు. జగన్ కలలు కల్లలుగానే మిగిలిపోతాయని చెప్పారు.

## ఇప్పటి వరకు ఒక లెక్క.. ఇప్పటి నుండి మరో లెక్క..

**విజయవాడ :** ఇప్పటి వరకు ఒక లెక్క.. ఇప్పటి నుండి మరో లెక్క.. నాలో కూడ మార్పు వచ్చింది. నేనేంటో చూపిస్తా.. జగన్ 2.నీ ను చూడబోతున్నారంటూ మాజీ సీఎం జగన్ సంచలన కామెంట్స్ చేశారు.ప్రజల కోసం పని చేస్తే ఎలా ఉంటుందో చూపించామని, ఇప్పుడు కార్యకర్తల కోసం పని చేస్తే ఎలా ఉంటుందో చూపిస్తానని అన్నారు వైసీపీ అధినేత జగన్ అన్నారు. బెజవాడ వైసీపీ కార్పోరేటర్లతో సమావేశమైన జగన్ కీలక వ్యాఖ్యలు చేశారు. తాను ఎన్నికల సందర్భంగా చెప్పినట్టుగానే పథకాలు అమలు చేయలేక చంద్రబాబు చేతులు ఎత్తేస్తున్నారని ఎద్దేవా చేశారు.లండన్ నుంచి వచ్చిన తర్వాత తొలిసారిగా తాడేపల్లి క్యాంప్ కార్యాలయంలో నేతలను ఉద్దేశించి జగన్ మాట్లాడారు. ఈ సమావేశంలోనే ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. కార్యకర్తల కోసం ఇకపై గట్టిగా పని చేస్తాను అని చెబుతూనే తప్పుడు కేసులు పెట్టిన వారిపై ప్రైవేటు కేసులు పెడతానంటూ వార్నింగ్ ఇచ్చారు. తాము అధికారంలో ఉన్నప్పుడు పాలనపై ఫోకస్ పెట్టి కార్యకర్తలను విస్మరించిన వాట వాస్తవమేనని ఇకపై అలా జరగదని హామీ ఇచ్చారు. ఇప్పుడు చంద్రబాబు పెట్టిన కష్టాలు, బాధలు చూస్తున్నామని కచ్చితంగా అన్నింటికీ బదులు తీర్చుకుంటామని అన్నారు. అధికార పార్టీ నాయకులు దొంగ కేసులు పెడుతున్నారని, బెదిరిస్తున్నారని అయినా ఎవరూ భయపడొద్దని భరోసా ఇచ్చారు. ఈసారి కచ్చితంగా అధికారంలోకి వస్తామని జగన్ ధీమా వ్యక్తం చేశారు. ఈసారి అధికారంలోకి వచ్చిన తర్వాత 30 ఏళ్లు పరిపాలిస్తామన్నారు. విలువలు విశ్వసనీయతతో రాజకీయాలు చేస్తున్నామని వాటిని ప్రజలు గుర్తిస్తున్నారని 9 నెలలు అయిన చంద్రబాబు సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయలేదని గుర్తు చేశారు. ఇలా జరుగుతుందని ఎన్నికల ప్రచారంలోనే చెప్పానని గుర్తు చేసారు జగన్. ఇప్పుడు అన్నీ ప్రజలకు గుర్తుకు వస్తున్నాయని ఈసారి ఎప్పుడు ఎన్నికలు వచ్చినా వైసీపీని గెలిపించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని అభిప్రాయపడ్డారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మద్యం ఏరులై పారుతోందని ఊరికో బెల్టుషాపు నడుస్తోందని వాటినే ఎమ్మెల్యేలు నడిపిస్తున్నారని ఆరోపించారు జగన్. గ్రామస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు ఏ పని కావాలన్నా ఎమ్మెల్యేల నుంచి చంద్రబాబు వరకు ముడుపు చెల్లించుకోవాల్సి ఉంటుందని అన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కష్టాలు ఉంటాయని కేసులు పెడతారని వాటిని చూసి భయపడిపోవద్దని అన్నారు జగన్. అలాగని వ్యక్తిత్వాన్ని కోల్పోవద్దని సూచించారు. అందుకు తానే ఉదాహరణ అని అన్నారు జగన్. టీడీపీ కాంగ్రెస్ కలిసి తనపై అక్రమ కేసులు పెట్టి 16 నెలలు జైల్లో కూడా ఉంచారని తర్వాత ఏం జరిగిందో అందరికి తెలుసని అన్నారు. ప్రజలు అండగా ఉన్నారని తెలిపారు. లోకల్ సంస్థల ఎన్నికల్లో ఎవరూ సాధించలేని విజయాలను వైసీపీ సొంతు చేసుకుందని వారిలో కొందర్ని కూటమి ప్రభుత్వం ప్రలోభాలు పెట్టి లాక్కుంటుందని అన్నారు జగన్. కొందరు మాత్రం వైసీపీకి మద్దతుగా నిలబడ్డారని గుర్తు చేశారు. అలా నిలబడిన వారిని చూసి గర్వపడుతున్నాను అన్నారు. ఇదంతా ప్రజల సహకారంతోనే సాధించామని ఎన్నికల్లో ఇచ్చిన హామీలను 99 శాతం అమలు చేశారమన్నారు. ఎప్పుడు ఏ పథకం ఇస్తామో చెప్పి మరీ అమలు చేశామన్నారు. కరోనా లాంటి పరిస్థితుల్లో కూడా సాకులు చెప్పకుండా సంక్షేమ కార్యక్రమాలు అమలు చేశామన్నారు జగన్. అందుకే వైసీపీ నేతలు, కార్యకర్తలు సగర్వంగా ప్రజల మధ్యకు వెళ్లగలుగుతున్నారని జగన్ అన్నారు. అన్ని కష్టాల్లో ప్రజలకు అండగా ఉండటంతో కాలర్ ఎగరేసుకొని తిరగుతున్నామని చెప్పుకొచ్చారు. గెలిచిన 9 నెలలే అవుతున్నా ప్రజల మధ్యకు వెళ్లలేకపోతున్నారని ఎద్దేవా చేశారు. ప్రజలకు ఇవ్వాల్సిన పథకాలు గురించి అడుగుతున్నారని తెలిపారు. ప్రజలు అడిగే ప్రశ్నలకు సమాధానం చెప్పలేక పోలీసు రాజ్యం నడుపుతున్నారని ఆరోపించారు జగన్. చంద్రబాబు నైజం ప్రజలకు పూర్తిగా అర్థమవుతుందని అందుకే వచ్చే ఎన్నికల నాటికి ఊహించని మెజార్టీతో వైసీపీ అధికారంలోకి వస్తుందన్నారు. జమిలీ ఎన్నికలు అంటున్నారని ఎప్పుడు ఎన్నికలు వచ్చినా విశ్వసనీయతతో ప్రజల ముందుకు వెళ్తామన్నారు. ఈసారి జగనన్న 2.0 చూస్తారని అన్నారు. కార్యకర్తల కోసం జగన్ పని చేస్తే ఎలాఉంటుందో చూస్తారని అన్నారు. కార్యకర్తలు పడుతున్న ఇబ్బందులు చూసిన తర్వాత అండగా ఉండాలని నిర్ణయించుకున్నానని అన్నారు.

## సంపాదకీయం

# మత్తులో జోగుతున్న బాల్యం

ముక్కుపచ్చలారని చిన్నారులు పట్టుతప్పుతున్నారు. మత్తులో తడబడుతున్నారు. మద్యం, మాదకద్రవ్యాలకు బానిసలవుతున్నారు. ఒక్కసారే కదా.. అంటూ మొదలయ్యే మత్తు అలవాటు క్రమంగా జీవితాన్ని అంధకారం చేస్తోంది. మద్యం, గంజాయి, వైట్‌నర్ తదితర వాటికి అలవాటైనవారు చదువు, ఆరోగ్యాన్ని పాడుచేసుకుంటున్నారు. తల్లిదండ్రులకు మానసిక క్షోభ కలిగిస్తున్నారు. ఉన్నతస్థాయికి చేరాల్సిన బిడ్డలు డ్రగ్స్ పంజరంలో చిక్కడం చూసి కన్నీటి పర్యంతమవుతున్నారు. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ఇటీవల వెలుగుచూసిన సంఘటనలు డ్రగ్స్ బెడద తీవ్రతను కళ్లకు కడుతున్నాయి. హైదరాబాద్ నగరంలో మూడు నెలల క్రితం రూ. 8.5 కోట్ల విలువైన ఎంఫిటమైన్ మత్తుమందు దొరకడం నివ్వెరపరిచింది. చిన్నపిల్లలకు గంజాయి అలవాటుచేసి, ఆపై వారితోనే దాన్ని అమ్మిస్తున్న ముఠా యాంటీ నార్కోటిక్ సెల్‌కు పట్టుబడింది. 2018 2022లో దేశవ్యాప్తంగా డ్రగ్స్ కేసుల్లో 5.13 లక్షల మంది అరెస్టు అయితే, 1.48 లక్షల మందికి మాత్రమే శిక్షలుపడ్డాయి. 2019 లో కేరళలో 4,709 కేసులు నమోదయ్యాయి. తూర్పు ఢిల్లీ పురపాలక పాఠశాల్లోని 8 నుంచి 11 ఏళ్లలోపు పిల్లల్లో ప్రతి ఆరుగురిలో ఒకరు మత్తులో జోగుతున్నారని అధికారిక అధ్యయనాలు తేల్చాయి. ఎయిమ్స్ వైద్య నిపుణుల ఆధ్వర్యంలో హైదరాబాదు, బెంగళూరు, ముంబై, లక్నో, చండీగఢ్, ఇంఫాల్ తదితర పది నగరాల్లో సాగిన సర్వేలోనూ కలవరపరిచే అంశాలెన్నో వెల్లడయ్యాయి. ఆయా ప్రాంతాల్లోని 8 నుంచి 12వ తరగతి విద్యార్థుల్లో పది శాతానికి పైగా గంజాయి, నల్లమందు, మద్యం, పొగాకుకు అలవాటుపడ్డారు. తెలంగాణ యాంటీ నార్కోటిక్స్ బ్యూరో (టీజీన్యాబ్) దర్యాప్తులో పలు ఉదంతాలు బయటపడ్డాయి. తాజాగా 40 వేల మందికిపైగా డ్రగ్స్ వినియోగదారులను అధికారులు గుర్తించారు. అందులో గత ఏడు నెలల కాలంలోనే సుమారు ఆరు వేల మందికి కౌన్సిలింగ్ ఇచ్చారు. మత్తు పదార్థాల సరఫరాదారులు, విక్రేతలతో పాటు వాటికి అలవాటుపడి భవిష్యత్తును పాడుచేసుకుంటున్న విద్యార్థులు, ఉద్యోగులను గుర్తించేందుకు టీజీన్యాబ్ రంగంలోకి దిగింది. పెడ్లర్ల నుంచి సేకరించిన సమాచారంతోపాటు ర్యాండమ్‌గా పరీక్షలు నిర్వహిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా 40 వేల మందికిపైగా గుర్తించింది. వారికి కౌన్సిలింగ్ ఇస్తూ మత్తునుంచి బయటపడేలా తోడ్పాటునిస్తోంది. అయితే ప్రతి వంద మందిలో తొంభై మంది మిత్రుల ప్రోద్బలంతోనే మొదటిసారి గంజాయి తాగామని, తరువాత క్రమంగా అలవాటుగా మారిందని తెలిపారు. నిషేధిత ఉత్పత్తులను అలవాటు చేయడానికి, విక్రయించడానికి అసాంఘిక శక్తులు పాఠశాలలను లక్ష్యంగా చేసుకోవడంతో విద్యార్థులు నేరగాళ్ల ఉచ్చులో చిక్కుకుపోతున్నారు. మాదకద్రవ్యాలను ఉచితంగా రుచి చూపిస్తూ చిన్నారులను నెమ్మదిగా ఈ రొంపిలోకి దింపుతున్నారు. పిల్లలను క్రమేణా వాటికి బానిసలను చేసి, సరఫరాదారులుగా మార్చుతున్నారు. హైదరాబాద్‌లో 20 పాఠశాలలకు చెందిన వెయ్యి మంది విద్యార్థులు ఒక ముఠా మాయవలలో చిక్కినట్లు లోగడ వెలుగులోకి వచ్చింది. చిన్నారులకు ప్రభుత్వ పాఠశాలల్లో ఎనిమిది నుంచి పదో తరగతిలోపు విద్యార్థుల బ్యాగుల్లో ఈ సిగరెట్లు, మత్తు చాక్లెట్లు దొరికిన ఉదంతాలు గతంలో ఉన్నాయి. హైదరాబాద్ వంటి పలు నగరాల్లో మద్యం తాగిన అనుభూతినిచ్చే చాక్లెట్లు లభ్యమవుతున్నాయి. గంజాయితో పాటు రంగుల్లో కలిపే రసాయనాలు, జిగుర్ల వంటి వాటిని సేవిస్తూ ఎంతోమంది బాలలు తమ ఆరోగ్యాలను గుల్ల చేసుకుంటున్నారు. అబ్బాయిలతోపాటు అమ్మాయిలు కూడా ఈ మహమ్మారికి బానిసలవుతూ పట్టుబడుతున్నారు. గత ఏడాది పాఠశాల పిల్లలకు గంజాయి చాక్లెట్లు విక్రయిస్తున్న ముఠాను పోలీసులు అరెస్టు చేశారు. వారి వద్ద లభించిన జాబితాలో 70 మంది విద్యార్థులుండగా, వారిలో 25 మంది 9, 10 శాతం ఉన్నత చదువులు, ఉద్యోగాలు చేస్తున్న యువతులు, మహిళల నంబర్లు ఉన్నాయి. నోటీసులిచ్చేందుకు ఫోన్ చేసినప్పుడు తమ బిడ్డల్ని సరిదిద్దుకునే అవకాశం ఇవ్వాలంటూ కుటుంబ సభ్యులు ప్రాధేయపడ్డారు. విషయం బయటకు పొక్కితే పరువు పోతుందనే భయంతో తల్లిదండ్రులు తీవ్ర మనోవేదనకు గురవుతున్నారు. తెలిసీ తెలియని వయసులో దుష్పరిణామాలను ఊహించలేని మనసు నిషా గుప్పిట్లో పసిడి రెక్కల బాల్యం ఛిద్రమవుతోంది. బడి పిల్లలే లక్ష్యంగా ప్రాంతాలకు అతీతంగా జడలు విప్పుకున్న నిషా వ్యాపారం తల్లిదండ్రులను వణుకుపుట్టిస్తోంది. తాము తీసుకెళ్లేది మత్త పదార్థమని వారికి తెలియదు. వాడితే కలిగే దుష్పరిణామాల గురించి ఆలోచనే లేదు. పొట్లాల్లో నింపి ఇస్తారు. చెప్పిన ప్రాంతానికి తీసుకెళ్లి ఇచ్చేస్తారు. ఇదీ నగరాల్లో గంజాయి రవాణాలో మైనర్ల పాత్ర. ఎవరికీ అనుమానం రాకుండా, పోలీసు తనిఖీలు తప్పించుకునేలా చిన్నారులతో కొంతమంది ఇలా చేయిస్తున్నారు. క్రమక్రమంగా పిల్లలు కూడా వీటికి అలవాటు పడుతున్నారు. నల్లమందు, గంజాయి, కొకైన్, ఇన్‌హ్యాలెంట్స్ (పెయింట్స్ థిన్నర్స్, డ్రైక్లీనింగ్ ఫ్లూయిడ్స్, హెయిర్ స్ప్రె, డియోడ్రెంట్స్, స్ప్రే పెయింట్స్) వాడకంలో పిల్లలు భాగస్వాములవుతున్నారు. ఇన్‌హ్యాలెంట్స్ వాడకంలో పెద్దల కంటే పిల్లలే ఎక్కువగా ఉండటం ఆందోళన కలిగిస్తోంది. వీటిని పెద్దల్లో 0.58%, పిల్లల్లో ఏకంగా 117% వాడుతున్నారు. పిల్లల్లో గంజాయి పీల్చుతున్న వారు 0.9% ఉంటే పెద్దల్లో 3.3% ఉన్నారు. నల్లమందు వినియోగిస్తున్న వారిలో పిల్లలు 1.8%, పెద్దలు 2.1% ఉన్నారు. మత్తుమందుల వాడకంలో పిల్లలు 0.58% ఉంటే, పెద్దలు 1.21% మంది ఉన్నారు. డ్రగ్స్ తీసుకుంటున్న వారిలో దేశంలోనే పంజాబు అగ్రస్థానంలో ఉంది. దేశవ్యాప్తంగా గంజాయి సేవిస్తున్న వారి సంఖ్య 3.1 కోట్లు ఉంది. నల్లమందును దేశవ్యాప్తంగా 2.3 కోట్లు, మత్తుమందును 1.3 కోట్ల మంది వినియోగిస్తున్నారు. నాలుగైదు ఈశాన్య రాష్ట్రాల్లో అత్యధికంగా గంజాయి, నల్లమందు, మత్తుమందుల వాడకం తీవ్రస్థాయిలో ఉన్నట్లు గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. మత్తుమందు తీసుకున్న వారిలో మెదడులోని న్యూక్లియర్ అకెంబెన్స్‌ను ప్రేరేపిస్తుంది. దీంతో ఎక్కడలేని సంతోషం, అవధుల్లేని ఆనందం కలుగుతుంది. మళ్లీమళ్లీ అవి కావాలని మెదడు ప్రేరేపిస్తుంది. డీఎడిక్షన్ కేంద్రాలను పటిష్టవంతం చేసి బాధితులను మామూలు వ్యక్తులుగా తీర్చిదిద్దాలి. తల్లిదండ్రులు పిల్లలపై ఎప్పటికప్పుడు దృష్టి సారిస్తుండాలి. ఏమాత్రం అనుమానం వచ్చినా వారిపై నిఘా వేసి ఉంచాలి. పాఠశాల స్థాయిలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి. మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలకు అన్ని వర్గాల ప్రజలు అండగా నిలవాలి.

# తెలుగు సాహితీ పితామహుడు

ఏదో ఒక రంగాన్ని ఎన్నుకుని అందులోనే జీవితాన్ని గడిపేవారు సామాన్యులు. కోరుకుని ఎన్నుకున్న రంగంలో నిరంతర కృషి సల్పుతూ ప్రత్యేక గుర్తింపును తెచ్చుకునే వారు అసామాన్యులు. కాలూనిన అన్ని రంగాల్లో విశేష కృషి చేస్తూ, ఆయా రంగాల్లో పరిపూర్ణతను సాధించి, నిష్ణాతులై, ఒక ప్రత్యేక స్థానాన్ని పొందేవారే మహనీయులు. తెలుగు సాహిత్య లోకంలో చివరి కోవకు చెందిన మహనీయులు, మహామహులు వేటూరి ప్రభాకరశాస్త్రి. తెలుగు సాహిత్యానికి సక్రమమైన రూపం కల్పించి, ప్రజలందరికీ అందించే ప్రయత్నంలో తమ జీవితాలను ధారపోసిన మహనీయుల్లో అగ్రగణ్యులు వేటూరి. చరిత్రలో లభ్యమవుతున్న, మొట్ట మొదటిదిగా భావించ బడిన తెలుగు పదము "నాగబు" అని కనుగొన్నది ఆయనే కావడం విశేషం. "భాష అడవి వంటిది– కవిత ఉద్యానవనం వంటిది. ఉద్యానవన పెంపు సొంపులకు అరణ్య పరిశోధన అవసరమైనట్టే సుకవితకి భాషా పరిశోధన అవసరం" అని గట్టిగా నమ్మారు. చిన్నతనంలోనే సంపాదించుకున్న "శతావధాని వేటూరి ప్రభాకరశాస్త్రి" అనే గొప్ప పేరును తృణ ప్రాయంగా త్యజించి, తన జీవితానికి అర్థం పరమార్థం అవధానం కాదని, నిరంతర పరిశోధన అని నిర్ణయించుకుని, పరిశోధనకే అంకితమైన ధన్య జీవి వేటూరి. వేటూరి ప్రభాకరశాస్త్రి (ఫిబ్రవరి 7, 1888 – ఆగష్టు 29, 1950) తెలుగు కవి, భాష పరిశోధకులు, చరిత్రకారులు, రచయిత, విమర్శకులు, రేడియో నాటక రచయిత, తెలుగు, సంస్కృత పండితులు. వేటూరి కేవలం మేధావి మాత్రమే కాదు. తెలుగు భాషా, చారిత్రక సాహిత్య నిర్మాణానికి అక్షరాలను పేర్చిన మేస్త్రీ. ఆయన రచయిత మాత్రమే కాదు. విమర్శనా వ్యాస రచనకు ఆద్యులు. పన్నెండో ఏటే పరభాషలో కవిత చేసిన అనన్య సామాన్యులు. పిన్నవయసు శతావధాని. తెలుగు లిపి ప్రాచీనతకు ఆధారంగా దొరుకుతున్న మొట్టమొదటి తెలుగు పదం "నాగబు" గురించి వెలుగు లోనికి తెచ్చిందే వేటూరే కావడం విశేషం. తరువాత కాలంలో అది 'నాగబుద్ధి' అనే పేరులో చివరి అక్షరం మరుగై పోగా 'నాగబు' మాత్రమే శాస్త్రికి దొరికిందని పండితులు తేల్చారు. పదం ఏదయినా మన లిపి ప్రాచీనతను వెదకటానికి అది చాలా తోడ్పడిందనేది కాదన లేని వాస్తవం. ప్రభాకర శాస్త్రి 'నాగబు' తెలుగువారి చరిత్ర గురించిన కొత్త ఆలోచనలకు దోహదపడింది అనేది సత్యం. తొలిసారిగా అన్నమయ్య ఉనికిని లోకానికి చాటి చెప్పింది కూడా ఆయనే. అయిదు శతాబ్దాలకు పైగా మరుగున పడిన పదకవితా పితామహుని గురించి తెలియని పరిస్థితుల్లో అన్నమయ్య జీవితం గురించి, ఆయన రచనల గురించీ ఎన్నో విశేషాలను శాస్త్రి వెలుగులోకి తెచ్చారు. తాళ్ళపాక చిన్నన్న వ్రాసిన "అన్నమాచార్య చరిత్ర"ను పరిష్కరించి ప్రచురించారు. అన్నమాచార్య ఉత్సవాలకు శ్రీకారం చుట్టి, ఆయన పదాలకు ప్రాచుర్యం కల్పించారు. సి.పి. బ్రౌను గురించి, తొలి తెలుగు కవయిత్రి తిమ్మక్కను




గురించీ ఈ తరానికి తెలియ జేసింది ఆయనే. కాలగర్భంలో కలిసి పోతున్న తెలుగు సంస్కృతీ చరిత్ర పునరుద్దరకోసం కంకణ ధారియై, దీక్షాదక్షులై సిద్ధి పొందిన తాపసి ఆయన. ప్రభాకరశాస్త్రి, కృష్ణా జిల్లా, మోపిదేవి మండలములో కృష్ణా నది తీరమున ఉన్న పెదకళ్ళే పల్లిలో శ్రీవత్స గోత్రజులైన వేటూరి సుందరశాస్త్రి, శేషమ్మలకు 1888, ఫిబ్రవరి 7 న జన్మించారు. ప్రభాకర శాస్త్రి ప్రాథమిక విద్య స్వగ్రామము లోనే నడిచింది. తండ్రి వద్ద, మద్దూరి రామావధాని వద్ద సంస్కృతాంధ్రములను నేర్చు కొన్నారు. ఉపనయనమైన తర్వాత ప్రభాకరశాస్త్రిని ఆయన తండ్రి శాస్త్రాలు అభ్యసించడానికి చల్లపల్లిలోని అద్దేపల్లి సోమనాథశాస్త్రి వద్ద చేర్పించారు. 16 యేళ్ల వయసులో, చెళ్ళపిళ్ళ వేంకటశాస్త్రి బందరు ఉన్నత పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయులుగా పని చేస్తున్నారని తెలిసి కొందరు సహాధ్యాయులతో కలిసి అక్కడ చేరారు. తెలుగులో తనకు తెలిసినదంతా చెళ్ళపిళ్ళ వేంకటశాస్త్రితో ముఖతః వినోద గోష్ఠిలో విని నేర్చుకున్నదేనని ప్రభాకర శాస్త్రి చెప్పుకున్నారు. తన 19వ యేట మద్రాసు చేరి వెస్లీ మిషన్ హైస్కూలులో తెలుగు పండితునిగా రెండేళ్ళు పనిచేశారు. ఆ సమయములో మద్రాసు ప్రాచ్యలిఖిత పుస్తకశాలకు వెళ్ళి అక్కడి గ్రంథాలను చదువుతుండే వారు. ప్రభాకరశాస్త్రి, తెలుగులో అనేక కావ్యాలు రచించడముతో పాటు అనువాదాలు, వివరణా గ్రంథాలు రచించారు. ఆయన ప్రాచ్యలిఖిత పుస్తకాలయములో అనేక తెలుగు గ్రంథాలను చారిత్రకాధారములతో సవివరముగా పరిష్కరించి ప్రకటించారు. శృంగార శ్రీనాథం, క్రీడాభిరామం, బసవ పురాణం, రంగనాథ రామాయణం, తంజావూరి ఆంధ్ర రాజుల చరిత్ర, ప్రాచీనాంధ్ర శాసనములు, శాతవాహనులు, ఇక్ష్వాకులు, రెడ్డిరాజులు, చాటుపద్య మణి మంజరి, అన్నమాచార్య కీర్తనలు, తొలి తెలుగు రచయిత్రి తిమ్మక్క, తొలి తెలుగు శాసనము... తదితరాలను ఈరోజు అందుబాటులో ఉంచడానికి వేటూరి కృషియే కారణం. తమిళ, కన్నడ భాషలతో బాగా పరిచయము ఏర్పరచుకొని, ఆండాళ్ రాసిన కొన్ని తమిళ పాశురాలను తెలుగులోకి అనువదించారు. మద్రాసు ప్రాచ్య లిఖిత పుస్తక భాండాగారంలో విస్తృత పరిశోధనలు చేశారు. అప్పటి వరకూ వెలుగులోకి రాని ఎన్నో తాళపత్రాలు, శాసనాలు, పుస్తకాలను పరిష్కరించారు. తాను ప్రచురించిన ప్రతి గ్రంథానికీ విపుల పీఠికా నిర్మాణం గావించారు. ముప్పయి సంవత్సరాలు మద్రాసులోనే ఉండి సాహితీ సరస్వతికి ఎనలేని సేవ చేశారు. శాస్త్రి సంస్కృత రూపకాలను తెలుగులోకి అనువాదం చేశారు. తెలుగు సాహితీ లోకంలో లబ్ధప్రతిష్ఠులు, పండితులు, పరిశోధకులు, ప్రాచీన వ్మాయ ప్రియులు అయిన వేటూరి ప్రభాకర శాస్త్రి తెలుగు దేశంలో బాల బాలికలు పాడే పాటలు, పలికే మాటలు, చెప్పుకునే కథలు కొన్నింటిని సేకరించి 'భారతి' (1930) లో 'బాలభాష' అనే పేరుతో ప్రచురించారు. ప్రభాకరశాస్త్రిని కవిగా, చరిత్ర పరిశోధకులుగా, శాసన పరిశోధకులుగా, ప్రాచీనాంధ్ర సంకలన ప్రచురణకర్తగా, సంస్కృత రూపకానువాదకర్తగా, తాళపత్ర గ్రంథ వివరణ రచయితగా, అన్నమయ్య సంకీర్తన సాహిత్యోద్ధారకులుగా, అన్నమాచార్య ఉత్సవాల ప్రథమ ప్రారంభకులుగా తెలుగు ప్రజలు చిరకాలం గుర్తుంచు కుంటారు. ఆయన తెలుగు సాహిత్యంలో చిరస్మరణీయులు, తెలుగువారికి ప్రాతఃస్మరణీయులు.

# కోరిన కోర్కెలు తీర్చే నారసింహుడు

శ్రీ నరసింహస్వామి లక్ష్మీ సమేతుడై కొలువు దీరిన తూర్పు గోదావరి జిల్లా అంతర్వేదిలో ప్రతి సంవత్సరం మాఘశుద్ధ సప్తమి నుండి మాఘ బహుళ పాడ్యమి వరకు నవాహ్నికంగా స్వామి వారిక వార్షిక బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహిస్తారు. అందులో భాగంగా మాఘశుద్ధ దశమి నాడు స్వామి వారికి కల్యాణోత్సవం వైభవంగా జరిపిస్తారు. తూర్పు గోదావరి జిల్లాలో మూడు పాయలుగా చీలిన గోదావరి నది పాయ వశిష్ఠ గోదావరి అంతర్వేది లో వద్ద బంగాళా ఖాతంలో సంగమి స్తుంది. అంతర్వేది త్రికోణా కారపు (లంక) దీవిలొ వుంది. ఇక్కడ ప్రసిద్ధి చెందిన శ్రీ లక్ష్మీనర సింహస్వామి పుణ్య తీర్థం భక్తుల కోర్కెలు తీర్చే పుణ్య క్షేత్రం...వశిష్టా నది సముద్రంలో కలిసే ప్రాంతం నుండి మొదలయ్యే అంతర్వేది సముద్రతీరం దాదాపు నాలుగు కిలో మీటర్ల మేర ఉంటుంది. లక్ష్మీ నరసింహస్వామి వారి ఆలయం పరిసర ప్రాంతము లలో, అంతర్వేది గ్రామంలో, సముద్రతీరానికి వెళ్ళు రహదారిలో క్షేత్ర పాలకుడు నీలకంఠేశ్వర స్వామి, విఘ్నే శ్వర స్వామి, అభయాంజనేయ స్వామి, షిర్డీసాయి ఆలయాలు, గ్రామ దేవతల ఆలయాలు ఉన్నాయి. గోదావరీ నదికి ఒక వేపు ఉన్న "సఖినేటి పల్లి" మండలానికి చెందిన "అంతర్వేది" తూర్పు గోదావరి జిల్లాలో ఉంది. అటు పశ్చిమ గోదావరి జిల్లా నరసాపురం కు సమీపంలో వుంది. గోదావరి దాటి అంతర్వేది చేరుకోవచ్చు. సముద్ర తీరాన ఉన్న ఈ ఆలయం ఎంతో విశిష్టతను సంతరించు కుంది. ఇది దక్షిణ కాశిగా పేరు పొందింది. సూతమహాముని అంతర్వేదిని గురించి శౌనకాది మహర్షులకు చెప్పినట్లు పురాణాల ద్వారా తెలుస్తోంది. ఒకసారి బ్రహ్మ రుద్ర యాగం చేయాలని సంకల్పించి యాగానికి వేదికగా ఈ ప్రదేశాన్ని ఎన్నుకుని శివలింగాన్ని ప్రతిష్ఠిం చాడు. అందుకే ఈ ప్రదేశానికి అంతర్వేది అనే పేరు వచ్చింది అని చెబుతారు. వశిష్టమహర్షి ఇక్కడ యాగం చేసిన కారణంగా ఇది అంతర్వేదిగా ప్రసిద్ధి చెందింది. హిరణ్యాక్షుని కుమారుడైన రక్తావలోచనుడు అనే రాక్షసుడు ఈ వశిష్ట గోదావరి ఒడ్డున అనేక సంవత్సరాలు తపస్సు చేసి శివుని అనుగ్రహంతో వరం పొందుతాడు. ఆ వరం ప్రకారం రక్తావలోచనుని శరీరం నుండి కింద పడిన రక్తపు బిందువుల నుండి మరికొంతమంది అతి బలవంతులైన రక్తావలోచ నులు ఉద్భవిస్తారు. ఆవరగర్వంతో యజ్ఞయాగాలు చేసే వారిని, గోవుల ను హింసించేవాడు. ఒక సారి విశ్వామిత్రుడికి, వశిష్ఠుడికి జరిగిన సమరంలో రక్తావలో చనుడు విశ్వామిత్రుని ఆజ్ఞపై వచ్చి భీభత్సం సృష్టించి, వశిష్ఠుడి నూరు గురు పుత్రులను సంహరించాడు. వశిష్ఠ మహర్షి శ్రీమహావిష్ణువుని ప్రార్థించగా విష్ణుమూర్తి లక్ష్మీ సమేతుడై నరహరి అవతారంతో రక్తావలోచనుడుని సంహరించ డానికి వస్తాడు. నరహరి ప్రయో గించిన సుదర్శన చక్రంతో రక్తావ లోచనుడి శరీరం నుండి రక్తం పడిన ఇసుక రేణువుల నుండి వేలాది మంది రాక్షసులు జన్మిస్తారు. నరసింహుడు ఈ విషయం గ్రహించి తన



మాయాశక్తిని ఉపయోగించి రక్తావలోచనుని శరీరం నుండి పారిన రక్తం నేలపై పడకుండా చేస్తాడు. అది రక్తకుల్య అనే నదిలోకి ప్రవహించేటట్లు చేసి రక్తావ లోచనుడిపై సుదర్శన చక్రాన్ని ప్రయోగించి సంహరిస్తాడు. ఈ రాక్షస సంహారం తర్వాత వశిష్ఠుని కోరికపై నరహరి ఇక్కడ లక్ష్మీనృసింహస్వామిగా వెలిశాడని ప్రతీతి. త్రేతాయుగంలో శ్రీరాముడు సీతా సమేతుడే లక్ష్మణ, హనుమంతు లతో కూడి వశిష్టాశ్రమాన్ని, లక్ష్మీ నరసింహమూర్తిని దర్శించి, సేవించి నట్లు ఇక్కడే కొన్ని రోజులు నివసిం చినట్లు శిలా శాసనాలవల్ల తెలు స్తోంది. ద్వాపర యుగంలో అర్జును డు తీర్థయాత్రలు చేస్తూ 'అంతర్వే ది' దర్శించినట్లు చేమకూర వెంకటకవి తన 'విజయయ విలాసము'లో, శ్రీనాథ కవిసార్వ భౌముడు 'హరి విలాసం'లో పేర్కొన్నారు. ప్రస్తుతం ఉన్న ఈ ఆలయం 300 ఏళ్ళకు పూర్వం నిర్మించినట్లు తెలుస్తోంది. పల్లవుల చే నిర్మితమైన తొలి ఆలయం శిథిలమైపోగా మళ్ళీ ఈ ఆలయా న్ని నిర్మించారని తెలుస్తోంది. ఈ ఆలయం మొగల్తూరు రాజ వంశీకుల ఆధీనంలో ఉండేది. నేడు దేవాదాయ ధర్మాదాయ శాఖ అధ్వర్యంలో నడుస్తోంది. మాఘ శుద్ధ దశమి నాడు లక్ష్మీ సమేతుడైన నృసింహస్వామి దివ్య కల్యాణ మహోత్సవం జరిగిన తర్వాత రోజైన ఏకాదశి నాడు లక్ష్మీ సమేత నృసింహస్వామి నవ వధూవరులై అంగరంగ వైభవంగా రథయాత్ర చేస్తారు. కురుక్షేత్ర యుద్ధంలో అర్జునుని శరాఘా తానికి కుప్పకూలిన భీష్మ పితామ హుడు ఉత్తరాయణ పుణ్యకాలం కోసం అంపశయ్య మీద ఎదురు చూశాడు. (రథ) సప్తమి, (భీష్మ) అష్టమి, (మధ్వ ) నవమి, (బ్రహ్మో త్మక) దశమి, (భీష్మ) ఏకాదశి రోజుల్లో రోజుకొక్కటి చొప్పున పంచప్రాణాలు వదిలాడని పురాణగాథ. అందుకే ఈ ఏకాదశిని భీష్మ ఏకాదశి అని, అంతర్వేది తీర్థ ఏకాదశి అని అంటారు. ఈ ఉత్సవాలకు అనేక ప్రాంతాల నుండి భక్తులు తరలి వస్తారు. ఆలయానికి దూరంగా వశిష్టానదికి దగ్గరగా విశాలమైన స్థలంలో కళ్యాణ మండపం నిర్మించారు. వేలమంది స్వామివారి కళ్యాణం తిలకించే ఏర్పాటు చేసారు. కళ్యాణం అనంతరం ఏకాదశి రోజున రథోత్సవం నిర్వహిస్తారు.

# సికింద్రాబాద్ రైల్వే జోనల్ హెడ్ క్వార్టర్స్‌ను తరలించకుండా యధా స్థానంలోనే ఉంచాలి

గుంతకల్ టౌన్ ప్రజా జ్యోతి: ఈరోజు గుంటకల్ పట్టణంలోని కామ్రేడ్ హంపి రెడ్డి భవన్ నందు సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి వర్గ సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి శ్రీనివాసులు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ ఉన్నప్పుడు రైల్వే జోనల్ హెడ్ క్వార్టర్స్ సికింద్రాబాద్ లో నే ఉంది ఆంధ్రప్రదేశ్ రెండుగా విడిపోయిన తర్వాత జోన్ మారుస్తామని కేంద్ర ప్రభుత్వం ప్రకటించినప్పుడు దానిని సిపిఎం పార్టీ వ్యతిరేకిస్తూ అనేక ఉద్యమాలు నిర్వహించడం జరిగింది. మరి ఇప్పుడు రైల్వే జోనల్ హెడ్ క్వార్టర్స్ ను విశాఖకు తరలించాలని కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం సరైంది కాదని విశాఖకు మార్చడం వలన రైల్వే ఉద్యోగస్తులు వారి సమస్యల పైన విశాఖపట్నంకు వెళ్లి రావాలంటే అనేక ప్రయాసాలు ఇబ్బందులు పడవలసిన పరిస్థితి ఉంది, సమయం కూడా వృధా అవుతుంది రైల్వే ఉద్యోగ .కార్మికులను దృష్టిలో ఉంచుకొని వారి యొక్క క్షేమాన్ని వారి యొక్క సమస్యలను పరిగణ లోకి తీసుకొని జోనల్ హెడ్ క్వార్టర్స్ ను విశాఖకు మార్చకుండా ప్రస్తుతం ఇప్పుడున్న సికింద్రాబాద్ లోనే ఉంచాలని సిపిఎం పార్టీ గుంతకల్లు పట్టణ కమిటీ...కేంద్ర ప్రభుత్వాన్ని కోరుచున్నాము.. లేనిపక్షంలో ఇతర రాజకీయ



పార్టీలను, మరియు రైల్వే కార్మికులను, ప్రజా సంఘాలవారిని, ప్రజలను కలుపుకొని పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతమన్నారు.. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ కార్యదర్శి హెచ్‌ఎం మారుతి ప్రసాద్ పార్టీ కార్యదర్శ వర్గ సభ్యులు జగ్గిల రమేష్, సాకే నాగరాజు, సురేంద్రబాబు, పట్టణ కమిటీ సభ్యుడు రాము నాయక్, పాల్గొన్నారు

# సూపర్ సిక్స్ హామీలు అమలుచేయలేక చేతులెత్తేసిన చంద్రబాబు...

పాతపట్నం నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి...

**పాతపట్నం ఫిబ్రవరి 06 ప్రజా జ్యోతి న్యూస్..** హామీలు అమలుచేయలేక చేతులెత్తేసిన చంద్రబాబు, తన అసమర్థతను జగన్ మీదకి నెట్టేందుకు తప్ప ప్రజలకు ప్రయోజనాలకు ఉపయోగం లేదని రెడ్డి శాంతి ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలకు డైవర్ట్ చేసేందుకు నీతి ఆయోగ్ రిపోర్టును ఇష్టమొచ్చినట్లు మార్చేశారన్నారు.

తన పాలనను, జగన్ ఐదేళ్ల పాలనతో పోల్చకుండా కరోనా ఏడాదితో పోల్చినప్పుడే చంద్రబాబు తన అసమర్థతను బయటపెట్టుకున్నారు. ఈ తొమ్మిది నెలల పాలనతోనే ప్రజలు గత ప్రభుత్వానికి, ఈ ప్రభుత్వానికి ఉన్న తేడా అర్థంచేసుకుంటున్నారు. కరోనా లాంటి ఇబ్బందులు ఎన్ని ఎదురైనా సాకులు చెప్పకుండా పారదర్శకంగా వైఎస్ జగన్ పథకాలు అమలుచేస్తే.. చంద్రబాబు మాత్రం తన మొదటి సంతకం డీఎస్సీ ఫైలుకే ఇంతవరకు మోక్షం కల్గించలేదు. ఎన్నికల హామీల అమలుపై మాట్లాడకుండా నిత్యం డైవర్షన్ పాలిటిక్స్ తోనే రోజులు నెట్టుకొస్తున్నారు. సూపర్ సిక్స్ పథకాల అమలుకు సంపద సృష్టిస్తానని చెప్పిన చంద్రబాబు.. అధికారంలోకి వచ్చాక హామీలు అమలుచేయమని అడిగినప్పుడల్లా జగన్ హయాంలో అప్పులు గురించి తప్పుడు



లెక్కలు చెప్పి తప్పించుకుంటున్నారు. చివరకు.. నీతి ఆయోగ్ రిపోర్టు గురించి వివరణ ఇస్తూ పథకాల అమలు తనవల్ల కాదని చేతులెత్తేశారు. అప్పుల మీద అప్పులు చేయడమే సంపద సృష్టిలా బావిస్తూ చంద్రబాబు కూటమి ప్రభుత్వం పాలన కొనసాగిస్తుందిన్నారు. ఇక 2014-19 మధ్య ఉన్న చంద్రబాబు ఐదేళ్ల పాలనను 2019-24 మధ్య జగన్ ఐదేళ్ల పాలనతో పోల్చకుండా కరోనా కాలాన్ని ఎంచుకుని ప్రజలకు తప్పుడు సందేశాలను పంపాలని చంద్రబాబు చూస్తున్నారు. అలాగే, అప్పుల సగటు వార్షిక వృద్ధి రేటు (సీఏజీఆర్) పరిశీలిస్తే.. 2014-19 మధ్య చం ద్రబాబు పాలనలో సీఏజీఆర్ 19.54 శాతం న మోదు కాగా.. 2019%-%24 మధ్య వైఎస్ జగన్ పాలనలో అది 15.61 శాతమే. అంతేకాక.. గడిచిన ఎనిమిది నెలల కాలంలో ఏ ఒక్క పథకం అమ లుచేయకపోగా చంద్రబాబు ప్రభుత్వం అప్పులు రూ.1.19 లక్షల కోట్లు దాటిపోవడం ఆయన అసమర్థతకు నిదర్శనం. ఉద్యోగాలు పీకేయడం తప్పించి ఏ ఒక్కరికీ ఉద్యోగం ఇచ్చిన పాపానపోలేదు. సూపర్ సిక్స్ హామీలు అమలుకు మాదే గ్యారంటీ అని భరోసా ఇచ్చిన పవన్కళ్యాణ్, పురందేశ్వరి ఇప్పుడు ఏమయ్యారు అని అన్నారు.ఎన్నికలు జరిగి 9 నెలలు గడుస్తున్నా ఇచ్చిన హామీలను నెరవేర్చక సంపద సృష్టి అని ప్రజల మీద అదిక భారం వేస్తూ కాలం గడిపేస్తున్నారు చంద్రబాబు కూటమి ప్రభుత్వం. ఏ నియోజకవర్గంలో చూసిన స్కామ్ లే, ఎక్కడ చూసిన బెల్ట్ షాప్ లేనని, ఇసుక దోపిడి చేసి అమ్ముకోవడం ఇదే పనిగా రాష్ట్రము లో కూటమి ప్రభుత్వం పాలన నడుస్తుందని తీవ్ర విమర్శలు చేశారు.

# శ్రీ లక్ష్మీనారాయణ స్వామి రాతి దేవస్థానం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం కు ప్రధమ వార్షికోత్సవ ఆహ్వానం





**గుంతకల్ టౌన్ ప్రజా జ్యోతి:**కసాపురం శ్రీశ్రీశ్రీ లక్ష్మీనారాయణ స్వామి రాతి దేవస్థానంలో 5 రోజులు 9.2.25 నుండి 13.2.25 వరకు జరుగు
ప్రథమవార్షికోత్సవజి
బ్రహ్మోత్సవాలకు
గుంటకల్ నియోజకవర్గం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరామ్ వారిని కుటుంబ సమేతంగా రావాలని ఆహ్వాన పత్రికను ఆలయ వ్యవస్థాపకులు తలారి పరుశురాముడు ఆలయ అర్చకులు ట్రస్ట్ కమిటీ సభ్యులు వెళ్లి ఆహ్వానించడం జరిగింది అనంతరం గుమ్మనూరు జయరాం మాట్లాడుతూ దేవస్థానం చాలా బాగుంది దేవస్థానం అభివృద్ధి గురించి అన్న ప్రసాద వితరణ ఆలయ ధర్మకర్తను అడిగి తెలుసుకున్నారు ఆ దేవదేవుని ఆశీస్సులతో దేవస్థానం ఎంతో అభివృద్ధి చెందుతుందని అలాగే ఆలయ అభివృద్ధిలో మా వంతు సహకారం ఉంటుందని అన్నారు

అనంతరం పరశురాముడు మాట్లాడుతూ 5 రోజుల జరుగు వార్షికోత్సవంలో 12.2.25 బుధవారం పౌర్ణమి రోజు శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి మహా సుదర్శన యాగం ఉదయం 9 గంటల నుండి ప్రారంభం సా.4 గంటలకు లక్ష్మీనారాయణ స్వామి కళ్యాణ మహోత్సవం 530 నిమిషాల గరుడ వాహన సేవలో స్వామి అమ్మవార్ల గ్రామోత్సవ ఊరేగింపు ఉంటుందని తెలియజేయడం జరిగినది బెల్డోనా శ్రీ రామ్నాథ్ శాస్త్రి వారి కుటుంబ సభ్యులను స్వామి ఆహ్వానించడం జరిగినది అనంతరం స్వామి కుమారుడు అమర్నాథ్ శాస్త్రి మాట్లాడుతూ శ్రీ లక్ష్మీనారాయణ స్వామి దేవస్థానం మహాక్షేత్రం అవుతుందని ఆలయ మహత్యం అలా ఉందని అన్నారు విద్యుత్ శాఖ ఏడిఈ వారికి ఆహ్వానం ఇవ్వడం జరిగింది

అల్లా బకాష్ స్వామి కుటుంబ సమేతంగా రావాలని ఆహ్వానించడం స్వామి మాట్లాడుతూ ఇలాంటి దైవ పుణ్య కార్యాలు చేయాలంటే ఆ దేవుడి కృప ఉంటేనే జరగతాయని ఇలాంటి ఆలయ అన్న ప్రస్థానం ఈ కార్యక్రమాలు ఒకరితో జరిగేటివి కావు అందరూ భాగస్వామ్యమై అందరూ ఒక్కటై ధన ధాన్య రూపేనో అందరూ సహాయ సహకారం అందించాలని అప్పుడే ముందుకు సాగుతుందన్నారు ఈ కార్యక్రమంలో చెన్నకేశవ స్వామి ఆలయ ట్రస్ట్ అధ్యక్షులు శంకర్ సుదర్శన్ ఓం శాంతి ప్రసాద్ ఎర్రి స్వామి తదితరులు పాల్గొన్నారు

# గుంతకల్లు ప్రభుత్వ ఆసుపత్రి ని అభివృద్ధి చేసి చూపిస్తా

**ప్రజా జ్యోతి రిపోర్టర్ సుబ్బు పామిడి** ఈరోజు అనగా 06-02-2025 తేదీన గుంతకల్లు పట్టణం ప్రభుత్వ ఆసుపత్రి నందు ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశం నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా గుంతకల్లు శాసన సభ్యులు గుమ్మనూరు జయరాం మరియు ఆయన సోదరుడు శ్రీ. గుమ్మనూరు నారాయణ స్వామి హాజరవడం జరిగింది. ఈ సందర్భంగా గుమ్మనూరు జయరాం మాట్లాడుతూ మానవ సేవే మాదవ సేవ అని నిరుపేదల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని గుంతకల్లు ఆసుపత్రి లో ఇంకా మెరుగైన వైద్యం అందించే విదంగా 19అంశాలు సమావేశం లో చర్చించామని కచ్చితంగా ఆసుపత్రి ని అభివృద్ధి చేస్తామని ముఖ్యమంత్రి శ్రీ. నారా చంద్రబాబు నాయుడు సహకారం తో ఇప్పటికే గుంతకల్లు నియోజకవర్గం లో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని అందరి సహకారం తో గుంతకల్లు ఆసుపత్రి ని జిల్లా ఆసుపత్రి గా అభివృద్ధి చేసే విదంగా ముఖ్యమంత్రి శ్రీ. నారా చంద్రబాబు నాయుడు కి ప్రతిపాదన పంపుతామని పంపడమే కాకుండా కచ్చితంగా సాధించిన తీరుతామని తెలిపారు ఇప్పటికే రోజుకు ప్రభుత్వ ఆసుపత్రి లో 600నుండి 700వరకు ఓ పీ లు నమోదు అవుతున్నాయని ప్రజలకు సేవ చేస్తున్న ఆసుపత్రి సిబ్బంది కి ధన్యవాదములు అని అన్నారు,అంతే కాకుండా రాష్ట్రములో ఉన్న 175నియోజక వర్గాలలో మొట్టమొదటిసారిగా మన గుంతకల్లు నియోజకవర్గం కి ఎక్కువగా సీఎం రిలీఫ్ ఫండ్ పెద్దాయన నారా చంద్రబాబు నాయుడు సహకారం తో అందజేశామని తెలిపారు,ఈ కార్యక్రమం లో




గుంతకల్లు నియోజకవర్గం కూటమి నేతలు, నాయకులు, కార్యకర్తలు అధికార సిబ్బంది తదితరులు పాల్గొన్నారు...

## రైతుకు 10,000 ఆర్థిక సహాయం: ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం




**గుంతకల్ టౌన్ ప్రజా జ్యోతి:** గుంతకల్లు మండలంలోని నల్ల దాసరి పల్లి గ్రామంలో అగ్ని ప్రమాదానికి పశువుల మేత ( గడ్డివాము) కాలి బూడిద. నష్టపోయిన నల్ల దాసరి పల్లి లోక్నాథ్ అనే రైతుకు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం 10,000 ఆర్థిక సాయం. 03-02-2025 రోజున నల్ల దాసరి పల్లె గ్రామానికి చెందిన రాధాకృష్ణ అనే రైతు తన పొలం పక్కన ఉన్న కొండకు నిప్పు పెట్టడంతో గాలికి చెలరేగి అది పక్కన ఉన్న లోకనాథ్ అనే రైతు పొలంలోని గడ్డివాము, నీటి పైపులు,ఎడ్ల బండి టైరు అగ్ని ప్రమాదానికి గురై పూర్తిగా కాలిపోయింది. లోకనాథ్ అనే రైతు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడంతో పదివేల రూపాయల ఆర్థిక సాయం చేసి అగ్ని ప్రమాదానికి కారణమైన సదరు రాధాకృష్ణ రైతులతో చర్చించి 70 వేల రూపాయలు నష్టపరిహారాన్ని గ్రామ పెద్దల సమక్షంలో ఇప్పించి న్యాయం చేయడం జరిగింది. గుంతకల్ పట్టణ అధ్యక్షులు బండారు ఆనంద్, ఆమ్లెట్ మస్తాన్ యాదవ్ టిడిపి నాయకులు పాల్గొన్నారు

## అబాకస్ పోటీల్లో విక్టరీ విద్యార్థులు ప్రతిభ..






**పాతపట్నం ఫిబ్రవరి 06 ప్రజా జ్యోతి న్యూస్** ఇటీవల శ్రీకాకుళం లో విశ్వం ఎడ్యు టెక్ ఆధ్వర్యం లో జరిగిన రాష్ట్ర స్థాయి అబాకస్ పోటీలలో విక్టరీ విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచారు.సుమారు 600 మంది పోటీ పడగా అందులో జూనియర్ స్టార్ లెవెల్ 1 లో విక్టరీ విద్యార్థిని తూలుగు యశశ్రీ మొదటి స్థానం లో నిలిచి స్టేట్ లెవెల్ కి ఎంపికైంది. ఏ.మోక్షిత్,టి.యాక్షిత్, పి. భరత్ లు జోనల్ స్థాయికి ఎంపికయ్యారు.ఇంతటి ఘన విజయాలు సాధించిన విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపాల్ శంకరనారాయణ,యాజమాన్య సభ్యులు అప్పారావు,తారకేశ్వర రావులు ప్రత్యేకంగా అభినందించారు.విద్యార్థులను ఈ స్థాయిలో తీర్చి దిద్దిన ఉపాధ్యాయులను ఈ సందర్భం గా ప్రిన్సిపాల్ గౌరవించారు.

## ఇటీవలే మరణించిన కుటుంబాలను పరామర్శించిన బీజేపీ జిల్లా అధ్యక్షులు సిరిపురం తేజేశ్వరరావు



**పాతపట్నం ఫిబ్రవరి06, ప్రజా జ్యోతి న్యూస్..** హిరమండలం మండలం ధనుపురం గ్రామములో, పాతపట్నం మండలంలో శివశంకర్ కాలనీ, పాతపట్నం, లోగిడి గ్రామాలలో మరణించిన కుటుంబాలను పరామర్శించి ప్రగాఢ సంతాపం తెలియజేయడమైనది. ఈ కార్యక్రమం లో ఆయన వెంట పాతపట్నం బీజేపీ మండల అధ్యక్షులు పడాల షణ్ముఖరావు, తాడేలా భూపతి, దారపు గోవింద, పాతపట్నం మండల జనరల్ సెక్రటరీ బడియాల బాబురావు పాల్గున్నారు...

## కులగణనలో శాస్త్రీయత ఎక్కడ

**హైదరాబాద్ :** మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్.. బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్‌కు ఫోన్ చేశారని.. మళ్లీ కలిసి పని చేయాలని పిలిచారంటూ సోషల్ మీడియాలో జోరుగా ప్రచారం జరుగుతున్న విషయం తెలిసిందే. ఈ ప్రచారంపై ఈటల రాజేందర్ స్పందిస్తూ.. ఫుల్ క్లారిటీ ఇచ్చారు. సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారాన్ని ఈటల తీవ్రంగా ఖండించారు. కేసీఆర్ తనకు ఫోన్ చేసి పిలిచారంటూ చక్కర్లు కొడుతున్న వార్తలు పూర్తిగా నిరాధారమైనవని స్పష్టం చేశారు. తానంటే గిట్టని వారు.. సోషల్ మీడియాలో ఉండే కొందరు సైకోలు, శాడిస్టులు మాత్రమే ఇలాంటి ప్రచారం చేస్తున్నారని ఈటల ఘాటుగా స్పందించారు. ఇందులో ఎలాంటి నిజం లేదని ఈటల రాజేందర్ ఖండించారు.తాను చాలా కాలంగా బీఆర్ఎస్, కేసీఆర్ విషయంలో తన స్పష్టమైన అభిప్రాయాన్ని చెబుతూనే ఉన్నప్పటికీ.. కొంతమంది కావాలనే పనిగట్టుకుని మరీ.. తనపై దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ఇది పూర్తిగా బాధ్యత లేని వ్యక్తుల శాడిజమని అభిప్రాయపడ్డారు. తనపై ఇలాంటి తప్పుడు ప్రచారాలు చేసేవారిపైనే త్వరలోనే చట్టపరమైన చర్యలు తీసుకుంటనని ఈటల రాజేందర్ హెచ్చరించారు.ఇటీవల ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఈటల రాజేందర్.. కీలక విషయాలు వెల్లడించారు. మళ్లీ కేసీఆర్ పిలిస్తే వెళ్తారా అంటూ.. జర్నలిస్టు అడిగిన ప్రశ్నకు ఈటల తనదైన శైలిలో స్పందించారు. తామంతా బాధ్యత ఉన్న రాజకీయ నేతలుగా చెప్పుకొచ్చిన ఈటల.. ఇదేమీ పిల్లల ఆట కాదన్నారు. వాళ్ల పార్టీ వాళ్లది, తమ పార్టీ తమదని చెప్పుకొచ్చారు.

# ప్రభుత్వ ఆసుపత్రిని అభివృద్ధి చేసి చూపిస్తా





**గుంతకల్ టౌన్ ప్రజా జ్యోతి:** ఈరోజు గుంతకల్ పట్టణం ప్రభుత్వ ఆసుపత్రి నందు ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా గుంతకల్ శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం మరియు ఆయన సోదరుడు గుమ్మనూరు నారాయణస్వామి హాజరు హాజరై ఈ సందర్భంగా మాట్లాడుతూ మానవసేవే మాధవసేవ అని నిరుపేదల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని గుంతకల్ ఆసుపత్రిలో ఇంకా మెరుగైన వైద్యం అందించే విధంగా 19 అంశాలు సమావేశంలో చర్చించామని కచ్చితంగా ఆసుపత్రిని అభివృద్ధి చేస్తామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సహకారంతో ఇప్పటికే గుంతకల్ నియోజకవర్గం లో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని అందరు సహకారంతో గుంతకల్ ఆసుపత్రిని జిల్లా ఆసుపత్రిగా అభివృద్ధి చేసే విధంగా సీఎం నారా చంద్రబాబు నాయుడు కి ప్రతిపాదన పంపుతామని అంతేకాకుండా వచ్చే అసెంబ్లీలో దీనిపైన మాట్లాడతామని తెలిపినారు రాష్ట్రంలో 175 నియోజకవర్గాల లో గుంతకల్ కి సీఎంఆర్ రిలీఫ్ ఫండ్ అత్యధికంగా ఈ నియోజకవర్గానికి రావడం చాలా సంతోషంగా ఉంది అందుకు చంద్రబాబు నాయుడుకు కృతజ్ఞతలు తెలుపుతున్న. ఈ కార్యక్రమంలో గుంతకల్ పట్టణ అధ్యక్షులు బండారు ఆనంద్, యాదవ సంఘం డైరెక్టర్ ఆమ్లెట్ మస్తాన్ యాదవ్, అనంతపురం జిల్లా డాక్టర్ సెల్ పత్తి హిమబిందు, జనసేన పార్టీ నాయకులు పూల రమణ. బిజెపి నాయకులు రామాంజనేయులు టిడిపి నాయకులు ప్రభుత్వ డాక్టర్లు మనసులు హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# రహస్య సమావేశం ఎటు వైపుకు ?





పార్టీ అధ్యక్షుడు,కీలక నేతలు లేని రహస్య సమావేశం
వైసిపి పార్టీలో మొదలైన వర్గ పోరు
పొందూరు మండల పార్టీ అధ్యక్షుడు మార్పుకై రహస్య సన్నాహాలు
పార్టీలో అంతర్గత విభేదాలకు దారి తీస్తున్న తీరు
అధ్యక్షుని మార్పుతో చర్చనీయ అంశం గా మారిన పొందూరు
పార్టీ బలోపేతానికి కృషి చేసిన వారికి మొండి చెయ్యి
పలువురు నుండి గుప్పిస్తున్న విమర్శలు

**శ్రీకాకుళం (పొందూరు) , ఫిబ్రవరి 6 :** ఆమదాలవలస నియోజకవర్గం అభివృద్దే ద్యేయంగా గ్రామ స్థాయి నుండి నియోజకవర్గ స్థాయి వరకు పార్టీ బలోపేతానికి కృషి చేయాలని వైఎస్సార్సీపీ అధిష్ఠానం నియమించిన వైకాపా నియోజకవర్గం సమన్వయ కర్త చింతాడ రవికుమార్ తీరుపై పార్టీలో పలువురు నాయకులు , కార్యకర్తలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఇష్టానుసారంగా సీనియర్ నాయకులను సంప్రదించకుండా మండల పార్టీ అధ్యక్షులను, పోర్టు పోలియో మార్పులు చేయడంతో నియోజకవర్గంలో పార్టీ కేడర్ మద్య అంతర్గత విభేదాలకు దారి తీస్తున్నారు. ఇందులో భాగంగానే బుధవారం నాడు పొందూరు మండల కేంద్రంలో చింతాడ రవికుమార్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశం పై పలు విమర్శలు వినిపిస్తున్నాయి.పార్టీకి చెందిన పలువురు తోనే రాపాక జంక్షన్ వద్ద ఓ షాప్ లో రహస్య సమావేశం ఏర్పాటు చేయడం తో వీటి పరిణామాలు దేనికి దారి తీస్తాయని పలువురి పార్టీ నేతలతో పాటు మరికొందరు పలు అనుమానాలను వ్యక్తం చేస్తున్నారు. కనీసం పొందూరు మండల పార్టీ అధ్యక్షుని లేని సమావేశం ఏమిటని ఆరాలు తీస్తున్నారు. మండల పార్టీ అధ్యక్షుని మార్పు గురించే ఈ రహస్య సమావేశం ఏర్పాటు చేయడం తో పొందూరు లో పార్టీ అధ్యక్షుని మార్పు చర్చనీయాంశం గా మారింది.

తమ పార్టీ నేతలే పార్టీలో విభేదాలు చూపడం ఏమిటని పలువురు నేతలు ఆరోపిస్తున్నారు. కొంతమంది కార్యకర్తలు , కొంతమంది నాయకులతోనే సమావేశం ఏర్పాటు చేయడంపై అసహనం వ్యక్తం చేస్తున్నారు. కొత్త మండల అధ్యక్షుని నియామకం నాయకుల మధ్య దూరాన్ని పెంచే అవకాశం ఉంటుందంటున్నారు.గతంలో వైసిపి అధికారంలో ఉన్న సమయంలో అప్పటి స్పీకర్ స్థానంలో ఉన్న తమ్మినేని సీతారాం పార్టీ బలోపేతానికై పప్పల రమేష్ కుమారు ను మండల పార్టీ అధ్యక్షునిగా నియమించారు. మండల పార్టీ అధ్యక్షుని గా పదవి చేపట్టిన నాటి నుండి పొందూరు మండలంలో పార్టీ బలోపేతానికి రమేష్ కుమార్ ఎనలేని సేవలు అందించారు. ప్రతీ ఒక్క కార్యకర్త తో మమేకమై తెలుగుదేశం పార్టీకి కంచుకోటగా ఉన్న పొందూరు ను వైసిపి వైపుకు మళ్లించి , వైసిపి పార్టీ పట్ల ప్రతీ ఒక్కరిలో రమేష్ కుమార్ విశ్వాసాన్ని నింపారు.అటువంటి అధ్యక్షుడిని నేడు మార్చే దిశగా సన్నాహాలు చేయడం పై వైసిపి పార్టీ అనుబంధ సంఘాలు , వైకాపా సర్పంచులు , ఎంపిటిసిలు,వివిధ హెూదాల్లో గల పలువురు నాయకులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. వైకాపా పార్టీ ఆవిర్భావం నాటి నుండి పార్టీని నమ్ముకుని,పార్టీ జెండా ను మోసిన వారికి కాకుండా ఇతర పార్టీల నుండి వలస వచ్చిన వారికి ఆధిపత్యం అప్పగించాలని చూడటంపై నాయకులు ,కార్యకర్తలు మదనపడుతున్నారు.

గతంలో తమ్మినేని బలపరిచిన అభ్యర్థులను మార్చే దిశగా ఎవరిని సంప్రదించకుండా నివేదికను పార్టీ అధిష్టానంకు పంపించడం జరిగిందని ,తూతూ మంత్రంగానే రహస్య సమావేశాలు ఏర్పాటు చేస్తున్నారని ఆరోపిస్తున్నారు. నియోజకవర్గంలో వైసిపి పార్టీ పుంజుకుంటున్న సమయంలో కొత్త మండల అద్యక్షుల మార్పు కూటమి నాయకులకు అవకాశం కల్పించే విధంగా ఉంటుందని అంటున్నారు. పొందూరు మండలం లో పూర్తి స్థాయి పట్టు ఉన్న మండల అధ్యక్షుని మార్పు పొందూరు లో వైసిపి పార్టీ మనుగడ కు ప్రమాదకరం గా మారనున్నదని నేతలు అవేదన వ్యక్తం చేస్తున్నారు. పార్టీ మనుగడ పోయే చర్యలు మానుకోవాలని కోరుతున్నారు.ఈ రహస్య సమావేశం పట్ల నాయకుల మధ్య సంతృప్తి నెలకొంటుందా లేక అసంతృప్తి నెలకొంటుందా అని ఆసక్తిగా ప్రజలు ఎదురు చూస్తున్నారు.

# శ్రీరామ్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ స్పోర్ట్స్ మీట్‌లో ఎమ్మెల్యే బోండా ఉమా

**విజయవాడ వెస్ట్ ప్రజా జ్యోతి రిపోర్టర్ చంద్రశేఖర్** గురువారం విజయవాడ సింగ్ నగర్ లోని మాకినేని బసవ పున్నయ్య స్టేడియం నందు శ్రీరామ్ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాల స్పోర్ట్స్ మీట్ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రభుత్వ విప్ సెంట్రల్ నియోజకవర్గ శాసనసభ్యులు బొండా ఉమామహేశ్వరరావు పాల్గొన్నారు ఈ సందర్భంగా బొండా ఉమా మాట్లాడుతూ శ్రీరాం స్కూల్ యాజమాన్యం మంచి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి 18 సంవత్సరాలుగా ఈ పరిసర ప్రాంతాల పిల్లలకు విద్యని అందిస్తూ మంచి పేరును సంపాదించుకుందని తెలిపారు పిల్లలకు చదువుతోపాటు క్రీడలు కూడా నేర్పిస్తూ, ఇదే తరహాలో మిగిలినటువంటి పాఠశాలలో కూడా ఇటువంటి స్పోర్ట్స్ మీట్ ను ఏర్పాటు చేసి పిల్లలకు మంచి అవగాహన తీసుకొని వచ్చి వారి భవిష్యత్తు ను తీర్చిదిద్దడం చాలా అవసరమని చెప్పారు ఈ కాలంలో పిల్లలకు ఒక్క చదివే కాకుండా క్రీడలలో కూడా నైపుణ్యం చాలా అవసరమని ప్రతిరోజు పిల్లలకు సాయంత్రం ఒక గంట సేపు క్రీడలు నేర్పించడం వల్ల పిల్లలకు వ్యాయామం గా ఉంటుందని అలాగే రేపు భవిష్యత్తులో కూడా మంచి స్థానాలకు వెళ్లడానికి కూడా అవకాశం ఉంటుందన్నారు ఈరోజు తెలుగుదేశం ప్రభుత్వం కూడా క్రీడలకు అత్యధికంగా ప్రాధాన్యతను ఇస్తుందని సూచించారు క్రీడాకారులకు ఎడ్యుకేషన్ రుణాలు అందించడం జాబ్ రిజర్వేషన్స్ భవిష్యత్తులో అమరావతిలో ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియం ను ఏర్పాటు చేసి జాతీయస్థాయి అంతర్జాతీయ స్థాయి ఏషియాలోనే నెంబర్ వన్ గా తీర్చిదిద్దుతామని చెప్పారు

గతంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు



హైదరాబాద్ గచ్చిబౌలిలో ఏషియన్ లెవెల్ కార్యక్రమాలు నిర్వహించడమే కాకుండా ఒక స్పోర్ట్స్ విలేజ్ గా గచ్చిబౌలి స్టేడియం ను నిర్మించి అద్భుతంగా తీర్చిదిద్దడం ఎంతోమంది క్రీడాకారులు అక్కడ నుండి విజేతలుగా నిలిచారని తెలిపారు అదేవిధంగా నూతన నవ్యాంధ్రప్రదేశ్ లో కూడా ఇటువంటి ఎన్నో మంచి మంచి కార్యక్రమాలు ఏర్పాటు చేస్తామని బొండా ఉమ తెలియజేశారు

ఈ కార్యక్రమంలో శ్రీరామ్ స్కూల్ ప్రధానోపాధ్యాయులు బోని సురేష్ కుమార్ బోని మాధురి మాజీ కార్పొరేటర్ పిరియా జగదాంబ దాసరి ఉదయశ్రీ, కంచి ధనశేఖర్ తదితరులు పాల్గొన్నారు

## రైతులకు కన్నీటి ధార...
## ఇసుక అక్రమ దారులకు కాసులు ధార.

వంశధార కాలువల ద్వారా నిలిచిన సాగునీరు సరఫరా ..
పిల్ల కాలువలు కప్పి ఇసుక అక్రమ రవాణా..
రైతులు ఫిర్యాదు..



**హిరమండలం ఫిబ్రవరి 6 ప్రజా జ్యోతి న్యూస్..** రైతు సంక్షేమమే ధ్యేయమని ప్రజాప్రతినిధులు ప్రచార ఆర్భాటాలు చేస్తూ ఊకదంపుడు ఉపన్యాసాలు తో ఊరేగితుండగా, క్షేత్ర స్థాయిలో రైతులు కన్నీటి ధార సంఘటనలు వెలుగులోకి వచ్చాయి. ఇందుకు వంశధార ఆయుకట్టు భూముల రైతులు ఆక్రందనలు అద్దం పడుతున్నాయి. వంశధార ఎడుమ ప్రధాన కాలువకు అనుసంధానం ఉన్న పిల్ల కాలువలు ఇసుక అక్రమార్కులకు వరం గా మారింది. కాలువ కప్పి పైపులు వేసి వంశధార నదీ లో తవ్వకాలు చేసి యధేచ్ఛగా రాత్రి పగలు ఇసుక రవాణా చేస్తున్నారు. పోలీస్, రెవెన్యూ, వంశధార శాఖల అధికారులు తమకు పట్టని విధంగా వ్యవహరించడం అక్రమ ఇసుక రవాణా అదుపు లేకుండా పోయింది. పంటలకు సాగు నీరు అందక ఆర్థికంగా నష్టపోతున్నామని రైతులు ఆవేదన చెందుతున్నారు. అక్రమార్కులు ఇసుక అక్రమ రవాణా చేస్తూ రెండు చేతుల ఆర్జిస్తున్నారు. దీంతో మహాలక్ష్మి పురం గ్రామ పంచాయతీ పరిధిలోని పింద్రువాడ, మహాలక్ష్మి పురం, నీలాదేవి పురం గ్రామాల్లో పరిది లో వందలాది ఎకరాలకు 4 ఆర్ పిల్ల కాలువ ద్వారా సాగు నీరు అందక పంటలు ఎండిపోవడం తో రైతులు వంశధార, తహసీల్దారు కు ఫిర్యాదు చేశారు. కాలువలో అడ్డంగా కప్పి వేసిన పైపులు తొలిగించి, అక్రమ మార్కుల పై చర్యలు తీసుకొని పంట భూములకు సాగు నీరు సరఫరా చేయాలని రైతులు కోరుతున్నారు.

## కిడ్నీ లివర్ వ్యాధితో బాధపడుతున్న బాలికకు ఆర్థిక సహాయం అందించిన నగర డోన్ వీరేష్



గుంటకల్లు టౌన్ ప్రజా జ్యోతి ప్రతినిధి (ఆనందరాజు): పట్టణంలోని బెంచ్ కొట్టాల నందు నివాసం ఉంటున్న కే మల్లికార్జున, కే గంగమ్మ కూతురు రైల్వే హైస్కూల్లో ఏడవ తరగతి చదువుతున్న కె అశ్విత అనే బాలిక గత కొద్ది రోజులుగా కిడ్నీ లివర్ ఇన్ఫెక్షన్ తో వైద్యం చేయించుకుంటున్న బాలికకు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం ఆదేశాల మేరకు మరియు గుంటకల్లు ఇంచార్జ్ గుమ్మనూరు నారాయణ స్వామి, గుమ్మనూరు శ్రీనివాసులు ఆదేశాల మేరకు 33 వ వార్డు ఇంచార్జ్ అయినటువంటి నగర డోన్ వీరేష్ గురువారం బాలిక ఇంటికి వెళ్లి వారి తల్లి దండ్రులకు 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందించడం జరిగింది. వారికి పార్టీ తరపున అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా ఇవ్వడం జరిగినది.ఈ కార్యక్రమంలో లాజర్,రాజేష్,మర్రి సామి, రమేష్, రాజా,సాయి కుశాల్, శ్రీకాంత్ తదితరులు పాల్గొనడం జరిగినది.

## అనారోగ్యంతో బాధపడుతున్న వ్యక్తికి ఎమ్మెల్యే ఆదేశాల మేరకు ఆర్థిక సహాయం అందించిన నగర డోన్ వీరేష్



**గుంతకల్లు టౌన్ ప్రజా జ్యోతి ప్రతినిధి (ఆనందరాజు):** పట్టణంలోని 33 వ వార్డు లోని బెంచ్ కొట్టాలే కాలనీలో నిరుపేద కుటుంబానికి చెందిన పెయింటర్ అనిల్ (గిడ్డ) గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న విషయాన్ని తెలుసుకున్న 33 వా వార్డు టిడిపి ఇన్చార్జి నగర డోన్ వీరేష్ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, ఎమ్మెల్యే సోదరులు గుంతకల్లు టిడిపి ఇన్చార్జి గుమ్మనూరు నారాయణస్వామి, గుమ్మనూరు శ్రీనివాసులు ఆదేశాల మేరకు నగర డోన్ వీరేష్ గురువారం అనిల్ ఇంటికి వెళ్లి వైద్య ఖర్చుల కోసం 5000 రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించి, ఆరోగ్యం త్వరగా కోలుకోవాల ని ప్రార్థించడం జరిగింది. ఈ కార్యక్రమంలో లాజర్,రాజేష్, రమేష్, మర్రి స్వామి,రాజా, సాయి కుశాల్,శ్రీకాంత్ పాల్గొన్నారు.

# మారుమూల గిరిజన ప్రాంతాల్లో థర్మల్ ప్లాంట్ ఏర్పాటు చేయటం సరికాదు

**థర్మల్ ప్లాంట్ ప్రాజెక్ట్ నిర్మించాలనే ప్రభుత్వ నిర్ణయంపై గిరిజనుల ఆందోళన చెందుతున్నారు**

**కూటమి ప్రభుత్వం పునరాలోచన చేయాలని తమ్మినేని సీతారాం డిమాండ్**



**ఆముదాలవలస, ఫిబ్రవరి 6 :** శ్రీకాకుళం జిల్లా బూర్జ, సరుబుజ్జిలి మండలాల్లో గిరిజన గ్రామాల సమీపంలో 1600 ఎకరాల విస్తీర్ణంలో ఏపీ జెన్కో విద్యుత్ సంస్థ ఆధ్వర్యంలో థర్మల్ విద్యుత్ కేంద్రం నిర్మించేందుకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై గిరిజనులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారని మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం అన్నారు. ప్రాజెక్ట్ వల్ల తమ జీవనాధారం కోల్పోతామన్న భయంతో, గిరిజన సంఘాలు ఉద్యమానికి సిద్ధమవుతున్నాయన్నారు. దర్మల్ ప్లాంట్ ఏర్పాటుకు ప్రభుత్వం దూకుడుగా వెళ్లడంతో,మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాంను,ప్రతిపాదిత ప్రాంతంలో గల గిరిజన సంఘాల నేతలు ఆశ్రయించారు. ఈ మేరకు గురువారం తన స్వగృహంలో మీడియా సమావేశం నిర్వహించారు. ప్రాజెక్ట్‌పై పునరాలోచన చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రాజెక్ట్ వల్ల గిరిజనులు భూములు కోల్పోయి రోడ్డున పడే పరిస్థితి ఏర్పడుతుందన్నారు. వారి జీవనోపాధిని కాపాడటం ప్రభుత్వ బాధ్యత అని అన్నారు. ప్రజాభిప్రాయానికి విరుద్ధంగా ప్రభుత్వం తన నిర్ణయాన్ని కొనసాగిస్తే,ప్రజా పోరాటాలు తప్పవని తమ్మినేని హెచ్చరించారు. గిరిజన గ్రామాల్లో ప్రతిపాదిత 1600 ఎకరాల్లో పోడు వ్యవసాయం చేసే 23 గ్రామాల ప్రజలు తీవ్ర అనిశ్చితిలో ఉన్నారని అన్నారు. థర్మల్ ప్లాంట్ వల్ల స్థానిక నీటి వనరులు దెబ్బతినే అవకాశం కూడా ఉందని వ్యాఖ్యానించారు. నాగావళి, వంశధార నదుల నీటిని ప్లాంట్ కోసం మళ్లిస్తే,జిల్లాలోని రైతులు తీవ్రంగా నష్టపోతారని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వం తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకోకపోతే, అన్ని ప్రజా సంఘాలు, విపక్షాలను కలుపుకుని ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని తమ్మినేని హెచ్చరించారు. "రైతుల పట్ల,గిరిజనుల పట్ల ప్రభుత్వం కనీస అనురాగం చూపాలన్నారు అభివృద్ధి పేరుతో వేలాది మంది పేద ప్రజల జీవితాలను అంధకారంలోకి నెట్టివేయొద్దని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు తమ్మినేని చిరంజీవి నాగ్ రాష్ట్ర కార్యదర్శి కే వి జీ సత్యనారాయణ సరుబుజ్జిలి జడ్పిటిసి సుర వరపు నాగేశ్వరరావు జిల్లా ఉపాధ్యక్షులు కింజరాపు సురేష్ డి సీ సీ బీ మాజీ డైరెక్టర్ బొడ్డేపల్లి నారాయణరావు పేడాడ చిరంజీవి రావాడ రవి సురవరపు సింహాచలం తదితర వైఎస్ఆర్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# మొదటి ప్రాధాన్యం ఓటు పేరా బత్తుల రాజశేఖర్‌కు వెయ్యాలి



**పోడూరు, ఫిబ్రవరి 6,ప్రజాజ్యోతి న్యూస్.** ఈ నెల 27వ తేదీన జరిగే ఉభయగోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ కూటమి అభ్యర్థి పేరా బత్తుల రాజశేఖర్ విజయానికి కృషి చేయాలని జనసేన, టిడిపి బిజెపి నాయకులకు దిశా నిర్దేశం చేశారు. పశ్చిమగోదావరి జిల్లా పోడూరు మండలం కొమ్ముచిక్కాల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జనసేన టిడిపి బిజెపి పెనుమంట్ర మండల అధ్యక్షులు, క్లస్టర్ ఇంచార్జ్ లు ముఖ్య నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పితాని సత్యనారాయణ మాట్లాడుతూ ప్రతి 30 మంది పట్టభద్రుల ఓటర్లు లకు ఒక కార్యకర్తను నిర్మించి ప్రతి ఒక్కరూ ఓటు హక్కువినియోగించుకునేలా అవగాహనకల్పించాలని కోరారు. మొదటి ప్రాధాన్యత ఓటు పేరా బత్తుల రాజశేఖర్ కు వేసేలా పట్టభద్రులను చైతన్యవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆచంట నియోజకవర్గం టిడిపి పరిశీలకులు రుద్రరాజు వెంకటరామరాజు, ఆచంట నియోజకవర్గం ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులు యార్ర వేణుగోపాల్ రాయుడు, జనసేన మండల అధ్యక్షులు కోయ వెంకట్ కార్తీక్, బిజెపి మండల అధ్యక్షులు రవి, క్లస్టర్ ఇంచార్జ్ లు కర్రీ అచ్యుత్రామిరెడ్డి, చింతపల్లి రామకృష్ణ, వెలగల బుల్లి రామిరెడ్డి, గంట వాసు, కడలి ఏడుకొండలు, సాన బోయిన గోపాలకృష్ణ, కండిబోయిన శ్రీనివాస్, చిర్ల బాలాజీ రెడ్డి, కోనాల శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల అవగాహన సదస్సులు : ఎమ్మెల్యే సత్యప్రభ



**అన్నవరం ప్రజా జ్యోతి రిపోర్టర్ బి ఎస్ వి ప్రసాద్** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గము శంఖ వరం మండలం కత్తిపూడి గ్రామంలో వర్తక సంఘం వారి కళ్యాణ మండపంలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ అవగాహన సదస్సులో శాసనసభ్యురాలు వరపుల సత్యప్రభ రాజాతో పాటు ఎన్డీఏ కూటమి శ్రేణులు కూడా పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఉభయ గోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా కూటమి పార్టీల నుండి పోటీ చేయుచున్న పేరాబత్తుల రాజశేఖరం కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే సత్యప్రభ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటర్లను కోరారు గత ఐదేళ్లలో వైఎస్ఆర్సిపి ప్రభుత్వం రాష్ట్రంలో విధ్వంసాలు సృష్టించిందని విద్వేషాలతోనే రాష్ట్రంలో పాలన కొనసాగించి రాష్ట్రాన్ని పూర్తిగా అధోగతి పాలు చేసిందన్నారు ఆర్థికంగా అభివృద్ధి పరంగా ఎంతో వెనుకబాటుపడిన రాష్ట్రాన్ని చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం గాడిన పెడుతున్నది అని అన్నారు పోలవరం రాజధాని అమరావతి రైల్వే జోన్, విశాఖ ఉక్కు వంటి అనేక అంశాలలో చంద్రబాబు నాయుడు కేంద్రం నుండి పెద్ద ఎత్తున నిధులు రాబడుతూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకెళ్తున్నారు అన్నారు చంద్రబాబు లాంటి దూర దృష్టి గల నాయకులు పవన్ కళ్యాణ్ వంటి నిబద్ధతగల నాయకులు మోడీ లాంటి దేశభక్తి గల నాయకులు కలిసి రాష్ట్ర అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తున్నారు గత ఐదేళ్లు కాలంలో వైఎస్ఆర్సిపి పాలనలో రాష్ట్రంలో ఎక్కడ చూసినా ఏ రోడ్డు చూసినా గుంటలు గోతులు కనిపించేవని అన్నారు ఎన్డీఏ కూటమి అధికారములోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో రోడ్లకు పునర్ వైభవం వచ్చిందని అన్నారు గత ఐదేళ్ల కాలంలో సాగునీటి ప్రాజెక్టులు పూర్తి నిర్లక్ష్యం నకు గురయ్యాయని, చంద్రబాబు పాలనలో నదుల అనుసంధానంతో మళ్ళీ ప్రాజెక్టుల నిర్మాణం వేగవంతం అయిందని అన్నారు ప్రతి ఏడాది జాబు క్యాలెండర్ విడుదల చేస్తానన్న జగన్ గత ఐదేళ్లలో ఒక్కసారి కూడా జాబ్ క్యాలెండర్ విడుదల చేయలేకపోయారని ఎమ్మెల్యే సత్య ప్రభ జగనా ని విమర్శించారు కూటమి ప్రభుత్వం అధికారము లోకీ రాగానే డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చి నిరుద్యోగ యువకులకు అండగా నిలిచిందన్నారు నిరుద్యోగ యువతకు 20 లక్షల ఉద్యోగాలు సృష్టించాలి అనే లక్ష్యంలో భాగంగా దావోస్ వేదికగా రాష్ట్రానికి అనేక కంపెనీలను ఆహ్వానించిన ఘనత చంద్రబాబుదని ఎమ్మెల్యే సత్య ప్రభ అన్నారు జగన్ గత ఐదేళ్లలో బటన్ నొక్కడం తప్పించి చేసినది ఏమీ లేదని అంతకంటే మెరుగైన సంక్షేమం రాష్ట్రంలో త్వరలోనే కూటమి ప్రభుత్వం అమలు చేయడం జరుగుతుందని ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలతో పాటు అభివృద్ధి పలాలు కూడా అందించాలనే లక్ష్యంతో ఎన్డీఏ కూటమి ముందుకు వెళు తుందని ఎమ్మెల్యే సత్య ప్రభ అన్నారు పారిశ్రామిక అభివృద్ధి సాంకేతిక ప్రగతి వైద్యం విద్యా వ్యవసాయ రంగాలకు కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతిస్తుందని అన్నారు కూటమి పార్టీల ఉమ్మడి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరము అత్యంత సామాన్యుడని ప్రజా సంక్షేమం కోసం నిరంతరం శ్రమించే వ్యక్తి సేవ భావం గల వ్యక్తి అని అలాంటి వారిని శాసనమండలికి పంపించడం ద్వారా ఒక సేవకున్ని ఎన్నుకున్న వారు అవుతారని ఎమ్మెల్యే తెలియజేశారు కార్యక్రమంలో నియోజకవర్గ ప్రత్యేక పరిశీలకులు గొంప కృష్ణ,ఎన్డీఏ కూటమి శ్రేణులు,మరియు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# ఈ ట్రాఫిక్ కష్టాలు తీర్చండి బాబయ్య



**కాకినాడ జిల్లా ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్ :** కాకినాడ రూరల్ తిమ్మాపురం గ్రామం అచ్చంపేట జంక్షన్ లో తీవ్ర ట్రాఫిక్ సమస్యలు పెరుగుతున్న ట్రాఫిక్ తో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు ట్రాఫిక్ ను నియంత్రించేందుకు పోలీసులు తమ వంతు ప్రయత్నం చేస్తున్నప్పటికీ రోడ్డుకి ఇరువైపులా ఫ్లెక్సీలు ఆర్చ్ లు పెట్టటం వలన ట్రాఫిక్ కు అంతరాయం కలిగి ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు వాస్తవానికి రోడ్డుపై ఫ్లెక్సీలు కట్టాలన్నా రోడ్డు మధ్యలో ఆర్చ్ ఏర్పాటు చేయాలన్నా స్థానిక సంస్థలు అనుమతి ఇవ్వాల్సి ఉంటుంది అయితే అనుమతులు లేకుండా వెలుస్తున్న ఫ్లెక్సీలు ట్రాఫిక్ అంతరాయాలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. కాకినాడ రూరల్ మండలం అచ్చంపేట జంక్షన్ వద్ద నిబంధనలకు విరుద్ధంగా ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడంతో ప్రజలు ఇక్కట్ల పాలవుతున్నారు వాటిని తొలగించాల్సిన అధికారులు కొన్ని ఒత్తిళ్ళకు లోనవడంతో ప్రజలు కష్టాలకు గురవుతున్నారు విశాఖపట్నం వెళ్లే బస్సులు, ఎడిబి రోడ్ నుంచి వచ్చే భారీ వాహనాలు అదే కాకుండా వేలాది ద్విచక్ర వాహనాల రద్దీ ఆ జంక్షన్ గుండా వెళ్తుంటుంది. ఇప్పటికైనా అధికారులు ట్రాఫిక్ సమస్యను పరిష్కరించాలని ప్రజలు కోరుకుంటున్నారు

## గుత్తి ఇంచార్జ్ గుమ్మనూరు నారాయణ చేతుల మీదుగా మొక్కలు పంపిని చేయటం



**ఫిబ్రవరి 6 ప్రజా జ్యోతి రిపోర్టర్ గుత్తి కృష్ణ** ప్రజలకు,పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత. కాలుష్యం పెరుగుతున్న ఈ తరుణంలో పచ్చదనాన్ని పెంచడం ఎంతో అవసరం ఈ లక్ష్యంతో హాండ్స్ సంస్థ వారు సెట్రీస్ సంస్థ వారు కలిసి మొక్కలు ఉచితంగ పంపిని చేస్తున్నారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గుంతకల్ నియోజకవర్గం శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం ఆదేశాల మేరకు సోదరుడు గుత్తి మండలం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ గుమ్మనూరు నారాయణ పాల్గొని అనంతరం గుమ్మనూరు నారాయణ చేతుల మీదుగా మొక్కలు పంపిని చేయటం జరిగింది ఈ కార్యక్రమం లో బాగంగా ఇప్పటి వరకు సెట్రీస్ సంస్థా వారు హాండ్స్ సంస్థ వారితో కలిసి 5 లక్షల మామిడి చీనీ నిమ్మ నేరేడు ఎర్ర చందనం మహాగని మరియు కొబ్బరి మొక్కలు నటించడం జరిగింది. ఈ కార్యక్రమంలో హాండ్స్ సీఈఓ నారాయణ స్వామి సెట్రీస్ ప్రోగ్రామ్ మేనేజర్ పీరావలి మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు బిజెపి కార్యకర్తలు జనసేన సైనికులు పాల్గొన్నారు... ఇట్లు గుత్తి రిపోర్టర్ రామరాజు పల్లి కృష్ణ ఆచారి

## వైసిపి యువజన విభాగం ఉత్తరాంధ్ర జోనల్ ఇంచార్జిగా స్వరూప్

**అభినందనలు తెలిపిన వైకాపా రాష్ట్ర కార్యదర్శి కిల్లి సత్యన్నారాయణ ,మండల పార్టీ అధ్యక్షులు పప్పల రమేష్ కుమార్**



**శ్రీకాకుళం ,ఫిబ్రవరి 6 :** వైసిపి యువజన విభాగం ఉత్తరాంధ్ర జోనల్ ఇంచార్జిగా మెంటాడ స్వరూప్ ను నియమిస్తూ పార్టీ అధిష్ఠానం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు శ్రీకాకుళం లో స్వరూప్ ఛాంబర్ వద్ద గురువారం నాడు వైకాపా రాష్ట్ర కార్యదర్శి కిల్లి వెంకట సత్యన్నారాయణ,పొందూరు మండల పార్టీ అధ్యక్షులు పప్పల రమేష్ కుమార్ ఆయనను మర్యాద పూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందజేసి ,శాలువా తో ఘనంగా సత్కరించారు. మరిన్ని ఉన్నత పదవులను అధిరోహించాలని వారు ఆకాంక్షించారు. వైఎస్సార్సీపీ పార్టీ బలోపేతమే ధ్యేయంగా కృషి చేయాలన్నారు.

## పి.ఎస్.యు.సి చైర్మెన్ గా ఎమ్మెల్యే కూన రవికుమార్

**శుభాకాంక్షలు తెలుపుతూ శాలువాతో సత్కరించిన జిల్లా తెలుగు యువత ప్రధాన కార్యదర్శి బలగ శంకర భాస్కర రావు**



**పొందూరు, ఫిబ్రవరి 6 :** ఆమదాలవలస నియోజకవర్గం శాసన సభ్యులు కూన రవికుమార్ ను పబ్లిక్ సెక్టార్ అండర్ టేకింగ్ కమిటీ ( పి.ఎస్.యు.సి ) చైర్మెన్ గా నియమిస్తూ కూటమి ప్రభుత్వం ఇటీవల ఉత్తర్వులు జారీ చేసింది.గురువారం నాడు పొందూరుమండల కేంద్రం లో పలు అభివృద్ధి పనుల పరిశీలనకై ఎమ్మెల్యే కూన రవికుమార్ పర్యటించారు. ఈ సందర్భంగా టిడిపి జిల్లా తెలుగు యువత ప్రధాన కార్యదర్శి బలగ శంకర భాస్కర రావు, కొంచాడ గొల్లయ్య ,రాపాక గ్రామ యువతరం తో కలిసి పార్టీ కార్యాలయంలో రవికుమార్ ను శాలువా తో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజా శ్రేయస్సు కై భవిష్యత్ లో మరెన్నో ఉన్నత పదవులను అధిరోహించాలని ఆకాక్షించారు.

## ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన



**పొందూరు , ఫిబ్రవరి 6 :** పొందూరు మండల కేంద్రంలో అగ్రహారం వీధిలో ఉన్న శ్రీ సత్యసాయి సేవా మందిరంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. శంకర్ ఫౌండేషన్ విశాఖపట్నం వారిచే ఈ కంటి శిబిరాన్ని నిర్వహించారు. పట్టణ ప్రజలతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలు తరలివచ్చి ఉచితంగా కంటి పరీక్షలు చేయించుకున్నారు. డాక్టర్ సమృద్ధి ,డాక్టర్ రామచంద్ర రావు వైద్య పరీక్షలు నిర్వహించి పలు సూచనలు అందజేశారు. ఈ శిబిరంలో 83 మంది కంటి పరీక్షలు చేయించుకోగా 28 మందిని కంటి ఆపరేషన్ కొరకు విశాఖపట్నం తరలించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ మేనేజర్ ఎన్ అప్పల రాజు , జూనియర్ మేనేజర్ ఎం సాయికుమార్ , జిల్లా ఐ.టి కో ఆర్డినేటర్ మండ సాయి ప్రశాంత్ , సత్యసాయి సేవా సమితి కన్వీనర్ దున్నా రాధాకృష్ణ , సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజనంలో నాణ్యత పాటించాలి..





**పాతపట్నం ఫిబ్రవరి 06 ప్రజా జ్యోతి న్యూస్.** ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజన పథకం పంపిణీలో ప్రభుత్వ మెనూ పాటించి నాణ్యమైన ఆహారం అందించాలని జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ ఆదేశించారు. స్థానిక మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ మేరకు రికార్డులను, హాజరు పట్టికను పరిశీలించి పలు సూచనలు చేశారు. అలాగే మధ్యాహ్న భోజన మెనూ పరిశీలించి మధ్యాహ్న భోజన పథకం నిర్వాహకులు వంట వండే పరిసర ప్రాంతాలలో పరిశుభ్రంగా ఉంచుకోవాలని పాత్రలను ప్రతిరోజు శుభ్రపరుచుకుని జాగ్రత్త పరచాలని తెలిపారు. ప్రభుత్వ మెనూ ప్రకారం రుచికరమైన ఆహారాన్ని విద్యార్థిని విద్యార్థులు అందించాలని తెలిపారు. ముఖ్యంగా కూరగాయలు తాజాగా లేకపోవడంతో సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ మరోసారి ఇలా జరగకూడదని హెచ్చరించారు. అనంతరం విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. ముందుగా గిరిజన రేషన్ డిపో దుకాణాన్ని పరిశీలించి అసంతృప్తితో ఆయనపై మండిపడి సాకేత్ నోటీస్ ఇచ్చారు. స్టాకు ఎప్పటికప్పుడు సరిచూసుకోవాలని హెచ్చరించారు. అలాగే ప్రరాజుపాలెం లో జరుగుతున్న ఉద్దానం ప్రాజెక్టు 2 పనులను పరిశీలించి త్వరతగతిన పనులు పూర్తి చేసి త్రాగునీరు అందించేందుకు కృషి చేయాలి అన్నారు. ఆయనతోపాటు తహసీల్దార్ కిరణ్ కుమార్, ఎంపీడీవో చంద్రకుమారి, ఆర్ఐలు, అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ

**బాపట్ల జిల్లా ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్** పాత నేరస్తుల కదలికలపై నిఘా ఉంచాలని జిల్లా ఎస్పీ తుషార్ డూడి పోలీసు అధికారులను ఆదేశించారు జిల్లా ఎస్పీ గురువారం కర్లపాలెం పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు స్టేషన్ పరిసరాలను పరిశీలించి క్రైమ్ రికార్డ్ లను తనిఖీ చేశారు స్టేషన్ పరిధిలో ఎక్కువగా జరిగే నేరాల గురించి ఆరాతీశారు విచారణ దశలో వున్న కేసుల దర్యాప్తు పరిశీలించారు పోలీస్ సిబ్బందితో వ్యక్తిగతంగా ప్రతి ఒక్కరితో మాట్లాడి వారు నిర్వహిస్తున్న విధులు శాఖపరంగా ఉన్న సమస్యలను గురించి అడిగి తెలుసుకున్నారు విచారణ దశలో ఉన్న కేసులను వేగవంతంగా దర్యాప్తు చేసి కేసుల పెండెన్సీని తగ్గించాలని ఎస్పీ సూచించారు కేసుల పురోగతిని ఎప్పటికప్పుడు సిసిటిఎన్ఎస్ లో అప్లోడ్ చేయాలని ఎస్పీ తెలిపారు స్టేషన్ పరిధిలో ఉన్న పాత నేరస్తుల కదలికలపై నిఘా ఉంచాలని సూచించారు కర్లపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలో 216వ జాతీయ రహదారి వెళుతున్నందున రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువగా వుండే అవకాశం ఉందన్నారు రోడ్డు ప్రమాదాలను నియంత్రించేందుకు హైవే అధికారులను కోఆర్డినేట్ చేసుకొని గతంలో రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకున్న, రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకోవడానికి అవకాశం ఉన్న ప్రదేశాలలో బ్లింకింగ్ లైట్లు రేడియం స్టిక్కర్లు అతికించిన డ్రమ్ములను జిగ్ జాగ్ లో ఏర్పాటు చేయాలని చెప్పారు రోడ్డు ప్రమాదాలలో ఎక్కువగా ద్విచక్ర వాహనాలపై ప్రయాణించేవారు మృత్యువాత పడుతున్నారని చెప్పారు దీనికి ప్రధాన కారణం ద్విచక్ర వాహనాల పై ప్రయాణించే వారు హెల్మెట్ ధరించకపోవడమేనని తెలిపారు కనుక ద్విచక్ర వాహనాలపై ప్రయాణించే వారికి హెల్మెట్ యొక్క ప్రాధాన్యత అర్థమయ్యే రీతిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ప్రజలలో చైతన్యం తీసుకురావాలని అధికారులను ఆదేశించారు నేరాలు



ఛేదించడంలో నియంత్రించడంలో సీసీ కెమెరాలు పాత్ర కీలకమన్నారు పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రతి ఒక్క గ్రామంలో కూడళ్లలో ఇతర ముఖ్యమైన ప్రదేశాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు ప్రజలకు సీసీ కెమెరాల ప్రాముఖ్యతను వివరించి స్వతహాగా వారే సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునే విధంగా చైతన్యం తీసుకురావాలని పోలీస్ అధికారులకు సూచించారు దొంగతనాలు ఇతర ప్రాపర్టీ నేరాలను నియంత్రించడానికి గస్తీని ముమ్మరం చేయాలని ఆదేశించారు అసాంఘిక కార్యకలాపాలను కట్టడి చేయడానికి నిర్మానుష్య ప్రాంతాలలో ముఖ్యమైన ప్రదేశాలలో పెట్రోలింగ్ ముమ్మరంగా నిర్వహించాలన్నారు ఈ కార్యక్రమంలో ట్రైనీ డిఎస్పీ అభిషేక్ బాపట్ల రూరల్ సర్కిల్ సిఐ హరికృష్ణ కర్లపాలెం ఎస్ ఐ రవీంద్ర ఇతర పోలీస్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు

# ప్రతి గ్రామంలో ఒక మోడల్ ప్రైమరీ స్కూల్ ..

**జిల్లా కలెక్టర్ ప్రశాంతి..**

**ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచాలి**

**రాజమహేంద్రవరం, ఫిబ్రవరి 6 (ప్రజా జ్యోతి ప్రతినిధి)** ప్రభుత్వ పాఠశాలల్లో డ్రాప్ అవుట్ లేకుండా హేతుబద్ధతతో కూడిన విధానంలో ప్రతి గ్రామంలో మోడల్ ప్రైమరీ స్కూల్ ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ పీ ప్రశాంతి స్పష్టం చేశారు.గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఉదయం కొవ్వూరు డివిజన్, మధ్యాహ్నం రాజమండ్రి విద్యా శాఖ సమీక్షలో భాగంగా మండల పాఠశాల విద్యా అధికారులు, మండల ప్రత్యేక అధికారులు, మండల అభివృద్ధి అధికారులతో కలెక్టర్ సమావేశం అయ్యారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో డ్రాప్ అవుట్ లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇందుకు సంబంధించి విద్య కోసం ఏకీకృత జిల్లా సమాచార వ్యవస్థ డేటా, ఫిజికల్ వెరిఫికేషన్ డేటా ఆధారంగా విద్యార్థి వారీగా డేటా ను అనాలసిస్ చెయ్యాలన్నారు. ఏ ఒక్క విద్యార్థి డ్రాప్ అవుట్ కాకుండా చర్యలు తీసుకోవడం లో గ్రామ స్థాయిలో అంగన్వాడీ కేంద్రాలతో ఫౌండేషన్ స్కూల్స్ అనుసంధానం చేయడం వల్ల అప్ గ్రేడ్ చేయడం, తద్వారా అదనపు బోధన సిబ్బంది అందుబాటులోకి రావడం సాధ్యం అవుతుందని అన్నారు. ప్రతి గ్రామంలో ఒక మోడల్ ప్రైమరీ పబ్లిక్ స్కూల్ ప్రతిపాదన అమలు చేయాలని, ఇందుకు



సంబంధించి క్షేత్ర స్థాయిలో విద్యార్థులు సంఖ్య ఆధారంగా చొరవ తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి ఎం వి ఈ వో పాఠశాల సందర్శన చెయ్యాలని, ఎంపీడీవో , మండల ప్రత్యేక అధికారులు కూడా డ్రాప్ అవుట్ అయిన విద్యార్థుల ఇండ్లకు వెళ్లి అవగాహన కల్పించి, స్కూల్ కు వచ్చేలా చూడాలని ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా పాఠశాల విద్యా అధికారి కే. వాసుదేవ రావు, ఎస్ ఎస్ ఏ పిడి ఎస్ సుభాషిణి, ఉదయం కొవ్వూరు, మధ్యాహ్నం రాజమండ్రి డివిజన్ కు చెందిన మండల స్పెషల్ ఆఫీసర్ లు, మండల పాఠశాల విద్యా అధికారులు, ఎంపీడీవో లు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ కూటమి అభ్యర్థి ఆలపాటి నీ గెలిపించే దిశగా ఇంటింటికి - ఎమ్మెల్యే వేగేశన



**బాపట్ల జిల్లా ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్** ఉమ్మడి గుంటూరు మరియు కృష్ణ జిల్లాల ఎమ్మెల్సీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో గురువారం బాపట్ల నియోజకవర్గంలోని బాపట్ల పట్టణంలో బాపట్ల మండలం నందిరాజుతోట గ్రామంలో ఇంటింటికీ వెళ్లి కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ని భారీ మెజారిటీతో గెలిపించాలని బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు కోరారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులు రూపానందరెడ్డి బాపట్ల నియోజకవర్గ పరిశీలకులు బొంతు శివసాంబిరెడ్డి బాపట్ల మండలం అధ్యక్షులు ముక్కామల సాంబశివరావు నందిరాజు తోట గ్రామ పార్టీ అధ్యక్షులు కందుల బాల కోటేశ్వరరావు మారీదు వెంకటేశ్వర్లు సబ్బినేని కిషోర్ మరియు తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలకు తదితరులు పాల్గొన్నారు

## బాల్య వివాహాలపై అవగాహన కలిగి ఉండాలి.



**పోడూరు /ఆచంట.ఫిబ్రవరి 6,ప్రజాజ్యోతి న్యూస్.** బాల్య వివాహాలపై యువతీ యువకులకు అవగాహన కలిగి ఉండాలని పెనుమంట్ర సిడిపిఓ ఏ కృష్ణకుమారి అన్నారు. కొడమంచిలి చిన్న పేట గ్రామంలో గురువారం గర్భవతుల నమోదు కార్యక్రమం, బేటి బచావో బేటి పడావో కార్యక్రమాలునిర్వహించారు. బాలికలు వివాహాలు పట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు. బాలి వివాహాల నిర్మూలనకు తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలనిసూచించారు.గర్భవతులు బాలింతలు పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా ఏదైనా శక్తి లభిస్తుందన్నారు. ముఖ్యంగా ఆకుకూరలు లతో సమతుల్యమైన ఆహారం తీసుకోవడం ద్వారా రక్తహీనతకు గురికాకుండా ఉంటారని ఆమె సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులు సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ సూర్య కుమారి,ప్రధానోపాధ్యాయులు రామకృష్ణ, అంగన్వాడి కార్యకర్తలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## గుండె పోటు బాధితులకు అందుబాటులో ఇంజక్షన్



**కాకినాడ జిల్లా ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్** గుండెపోటు బాధితులకు జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో అత్యవసర వైద్యం అందుబాటులో ఉందని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ తెలిపారు గుండెపోటు లక్షణాలపై ప్రజలకు అవగాహన కల్పించే లక్ష్యంతో రూపొందించిన గోడపత్రికను గురువారం కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ షణ్మోహన్ జిల్లా వైద్యశాల సమన్వయకర్త (డీసీఎచ్ఎస్) డా ఎన్. స్వప్నతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తుని ఏరియా ఆసుపత్రి తో పాటు జిల్లాలో ఉన్న తొమ్మిది సామాజిక ఆరోగ్య కేంద్రాల్లో గుండెపోటు బాధితులకు అందించే ఇంజక్షన్ అందుబాటులో ఉందన్నారు. గుండె నొప్పి గురైన వారికి హబ్ అండ్ స్ట్రోక్ విధానంలో రూ.40 వేల ఖరీదైన ఇంజక్షన్ ను ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచితంగా అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. జిల్లాలో ఇప్పటివరకు గుండె నొప్పికి గురైన 82 మందికి ఈ ఇంజక్షన్ అందించామని జిల్లా కలెక్టర్ తెలిపారు. గుండె నొప్పికి గురయ్యే వారు తొలి గంట సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అందించాల్సిన వైద్య సేవలపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంపొందించుకోవాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ ఈ సందర్భంగా కోరారు

## నలుగురు అంతర్రాష్ట్ర దొంగలు అరెస్ట్..

**వెండి బంగారు వస్తువులు స్వాధీనం..**

**కేసు దర్యాప్తు చేసిన అధికారులను అభినందించిన జిల్లా ఎస్పీ ప్రతాప్ శివ కిషోర్..**



**ఏలూరు, ఫిబ్రవరి 6 (ప్రజా జ్యోతి ప్రతినిధి)** ఏలూరు ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్ పరిధి లో లోకేశ్వరి జ్యువెలర్స్ షాప్ లో జరిగిన దొంగతనం సంబంధించి నలుగురు అంతరాష్ట్ర దొంగలను పోలీసులు అరెస్టు చేశారు. వీరి వద్ద నుంచి బంగారు, వెండి నగదు స్వాధీనం చేసుకున్నారు. దీనికి సంబంధించిన వివరాలు ఏలూరు జిల్లా ఎస్పీ కే ప్రతాప్ శివ కిషోర్ గురువారం మీడియా సమావేశంలో వివరించారు. వీరు రాత్రిపూట నగల దుకాణాల్లో గోడకు కన్నాలు వేసి దొంగతనాలకు పాల్పడుతున్నట్లు వివరించారు.ఈ ఏడాది జనవరి నెలలో ఏలూరు ఒకటవ పోలీసు స్టేషన్ పరిధిలో అర్ధరాత్రి మెయిన్ బజార్ లోని లోకేశ్వరి జువేలర్స్ వెనకనుండి గోడకు కన్నం వేసి బంగారు, వెండి వస్తువుల చోరీ నేరం జరిగిన నేపథ్యంలో జిల్లా ఎస్పి ఏలూరు ఎస్ డి పి ఓ డి.శ్రవణ్ కుమార్ ఆధ్వర్యం లో ప్రత్యేక టీమ్ లను ఏర్పాటు చేశారు. దర్యాప్తులో భాగంగా గురువారం ఏలూరు పట్టణం, చింతలపూడి రోడ్డు ప్రక్కనగల, లేఔట్ లో అనుమానాస్పదంగా ఉన్న నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని విచారించగా నగల దుకాణంలో జరిగిన దొంగతనానికి సంబంధించిన వివరాలు తెలిపినట్లు ఎస్పీ పేర్కొన్నారు. ఈ సందర్భంగా పోలీసులు నలుగురు అంతరాష్ట్ర దొంగలను అరెస్టు చేసి వారి వద్ద నుంచి వివిధ నేరాల్లో చోరీ అయిన బంగారు, వెండి వస్తువుల స్వాధీనం చేసుకున్నారు. చోరీ కేసు దర్యాప్తు చేసి నిధితులను అరెస్టు చేసి వారి వద్ద నుంచి చోరీ సొత్తు స్వాధీనం చేసుకున్న ఏలూరు 1 టౌన్ ఇన్స్పెక్టర్ జి .సత్యనారాయణ, ఎస్ బి సి ఐ బి . ఆది ప్రసాద్, సిసిఎస్ సీఐ రాజశేఖర్,గణపవరం సీఐ సుభాష్, మరియు టీం సభ్యులను జిల్లా ఎస్పీ ప్రతాప్ శివ కిషోర్ ప్రత్యేకంగా అభినందించారు.

# ఉభయ గోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ పిడిఎఫ్ అభ్యర్థిగా.. దిడ్ల వీర రాఘవులు నామినేషన్

**ఏలూరులో ఉపాధ్యాయ, ఉద్యోగ,కార్మిక, ప్రజాసంఘాల భారీ ర్యాలీ**

**ఏలూరు, ఫిబ్రవరి 6 (ప్రజాజ్యోతి ప్రతినిధి)** ఉభయగోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఉద్యోగ,ఉపాధ్యాయ, కార్మిక, ప్రజా సంఘాలు బలపరిచిన ప్రోగ్రెసివ్ డెమొక్రటిక్ ఫ్రంట్ (పి.డి.ఎఫ్) అభ్యర్థిగా దిడ్ల వీర రాఘవులు గురువారం నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్ కార్యక్రమం భారీ ర్యాలీతో అట్టహాసంగా జరిగింది.ఏలూరు,పశ్చిమగోదావరి, తూర్పుగోదావరి, కాకినాడ, డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాలు మరియు రంపచోడవరం రెవెన్యూ డివిజన్ నుండి వందలాది మందిఉద్యోగులు,ఉపాధ్యాయులు, పట్టభద్రులు, కార్మిక మరియు ప్రజాసంఘాల నుండి తరలివచ్చారు. స్థానిక సిఐటియు కార్యాలయం నుండి ఫైర్ స్టేషన్ మీదుగా జిల్లా కలెక్టరేట్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు.ఏలూరు కలెక్టరేట్ లో అభ్యర్థి డివి రాఘవులు నామినేషన్ పత్రాలు అందజేశారు. అనంతరం సీఐటీయూ కార్యాలయం వద్ద బహిరంగ సభ నిర్వహించారు. బహిరంగ సభకు యూటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి. సుభాషిని అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన శాసనమండలి పిడిఎఫ్ ఫ్లోర్ లీడర్, కృష్ణా,గుంటూరు జిల్లా గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ కె.ఎస్. లక్ష్మణరావు మాట్లాడుతూ ప్రజా సమస్యలపై పోరాడే శక్తి పిడిఎఫ్ అభ్యర్థులకు మాత్రమే ఉందని చెప్పారు. స్వలాభం కోసం కాకుండా ప్రజా సంక్షేమం కోసం పాటుపడే అభ్యర్థులను గెలిపించుకోవాలని కోరారు. డివి రాఘవులు గత 40 సంవత్సరాలుగా యుటిఎఫ్ లో వివిధ స్థాయిలలో పనిచేసి ఉద్యోగ, ఉపాధ్యాయ ఉద్యమాలకు నాయకత్వం వహించారని గుర్తు చేశారు. డివి రాఘవులు విజయం ఖాయమని ఆశాభావం వ్యక్తం చేశారు.ఉభయగోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఇళ్ల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నేటి పాలకులు ప్రజల జీవితాలు ఫణంగా పెట్టి కార్పొరేట్ కంపెనీలకు అనుకూలమైన చట్టాలు చేస్తున్నారని విమర్శించారు. పాలకుల తప్పుడు విధానాలు ప్రశ్నించి ప్రజా సమస్యలను లేవనెత్తి పరిష్కారం కోసం కృషి చేసే డివి రాఘవులను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.ఉభయ గోదావరి జిల్లాల టీచర్స్ ఎమ్మెల్సీ బొర్రా గోపి మూర్తి మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయ సమస్యలను పాలకులుపట్టించుకోవడంలేదని అన్నారు.శాసనసభలో ఉద్యోగ,ఉపాధ్యాయ, కార్మిక, ప్రజా సమస్యలపై అడిగేవారే లేరని ఈ పరిస్థితుల్లో ప్రతిపక్ష పాత్ర పోషిస్తున్న పిడిఎఫ్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో యుటిఎఫ్, సిఐటియు, రైతు, వ్యవసాయ కార్మిక, ప్రజా సంఘాల నాయకులు వి ఉమామహేశ్వరరావు, మంతెన సీతారాం, బి.బలరాం,కె.ఉమామహేశ్వరరావు పి చంద్రశేఖర్, ఎస్ బాలాజీ, జ్యోతి బసు, శ్రీదేవి, అరుణ కుమారి, రవికుమార్, ముస్తఫ్ఆలీ,విజయరామరాజు, రామభద్రం, జయకర్, షరీఫ్, నరేష్, డి ఎన్ వి డి ప్రసాద్, ఎ. రవి, ఎస్ ఎన్ రమేష్, జి రవి కిషోర్, బేబీ రాణి, జెవన్వి గోపాలన్, అరుణ్ కుమార్,ఐ.వి సుధాకర్,కె.రాజా రామ్మోహన్ రాయ్, ఆర్.లింగరాజు తదితరులు పాల్గొన్నారు.



# సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి..

**జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా..**

**నక్కపల్లి, యస్ రాయవరం పోలీస్ స్టేషన్ లను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ..**

**అనకాపల్లి, ఫిబ్రవరి 6 (ప్రజా జ్యోతి ప్రతినిధి)** ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా పేర్కొన్నారు. నర్సీపట్నం సబ్ డివిజన్ నక్కపల్లి, ఎస్ రాయవరం పోలీస్ స్టేషన్లను ఎస్పీ గురువారం ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ సైబర్ నేరాలు పట్ల ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని ఆదేశించారు.గంజాయి అక్రమ రవాణా నియంత్రణకు,రవాణా జరిగే మార్గాలలో ఆకస్మిక, డైనమిక్ తనిఖీలు నిర్వహించాలని తెలిపారు. అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కు పాదం మోపాలన్నారు.ప్రధాన కూడళ్ళ, వ్యాపార సముదాయాల మరియు ఇతర ముఖ్యమైన ప్రదేశాల వద్ద, ప్రజల సహకారం తో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయించాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారించేందుకు ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించే లా పటిష్టంగా ట్రాఫిక్ ఎన్ఫోర్స్మెంట్ కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ పలు కేసుల సీడీ ఫైల్స్ ను పరిశీలించారు. ఆయా కేసుల్లో పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. సీజ్ చేసిన వాహనాలకు ఆయా కేసుల వివరాలను ట్యాగ్ చేయాలని ఆదేశించారు. విచారణ ఇంకా పూర్తికాని కేసులను వేగవంతం చేయాలన్నారు. ఛార్జ్ షీట్ త్వరితగతిన దాఖలు చేయాలన్నారు. కేసులు త్వరితగతిన ట్రైల్స్ కి వచ్చేలా చూడాలని ఆదేశించారు. రౌడీ షీటర్స్ మరియు చెడునడత కలిగిన వ్యక్తుల పై నిఘా ఉంచి ఎప్పటికప్పుడు పరిశీలించాలన్నారు. దొంగతనాలు మరియు చట్ట వ్యతిరేక కార్యకలాపాలను నివారించేందుకు పగలు, రాత్రి గస్తీలను పునర్వ్యవస్థీకరించి నేరాలు నివారించేందుకు పటిష్ట చర్యలు తీసుకోవాలని అన్నారు.పోలీస్ సిబ్బంది నిర్వహిస్తున్న విధులు మరియు సమస్యలు ఎస్పీ ఈ సందర్భంగా ఆరా తీశారు. జి.ఎం.ఎస్.కే లు అనుసంధానంతో సమస్యాత్మక ప్రాంతాలు మరియు వార్డులలో తరచూ సందర్శించి చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై పటిష్ట చర్యలు తీసుకోవాలన్నారు. నక్కపల్లి ఇన్స్పెక్టర్ కె.కుమార స్వామి , నక్కపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ యల్.రామకృష్ణ ,యస్ రాయవరం ఎస్సై ఎ.విబీషణ రావు ,నక్కపల్లి ఎస్సై కె.సన్ని బాబు ఉన్నారు.



# మహిళల, బాలికల భద్రతకు "భరోసా" పెద్దపీట

**హిళలు, పిల్లలు మౌనం వీడి, నిర్భయంగా ముందుకు రండి, వేధింపుల నుండి బయటపడండి.**

**భరోసా ప్రథమ వార్షికోత్సవ కార్యక్రమంలో భరోసా సిబ్బంది సేవలను కొనియాడిన జిల్లా ఎస్పీ రావుల గిరిధర్**

**వనపర్తి :** భరోసా కేంద్రం ద్వారా మహిళలకు రక్షణ కల్పించడంతో పాటు వారికి అవసరమైన న్యాయం కల్పించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి ఐఏఎస్ అన్నారు. వనపర్తి పిబ్రవరి-06: అత్యాచార బాధితులకు, వైద్య,న్యాయ, సైకాలజికల్ సపోర్టు, వంటి సేవలు ఒకే గొడుగు కింద అందిస్తున్న పోలీస్ శాఖ ఉమెన్స్ సేఫ్టీ వింగ్ ఆధ్వర్యంలో నడుపుతూ సేవలందించి, జిల్లా ప్రజల మన్ననలు పొందిన వనపర్తి జిల్లాలో భరోసా కేంద్రం ప్రారంభమైన తేది: 06-02-2024 నుండి అనగా ఒక సంవత్సరం ఇప్పటి వరకు విజయవంతంగా పూర్తిచేసుకున్న సందర్భంగా భరోసా కేంద్రం ప్రథమ వార్షికోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిధితులుగా హాజరైన జిల్లా కలెక్టర్, ఆదర్శ సురభి ఐఏఎస్ జిల్లాఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ జిల్లా అదనపు కలెక్టర్ శ్రీ సంజిత్ గంగ్వార్ ఐఏఎస్ సంబంధిత అధికారులతో కలిసి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. మహిళలపై జరుగుతున్న వివిధ రకాల నేరాలను దృష్టిలో ఉంచుకొని, అన్ని రకాల సేవలను ఒకే గొడుగు క్రింద అందించాలన్న సంకల్పంతో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా భరోసా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా వనపర్తి జిల్లాలో భరోసా కేంద్రాన్ని తేది: 06.02.2024, నాడు ప్రారంభించడం జరిగిందన్నారు. భరోసా సెంటర్ నందు శిక్షణ పొందిన సిబ్బంది, భాదిత మహిళలను అక్కున చేర్చుకొని వారిలో కొండత ధైర్యాన్ని నింపుతూ.., సమస్యలతో భరోసా సెంటర్ కు వచ్చిన వారికి నిష్ణాతులైన కౌన్సర్ లచే కౌన్సిలింగ్ ఇవ్వడంతో పాటు, పోక్సో మరియు అత్యాచార కేసుల్లో భాదిత మహిళలకు అన్ని రకాల సేవలు (మెడికల్, లీగల్ మరియు కాంపెన్సేషన్) ఒకే వేదికగా అందిస్తూ, భాదితులకు బాధ నుండి విముక్తి కల్పిస్తూ సత్వర న్యాయం చేకూరేలా సేవలందిస్తున్న భరోసా సిబ్బంది సేవలను కలెక్టర్ కొనియాడారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... భరోసా కేంద్రం ద్వారా పోక్సో మరియు మహిళల పై అత్యాచార కేసులను నియంత్రించడానికి స్కూల్, కళాశాల లలో తరుచూ అవగాహన (జూతీవలవనిబితినీని నీట ఇష్ట్రతిశ్రీట బవలీబీజీశ్రీ జీఎబీబవ) కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. పోక్సో కేసు నమోదు అయినప్పటి నుండి చివరి వరకు బాధితులకు అండగా వుంటూ, నేరస్తులకు శిక్ష పడేలా చేయడమే భరోసా ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. తమకు జరిగిన అన్యాయం గురించి నిర్భయంగా ముందుకు వచ్చి ఫిర్యాదు నమోదు చేయాలని, న్యాయస్థానం ముందు దోషులకు శిక్ష పడినప్పుడే తిరిగి నేరం చేయడానికి వెనకడుగు వేస్తారని అన్నారు. భరోసా సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ బాధితులకు న్యాయం అందించడం లో ఎలాంటి అలసత్వం చూపరాదని, రాత్రి పగలు అని తేడా లేకుండా ఎల్లవేలలా పిల్లల, మహిళల రక్షణకు అందుబాటులో ఉండాలని సూచించారు. బాధితులకు ఎలాంటి అసౌకర్యం కలగనీయకుండా అన్ని డిపార్ట్మెంట్ అధికారులతో సమన్వయంతో విధులు నిర్వహించాలని అన్నారు. జిల్లాలో భరోసా సెంటర్ ప్రారంభమైన నాటి నుండి సత్ ఫలితాలను అందించడంలో కీలక పాత్ర పోషిస్తున్న భరోసా సిబ్బందిని, జిల్లా వెల్ఫేర్ ఆఫీసర్, చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్, సిడబ్ల్యుసి, సఖీ



## ఆంధ్రప్రదేశ్ లో సాగునీటి అవసరాల ప్రాజెక్టులు వేగవంతం



**విజయవాడ వెస్ట్ ప్రజా జ్యోతి రిపోర్టర్ చంద్రశేఖర్** ఎపిలో పి.ఎమ్.కె.ఎస్.వై-ఎ.ఐ.బి.పి కింద ప్రాజెక్టులు 2025-2026 నాటికి పూర్తి చేయటయే లక్ష్యం కేంద్ర జలశక్తి శాఖ సహాయ మంత్రి రాజ్ భూషణ్ చౌదరి వెల్లండి పి.ఎమ్.కె.ఎస్.వై-ఎ.ఐ.బి.పి కింద ప్రాజెక్టుల పురోగతి పై ప్రశ్నించిన ఎంపి కేశినేని శివనాథ్

ప్రధాన మంత్రి కృషి సించాయీ యోజన వేగవంతమైన నీటి పారుదల ప్రయోజన కార్యక్రమం ఏఐబిపి కింద ఆంధ్రప్రదేశ్‌లో 8 ప్రధాన మధ్యస్థ ప్రాజెక్టులు కొనసాగుతున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో సాగునీటి అవసరాలను తీర్చేందుకు ప్రభుత్వం ప్రాజెక్టుల వేగవంతమైన అమలుకు కట్టుబడి ఉంది. ఇప్పటి కే మద్దిగెడ్డ ప్రాజెక్ట్ పూర్తి కాగా,2025-26 నాటికి పెండింగ్ ప్రాజెక్టుల నిర్మాణం పూర్తిచేయటమే లక్ష్యంగా పనులు జరుగుతున్నాయని కేంద్ర జలశక్తి శాఖ సహాయ మంత్రి రాజ్ భూషణ్ చౌదరి వెల్లండించారు. ఆంధ్రప్రదేశ్‌లో %ూవీఖ్–ూ×దీూ% ప్రాజెక్టుల పురోగతి పై , వాటి కోసం కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన నిధులు కేటాయింపు పై , ) ఈ ప్రాజెక్టుల పురోగతిని అంచనా వేయడానికి చేపట్టిన అధ్యయన వివరాలు తెలియజేయాలంటూ ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖ ను లోక్ సభలో గురువారం అడగటం జరిగింది. వీటికి కేంద్ర జలశక్తి శాఖ సహాయ మంత్రి రాజ్ భూషణ్ చౌదరి లిఖిత పూర్వకంగా సమాధానం తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో పి ఎం కె ఎస్ వై ఎ ఐ బి పి కింద గుండ్లకమ్మ - జూన్ 2026, తాడిపూడి ఎల్.ఐ.ఎస్ - డిసెంబర్ 2025, తొటపల్లి - జూన్ 2025, తారకరామ తీర్థ సాగరం - జూన్ 2026, ముసురుమిల్లి - డిసెంబర్ 2026, పుష్కర ఎల్.ఐ.ఎస్. - డిసెంబర్ 2025, యర్రకల్వ-డిసెంబర్ 2026 కల్లా ఈ ప్రాజెక్ట్ పనులు పూర్తి చేయాలనే లక్ష్యంతో పనులు జరుగుతున్నట్లు తెలిపారు. 2019-2024 కాలంలో పి ఎం కె ఎస్ వై ఏ ఐ బి పి కింద ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఎలాంటి కేంద్ర సహాయ నిధుల విడుదల చేయలేదని, 2024-25 సంవత్సరంలో గుండ్లకమ్మ ప్రాజెక్ట్ కి రూ 5.970 కోట్లు, తాడిపూడి ఎల్.ఐ.ఎస్ కి రూ. 2.619 కోట్లు, తొటపల్లి ప్రాజెక్ట్ కి రూ.21.518 కోట్లు, పుష్కర ఎల్ ఐ ఎస్- 19.8 లక్షలు కేంద్ర సహాయ నిధులు విడుదల చేసినట్లు పేర్కొన్నారు. అలాగే ప్రాజెక్టుల ద్వారా ఉత్పత్తి అయిన సాగునీటి సామర్థ్యం గణనీయంగా నమోదు కాలేదని తెలిపారు. ఈ ప్రాజెక్టులను కేంద్ర జల సంఘం సి డబ్ల్యూ సి ప్రాజెక్ట్ మేనేజ్‌మెంట్ యూనిట్ పీఎంయు క్రమం తప్పకుండా సమీక్షిస్తున్నాయని తెలిపారు ప్రాజెక్టుల పురోగతిని అంచనా వేసి సంబంధిత నివేదికలను కేంద్ర మంత్రిత్వ శాఖకు సమర్పిస్తున్నాయని వివరించారు

## నాణ్యతతో ప్రజలకు మంచి ఆహారం అందించాలి




**బాపట్ల జిల్లా ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్** జిల్లా కేంద్రమైన బాపట్ల పట్టణంలో పలు రెస్టారెంట్లను ఆహార భద్రత అధికారులు తనిఖీలు చేశారు ఈ తనిఖీలలో మూడు జిల్లాల ఆహార నియంత్రణ అధికారి ప్రభాకర్ జిల్లా ఆహార భద్రత అధికారి కే దేవరాజు బాపట్ల పట్టణ ఇన్స్పెక్టర్ సిహెచ్ కరుణ సంబంధిత సిబ్బందితో రెస్టారెంట్ లో తనిఖీలు చేపట్టారు మూడు జిల్లాల అధికారి ప్రభాకర్ రావు మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యంతో చెలగాటం ఆడితే చర్యలు తప్పవని హెచ్చరించారు ప్రతినెల ఇలాంటి తనిఖీలు చేపట్టడం జరుగుతుందని తెలియజేశారు అంతేకాకుండా రోడ్డు పక్కన వ్యాపారాలు చేసుకునే చిరు వ్యాపారులు కూడా తప్పకుండా ఆహార భద్రత నియమాల ప్రకారం ప్రజలకు మంచి ఆహారం అందజేయాలని చెప్పారు రెస్టారెంట్లు రోడ్ పక్కన హొటల్లు ప్రజలకు హాని కలిగించే ఫుడ్ కలర్స్ గాని వాడిన నూనె మరలా వాడటం గానీ మా దృష్టికి వస్తే వారి మీద కఠిన చర్యలు తీసుకోవటమే కాకుండా అలాంటి వ్యాపార సీజ్ చేయటం జరుగుతుందని ఆహార నియంత్రణ అధికారి ప్రభాకర్ ఈ సందర్భంగా తెలియజేశారు ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## పేదరిక నిర్మూలన దిశగా ప్రభుత్వం అడుగులు



**బాపట్ల జిల్లా ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్** దారిద్ర్య రేఖకు దిగువున ఉండే పేద ప్రజల జీవనాన్ని మెరుగు పరిచేందుకే జీరో పావర్టీ పి-4 విధానాన్ని ప్రభుత్వం అమలు చేస్తోందని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ విజయానంద్ తెలిపారు రాష్ట్ర సచివాలయం నుండి అన్ని జిల్లాల కలెక్టర్లతో గురువారం వీక్షణ సమావేశం నిర్వహించారు బాపట్ల జిల్లా నుండి కలెక్టర్ జె వెంకట మురళి హాజరయ్యారుపేదరికాన్ని రాష్ట్రంలో సమూలంగా నిర్మూలించాలనే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తుందని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ చెప్పారు జీరో పావర్టీ పి-4 విధానానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత కల్పిస్తుందని చెప్పారు ప్రభుత్వ, ప్రైవేటు, ప్రజల భాగస్వామ్యంతో పనిచేయునుందని తెలిపారు ఎన్జీవోలు ఎన్ఆర్ఐ లు వ్యాపారస్తులు స్థానిక నాయకులు వివిధ రంగాల నిపుణులను భాగస్వామ్యం చేయడం వారి నైపుణ్యం వనరులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు ప్రజల నుండి అభిప్రాయాన్ని సేకరించడానికి ప్రశ్నపత్రం ద్వారా సర్వేను ప్రణాళికా విభాగం రూపొందిస్తుందన్నారు. ఫిబ్రవరి 7 నుంచి 22వ తేదీ వరకు నిర్వహించే సర్వేలో పౌరులను భాగస్వామ్యం చేసే లక్ష్యంతో మార్గదర్శకాలు ఇవ్వనున్నట్లు చెప్పారు పేద కుటుంబాలను ఆర్థికంగా బలోపేతం చేయడమే లక్ష్యమని చీఫ్ సెక్రటరీ వివరించారు ప్రతి ఇంటిని ప్రగతి పథంలో నడిపించే దిశగా వారి జీవితాల్లో వెలుగులు నింపాలని పేర్కొన్నారు స్వర్ణాంధ్ర విజన్-2047 కొరకు నియోజకవర్గ స్థాయిలో ప్రణాళికలు రూపొందించుకోవాలని చీఫ్ సెక్రటరీ విజయానంద్ ఈ సందర్భంగా పలు సూచనలు చేశారు సూక్ష్మ చిన్న తరహా పరిశ్రమల సర్వే త్వరగా చేపట్టాలని తెలియజేశారు ఈ సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్ సిపిఓ శ్రీనివాస్ వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు



# కివి పండ్లను వీరు అస్సలు తినకూడదు

కివిలో యాంటీ ఇన్ఫ్లమేటరీ, యాంటీఆక్సిడెంట్లతో పాటు విటమిన్ బి6, విటమిన్ సి, ఫైబర్, కాల్షియం, పొటాషియం, కార్బోహైడ్రేట్లు, భాస్వరం, మెగ్నీషియం, రాగి, జింక్, నియాసిన్, రిబోఫ్లేవిన్, బీటా కెరోటిన్ వంటి పోషకాలు పుష్కలంగా నిండి ఉన్నాయి. ఇది మనల్ని అనేక వ్యాధుల నుండి దూరంగా ఉంచుతుంది. రుచికి పుల్లగా ఉండే కివి పండు ఆరోగ్యానికి అనేక విధాలుగా మేలు చేస్తుంది. అయినప్పటికీ, దానిని అవసరమైన దానికంటే ఎక్కువగా తీసుకుంటే అది ప్రయోజనానికి బదులుగా ఆరోగ్యానికి హాని కలిగిస్తుంది. ముఖ్యంగా కొన్ని అనారోగ్య సమస్యలతో బాధపడేవారు ఈ కివి పండ్లకు దూరంగా ఉంటేనే మంచిదని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. కిడ్నీ సమస్యలు ఉన్నవారు కివి పండ్లకు దూరంగా ఉండాలి. వాస్తవానికి కివిలో పొటాషియం ఉంటుంది. ఇది మూత్రపిండాల వ్యాధులతో బాధపడే వారిపై మరింత ఎఫెక్ట్ చూపుతుంది. అందుకే.. కిడ్నీ రోగులు ఆహారంలో పొటాషియం తక్కువ మొత్తంలో తీసుకోవాలని వైద్యులు సూచిస్తుంటారు. కివి పండ్లను అతిగా తినటం వల్ల కూడా కొన్ని రకాల సమస్యలు తప్పవంటున్నారు నిపుణులు. దీంతో చర్మంపై దద్దుర్లు, వాపు, దురద, ఉబ్బసం మొదలైన అనేక రకాల అలెర్జీ సమస్యలు వస్తాయి. కొందరిలో నోటి అలెర్జీ సిండ్రోమ్ వచ్చే ప్రమాదం ఉంది. దీంతో నోరు, పెదవులు, నాలుక ఉబ్బుతాయి. మూత్రపిండాల సమస్యలు ఉన్నవారు కివి పండ్లకు దూరంగా ఉండాలి. కివిలో పొటాషియం ఉంటుంది, ఇది మూత్రపిండాల వ్యాధికి హాని కలిగిస్తుంది. కిడ్నీ రోగులు తమ ఆహారంలో తక్కువ మొత్తంలో పొటాషియం తీసుకోవాలని సూచించారు. కివి ఎక్కువగా తినడం వల్ల కూడా తీవ్రమైన ప్యాంక్రియాటైటిస్ వస్తుంది. ఈ సమస్యలో క్లోమం వాపు రావచ్చు. అలాంటి వారు తీవ్రమైన కడుపు నొప్పితో ఇబ్బంది పడాల్సి వస్తుంది. కివిలో ఉండే అధిక ఫైబర్ విరేచనాలు, కడుపు నొప్పి, వికారం, వాంతులు వంటి సమస్యలను కలిగిస్తుంది. గర్భిణీ స్త్రీలు ఒక రోజులో రెండు లేదా మూడు కివిలకు మించి తినకూడదు. కివి ఎక్కువగా తీసుకోవడం వల్ల అసిడిటీ, చర్మంపై దద్దుర్లు, గొంతు నొప్పి వచ్చే అవకాశం ఉంది. అలాగే, గ్యాస్ట్రైటిస్, జీర్ణక్రియకు సంబంధించిన ఏదైనా సమస్య ఉంటే కివి తినకూడదు. కివిలో ఉండే యాసిడ్ ఈ సమస్యను మరింత తీవ్రతరం చేస్తుంది.

# గుమ్మడి ఆకులతో అద్భుతాలు..



గుమ్మడికాయ ఆకులలో ఫ్లేవనాయిడ్లు, ఫినాలిక్ సమ్మేళనాలు, బీటా కెరోటిన్ వంటి యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్నాయని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. దీంతో పాటు, కాల్షియం, మాంగనీస్, విటమిన్ బి6, భాస్వరం కూడా ఉన్నాయి. ఈ పోషకాలన్నీ శారీరక, మానసిక అభివృద్ధిలో ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి. గుమ్మడికాయ ఆకులు తినడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు ఏమిటో తెలుసుకుందాం. మీరు ఎప్పుడైనా గుమ్మడికాయ ఆకులను వంటలో ఉపయోగించారా..? అవును, గుమ్మడికాయ కూరలాగే, దాని ఆకులు కూడా చాలా రుచికరంగా, పోషకాలతో నిండి ఉంటాయి. ఇది ముఖ్యంగా మహిళల ఆరోగ్యానికి అనేక ప్రయోజనాలను అందిస్తుంది. గుమ్మడికాయ ఆకులలో ఫ్లేవనాయిడ్లు, ఫినాలిక్ సమ్మేళనాలు, బీటా కెరోటిన్ వంటి యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్నాయని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. దీంతో పాటు, కాల్షియం, మాంగనీస్, విటమిన్ బి6, భాస్వరం కూడా ఉన్నాయి. ఈ పోషకాలన్నీ శారీరక, మానసిక అభివృద్ధిలో ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి. ఈ రోజుల్లో చాలా మంది మహిళలకు ప్రీమెన్స్ట్రువల్ సిండ్రోమ్ ఒక ప్రధాన సమస్యగా మారిపోయింది. ఈ సమస్యతో బాధపడుతున్న ఆడవాళ్ల మానసిక స్థితిలో మార్పులు, తలనొప్పి, నిరాశ, చిరాకు వంటి సమస్యలతో బాధపడుతూనే ఉంటారు.. దీని నుండి ఉపశమనం పొందడానికి మహిళలు మాంగనీస్ అధికంగా ఉండే ఆహారం తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. గుమ్మడికాయ ఆకులలో మాంగనీస్ పుష్కలంగా ఉంటుంది. ఈ సమస్యలో మహిళలకు ఉపశమనం లభిస్తుంది. మహిళల్లో మలబద్ధకంతో బాధపడుతున్నవారికి గుమ్మడికాయ ఆకులు మేలు చేస్తాయి. ఫైబర్ అధికంగా ఉండే గుమ్మడికాయ ఆకులను తీసుకోవడం వల్ల మలబద్ధకం నుండి ఉపశమనం లభిస్తుంది. గుమ్మడికాయ ఆకులలో కాల్షియం, భాస్వరం పుష్కలంగా ఉంటాయి. ఇది మీ ఎముకలను బలోపేతం చేయడంలో సహాయపడుతుంది. దంతాల అభివృద్ధిలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. వీటిని క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల కీళ్ల, ఎముకల నొప్పి నుండి ఉపశమనం లభిస్తుంది.

# విటమిన్ మాత్రలను ఎప్పుడు తీసుకోవాలి..?



చాలా మంది రోగులు, పోషకాల లోపం ఉన్నవారు డాక్టర్ చెప్పిన మోతాదులో విటమిన్లను తీసుకుంటున్నా తమకు ఎలాంటి మెరుగుదల కనిపించడం లేదని చెబుతుంటారు. దీనికి కారణం ఏమిటంటే.. ఏ విటమిన్‌ను ఏ సమయంలో తీసుకోవాలి..? నీటిలో కరిగే విటమిన్లు అంటే విటమిన్ దీ12, విటమిన్ జ వంటివి శరీరంలో నిల్వ ఉండవు. అవి త్వరగా విసర్జించబడతాయి. వీటిని శోషించడానికి చాలా నీరు అవసరం. వీటిని ఉదయం ఖాళీ కడుపుతో తీసుకోవడం ఉత్తమం. ఖాళీ కడుపుతో తీసుకోలేకపోతే.. బ్రేక్ ఫాస్ట్ తర్వాత ఒక గంటకు తీసుకోవచ్చు. అప్పటికి ఆహారం జీర్ణమై నీటితో పాటు విటమిన్లు కూడా సరిగా శోషించబడతాయి. ఉదాహరణకు విటమిన్ దీ12 కు సిఫార్సు చేయబడిన రోజువారీ మోతాదు 2.4 మైక్రోగ్రాములు. వైద్య పరిస్థితి లేదా ఆహార లోపాల కారణంగా ఈ మొత్తం మీకు అందకపోతే మీరు సప్లిమెంట్ తీసుకోవాల్సి ఉంటుంది. ఒక మాత్రలో 1500 మైక్రోగ్రాములు ఉండవచ్చు. ఇది అధిక శక్తి కలిగినది.. కానీ నీటిలో కరిగినందున శరీరంలో 4 శాతం వరకు మాత్రమే శోషించబడుతుంది. అందుకే మందులు తీసుకునే సమయం ముఖ్యం. ఎప్పుడూ నిండిన కడుపుతో తీసుకోకూడదు. ఇది శోషణ ప్రక్రియకు ఆటంకం కలిగిస్తుంది. కొవ్వులో కరిగే విటమిన్లు. అంటే విటమిన్లు ాా, ఙ, జు, ఖ వంటివి జీవ లభ్యత, శోషణను పెంచడానికి కొవ్వు కలిగిన ఆహారం తిన్న వెంటనే తీసుకోవాలి. నీటిలో, కొవ్వులో కరిగే విటమిన్లు కలిపి తీసుకోవచ్చా..? లేదు.. తీసుకోకూడదు. అందుకే మల్టీవిటమిన్ క్యాప్సూల్స్ తీసుకోవడం వల్ల సమస్యలు వస్తాయి. వీటిని భోజనం తర్వాత కొద్దిసేపటికి నీటితో తీసుకుంటే చాలా మంచి ఫలితాలు ఉంటాయి. మీరు మీ ఆహారంలో కాలేయం, గుడ్లు, చేపలు, పాల ఉత్పత్తులు వంటి జంతువుల నుండి లభించే ఆహార పదార్థాలు తీసుకుంటుంటే మీకు విటమిన్ ఎ సప్లిమెంట్లు అవసరం లేదు. అధిక విటమిన్ ఎ.. మీ ఎముకలు, జీర్ణవ్యవస్థ, చర్మ ఆరోగ్యాన్ని ప్రభావితం చేస్తుంది. విటమిన్ల శీఘ్ర శోషణకు వ్యాయామం బాగా సహాయపడుతుంది. ఇది మీ జీర్ణవ్యవస్థను బాగా పనిచేసేలా చేస్తుంది. అందువల్ల మీ శరీరం పోషకాలను మరింత ప్రభావవంతంగా గ్రహించగలుగుతుంది. వ్యాయామం తర్వాత మీ శరీరంలో ఎక్కువ ఆక్సిజన్, అధిక జీవక్రియ ఉంటుంది కాబట్టి విటమిన్ తీసుకోవడం మంచిది.

# మామిడి బొప్పాయి తింటే కండరాలు పెరుగుతాయా?



మామిడి పండ్లు, బొప్పాయి వంటి పండ్లు కండరాల అభివృద్ధికి ప్రోటీన్‌కు ప్రత్యామ్నాయంగా ఉపయోగపడతాయా అనే సందేహం చాలా మందికి ఉంది. డిజిటల్ క్రియేటర్ టెడ్ కార్ మామిడి, బొప్పాయి కండరాల అభివృద్ధికి ఉపయోగపడతాయని చెప్పడం చాలా మందిని ఆశ్చర్యపరిచింది. దీని గురించి తెలుసుకోవడానికి నిపుణులను సంప్రదించగా కండరాల అభివృద్ధికి ప్రోటీన్ చాలా ముఖ్యమని తెలిపారు. మామిడి, బొప్పాయి ప్రోటీన్‌కు ప్రత్యామ్నాయం కాదని తెలిపారు. బొప్పాయిలో పపైన్ అనే ఎంజైమ్ ఉంటుంది. ఇది ప్రోటీన్‌ను జీర్ణం చేయడానికి సహాయపడుతుంది. దీని ద్వారా మీరు తీసుకునే ప్రోటీన్ మీ శరీరంలో సమర్థవంతంగా పనిచేస్తుంది. బొప్పాయిలో విటమిన్ ఎ, సి పుష్కలంగా ఉంటాయి. ఇంకా ఇందులో యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు కూడా ఉన్నాయి. ఇవి వ్యాయామం వల్ల కలిగే కండరాల నొప్పుల నుండి కోలుకోవడానికి సహాయపడతాయి. మామిడిలో కార్బోహైడ్రేట్లు ఎక్కువగా ఉంటాయి. ఇవి ప్రోటీన్ కానప్పటికీ వ్యాయామాలకు అవసరమైన శక్తిని అందిస్తాయి. ఇది కారుకు నింపే ఇంధనం లాగా పనిచేస్తుంది. మామిడిలో విటమిన్ ఎ, సి, యాంటీ ఆక్సిడెంట్లు కూడా ఉంటాయి. వారంలో మూడు లేదా నాలుగు సార్లు 150 నుండి 160 గ్రాముల వరకు మామిడిపండు తినవచ్చు. అదేవిధంగా 140 నుండి 150 గ్రాముల వరకు బొప్పాయి పండ్లను తినవచ్చు. మామిడి, బొప్పాయి ఆరోగ్యానికి మంచివే.. కానీ అవి ప్రోటీన్‌కు ప్రత్యామ్నాయం కావు. సరైన ప్రోటీన్ కలిగిన ఆహారాలతో కలిపి వీటిని తీసుకోవాలి. ముఖ్యంగా వీటిని ఎక్కువగా తీసుకుంటే రక్తంలో చక్కెర స్థాయి కూడా పెరుగుతుంది. కాబట్టి లిమిటెడ్ గా తీసుకోవడం ఆరోగ్యానికి మంచిది.

# ఈ విత్తనాలు మధుమేహానికి దివ్యౌషధం



జీలకర్రలో ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. ఇది అజీర్ణం, గ్యాస్, ఎసిడిటీ వంటి సమస్యలు తొలగించడంలో సహాయపడుతుంది. మలబద్ధకం సమస్య నుంచి బయటపడడానికి జీలకర్ర బాగా పని చేస్తుంది. జీలకర్రను తీసుకోవడం వల్ల పేగు కండరాలు బలంగా మారతాయి. కొలెస్ట్రాల్ తగ్గించడానికి జీలకర్ర అద్భుతంగా పనిచేస్తుంది. జీలకర్రని తీసుకోవడం వ్ల ఒంట్లో ఉన్న కొలెస్ట్రాల్ కరిగి అధిక బరువు సమస్య నుంచి కూడా బయటపడడానికి అవుతుంది. బరువు తగ్గాలనుకుంటే జీలకర్రని తీసుకోవడం మంచిది. జీలకర్రను తీసుకోవడం వల్ల అధిక బరువు సమస్య నుంచి సులువుగా బయటపడొచ్చు. షుగర్ ఉన్నవారు జీలకర్రని తీసుకుంటే మంచిది. టైప్-2 డయాబెటిస్ కంట్రోల్ అవుతుంది. ఇన్సులిన్ స్థాయిలు నియంత్రిస్తాయి. రక్తంలో చక్కెర లెవెల్స్ అదుపులో ఉంచుకోవచ్చు. రోగనిరోధక శక్తిని పెంచడంలో జీలకర్ర నీరు కూడా చాలా ఉపయోగపడుతుంది. బరువు తగ్గాలనుకుంటే జీలకర్రని తీసుకోవడం మంచిది. ఒత్తిడిని తగ్గించుకోవడానికి జీలకర్ర బాగా పనిచేస్తుంది. జీలకర్రలో యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువగా ఉంటాయి. జీలకర్రను తీసుకుంటే ఆందోళన, డిప్రెషన్ వంటి సమస్యలు కూడా ఉండవు. జ్ఞాపకశక్తిని పెంచుకోవడానికి జీలకర్ర బాగా పనిచేస్తుంది. జీలకర్రని తీసుకుంటే మెదడు చురుకుగా పని చేయడమే కాకుండా మెదడు ఆరోగ్యం మెరుగుపడుతుంది. క్యాన్సర్ సమస్యని అడ్డుకోవడానికి జీలకర్ర బాగా పనిచేస్తుంది. లివర్ క్యాన్సర్, పెద్ద ప్రేగు క్యాన్సర్ వంటి వాటి నుంచి దూరంగా ఉంచుతుంది. మంచి నిద్రని పొందాలంటే జీలకర్రను తీసుకోవాలంటున్నారు నిపుణులు. ఇందులో ఉండే మెలటోనిన్ హాయిగా నిద్ర పట్టేటట్టు చూస్తుంది. దీంతో నిద్రలేమి సమస్య నుంచి సులువుగా బయటపడవచ్చు. జీలకర్రలో అనేక ఔషధ గుణాలు ఉన్నాయి. ప్రతిరోజూ ఖాళీ కడుపుతో జీలకర్ర నీరు తాగడం వల్ల అనేక వ్యాధుల నుండి మిమ్మల్ని రక్షించుకోవచ్చు. జీలకర్ర గింజల్లో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. కాబట్టి ఇది మీ ఆరోగ్యానికి చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. జీలకర్ర నీరు కడుపుకు చాలా మంచిది. నిజానికి, జీలకర్ర నీటిని ఆమ్లత్వం, ఉబ్బరం, అజీర్ణం, కడుపు నొప్పికి దివ్యౌషధంగా పరిగణిస్తారు. జీలకర్ర నీరు జీర్ణ ప్రక్రియను వేగవంతం చేస్తుంది. తద్వారా పేగు సమస్యలను కూడా తొలగిస్తుంది. గర్భధారణ సమయంలో జీర్ణక్రియ మెరుగుపడుతుంది. అయితే, గర్భిణీ స్త్రీలు వైద్యుడిని సంప్రదించిన తర్వాత దీనిని తీసుకోవడం మంచిది.

బిజినెస్

# వడ్డీ రేట్లు తగ్గేనా!

## రూపాయి పతనం..
## నష్టాల్లో స్టాక్ మార్కెట్లు




డాలరుతో పోల్చుకుంటే రూపాయి జీవన కాల కనిష్టానికి పడిపోవడం, చైనా, అమెరికా వాణిజ్య యుద్ధాలు స్టాక్ మార్కెట్ మదుపర్లను ఆందోళన పెడుతున్నాయి. మరోవైపు శుక్రవారం ఆర్బీఐ ద్రవ్యపరపతి మీటింగ్ అంశాలు బయటకు రాబోతున్నాయి. ఈ నేపథ్యంలో మదుపర్లు అప్రమత్తత పాటిస్తున్నారు. డాలరుతో పోల్చుకుంటే రూపాయి జీవన కాల కనిష్టానికి పడిపోవడం, చైనా, అమెరికా వాణిజ్య యుద్ధాలు స్టాక్ మార్కెట్ మదుపర్లను ఆందోళన పెడుతున్నాయి. మరోవైపు శుక్రవారం ఆర్బీఐ ద్రవ్యపరపతి మీటింగ్ అంశాలు బయటకు రాబోతున్నాయి. ఈ నేపథ్యంలో మదుపర్లు అప్రమత్తత పాటిస్తున్నారు. అంతర్జాతీయ మార్కెట్లలో బలమైన సంకేతాలు కనిపిస్తున్నప్పటికీ పై అంశాల కారణంగా దేశీయ సూచీలు నష్టాల్లోకి జారిపోయాయి. సెన్సెక్స్, నిఫ్టీ నష్టాల్లో ట్రేడ్ అవుతున్నాయి. బుధవారం ముగింపు (78, 271)తో పోల్చుకుంటే గురువారం ఉదయం 200 పాయింట్లకు పైగా లాభంతో మొదలైన సెన్సెక్స్ ఆ తర్వాత లాభనష్టాలతో దోబూచులాడుతోంది. ప్రస్తుతం ఉదయం 10:10 గంటల సమయంలో 151 పాయింట్ల నష్టంతో 78, 120 వద్ద కొనసాగుతోంది. మరో వైపు నిఫ్టీ కూడా సెన్సెక్స్ బాటలోనే కదులుతోంది. ప్రస్తుతం 55 పాయింట్ల నష్టంతో 23, 641 వద్ద కొనసాగుతోంది. మరోవైపు రూపాయి రోజు రోజుకూ క్షీణిస్తోంది. నేటి ట్రేడింగ్‌లో రూపాయి మరో 12 పైసలు తగ్గి 87.55కు పడిపోయింది. సెన్సెక్స్‌లో అబాట్ ఇండియా, మెట్రోపోలిస్, సోనా బీఎల్‌డబ్ల్యూ, అల్కమ్ ల్యాబ్స్ షేర్లు లాభాల్లో ఉన్నాయి. పేజ్ ఇండస్ట్రీస్, మాక్రోటెక్ డెవలపర్స్, బీఎస్ఈ లిమిటెడ్, మ్యాక్స్ హెల్త్‌కేర్ షేర్లు నష్టాల్లో ఉన్నాయి. నిఫ్టీ మిడ్ క్యాప్ ఇండెక్స్ 92 పాయింట్ల నష్టంతో కొనసాగుతోంది. బ్యాంక్ నిఫ్టీ 31 పాయింట్ల నష్టంతో ఉంది.

## పసిడి డిమాండ్‌కు ధరల దెబ్బ



**ముంబయి :** ఈ ఏడాది బంగారానికి డిమాండ్ తగ్గొచ్చని వరల్డ్ గోల్డ్ కౌన్సిల్ (డబ్ల్యుజిసి) అంచనా వేసింది. ఇందుకు అధిక బంగారం ధరలే కారణమని డబ్ల్యుజిసి ఇండియా ప్రతినిధి సచిన్ జైన్ పేర్కొన్నారు. గతేడాది బంగారం వినియోగం తొమ్మిదేళ్ల గరిష్ట స్థాయికి చేరిందన్నారు. ఈ ఏడాది 700–800 మెట్రిక్ టన్నుల పసిడికి డిమాండ్ ఉండొచ్చన్నారు. గతేడాది ఇది 802.8 టన్నులుగా చోటు చేసుకుంది. 2015 తర్వాత ఇదే అత్యధిక అమ్మకాలన్నారు. రికార్డ్ స్థాయిలో పెరుగుతున్న బంగారం ధరలు మొదట ఆభరణాల వినియోగదారులను ప్రభావితం చేస్తాయన్నారు. వరుసగా పెరుగుతున్న ధరలు డిమాండ్‌ను దెబ్బతీయనున్నాయన్నారు. దేశీయంగా బుధవారం బులియన్ మార్కెట్‌లో 10 గ్రాముల పసిడి ధర రూ.84,399కి చేరింది. 2024లోని ధరతో పోల్చితే 21 శాతం పెరిగింది. అమెరికా టారీఫ్ యుద్ధ భయాలతో 2025లో ఇప్పటివరకు 10 శాతం ఎగిశాయి. ఆభరణాలను కొనుగోలు చేసే కుటుంబాలకు ఒక నిర్ణీత బడ్జెట్ ఉంటుందని, బంగారం ధరల పెరుగుదలతో సమానంగా వారి బడ్జెట్ పెరగదని సచిన్ జైన్ తెలిపారు. దేశంలోని మొత్తం బంగారం డిమాండ్‌లో ఆభరణాల వాటా దాదాపు 70 శాతంగా కాగా.. మిగితా 30 శాతం పెట్టుబడి డిమాండ్‌గా ఉంది.



దేశంలో హెచ్చు వడ్డీ రేట్లతో గత రెండు, మూడేళ్లుగా రుణగ్రహీతలపై తీవ్ర భారం పడుతోంది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) ద్వైమాసిక ద్రవ్య పరపతి విధాన సమీక్షా బుధవారం ప్రారంభమైంది. ఆర్‌బిఐ నూతన గవర్నర్ సంజరు మల్హోత్రా ఆధ్వర్యంలో జరుగుతున్న తొలి మానిటరీ పాలసీ కమిటీ (ఎంపిసి)లో అధిక వడ్డీ రేట్ల నుంచి ఉపశమనం కోసం ఖాతాదారులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. వడ్డీ రేట్లు తగ్గుతాయనే పలు అంచనాలు ఎంత వరకు నిజం అవుతాయో వేచి చూడాలి. 2024 డిసెంబర్‌లో శక్తికాంత స్థానంలో మల్హోత్రా ఆర్‌బిఐ 26వ గవర్నర్‌గా బాధ్యతలు స్వీకరించారు. వచ్చే మూడేళ్ల పాటు ఆయన ఈ హోదాలో ఉండనున్నారు. మూడు రోజుల పాటు సాగనున్న ఎంపిసి భేటీ శుక్రవారంతో ముగియ నుంది. గడిచిన రెండేళ్లుగా ఒక్క సారి కూడా వడ్డీ రేట్లను మార్చకుండా 6.50 శాతం వద్దే కొనసాగిస్తు న్నారు. కరోనా కాలం 2020 మేలో ఆర్‌బిఐ చివరిసారిగా రెపో రేటును తగ్గించింది. ఆ తర్వాత దానిని 2023 ఫిబ్రవరి వరకు 250 బేసిస్ పాయింట్ల వరకు పెంచుతూ 6.5 శాతానికి చేర్చింది. కాగా.. ఇటీవల దేశంలో వినియోగం భారీగా పడిపోవడంతో కార్పొరేట్ల ఆదాయాలపై తీవ్ర ప్రభావం పడింది. దీంతో వినిమయ డిమాండ్‌ను పెంచడానికి బడ్జెట్‌లో ఆదాయపు పన్ను పరిమితిని రూ.12 లక్షలకు పెంచింది. ఈ క్రమంలోనే మందగమనంలో ఉన్న ఆర్థిక వ్యవస్థకు మద్దతును ఇవ్వడానికి ఈ దఫా వడ్డీ రేట్ల తగ్గింపు ఉండొచ్చని పరిశోధన సంస్థలు, రేటింగ్ ఎజెన్సీలు, ఆర్థిక నిపుణులు అంచనా వేస్తున్నారు. రుణాలపై భారాన్ని తగ్గించడం ద్వారా వ్యవస్థలోకి నగదు ప్రవాహాన్ని పెంచే అవకాశాలు మెండుగా ఉన్నాయి. తద్వారనైనా రుణగ్రహీతలపై భారం తగ్గొచ్చు. మరోవైపు రిటైల్ ద్రవ్యోల్బణం 6 శాతం దిగువనే ఉండటంతో వడ్డీ రేట్ల తగ్గింపునకు ఆర్‌బిఐ మొగ్గు చూపొచ్చనే అభిప్రాయాలు వెలుపడుతున్నాయి. 2024 డిసెంబర్‌లో రిటైల్ ద్రవ్యోల్బణం సూచీ 5.22 శాతంగా నమోదయ్యింది. మరోవైపు సెప్టెంబర్‌తో ముగిసిన ద్వితీయ త్రైమాసికంలో భారత జిడిపి ఏకంగా 5.4 శాతానికి పతనమై.. రెండేళ్ల కనిష్టానికి దిగజారింది. ఇంతక్రితం జూన్ త్రైమాసికంలోనూ 6.7 శాతంగా చోటు చేసుకుంది. వృద్ధి మందగించిన నేపథ్యంలో ఈ దఫా వడ్డీ రేట్లతో 25 బేసిస్ పాయింట్లు తగ్గింపు ఉండొచ్చని బార్‌క్లేస్ ఇండియా చీఫ్ ఎకనామిస్ట్ ఆస్తా గుడ్వాని పేర్కొన్నారు.

## ఆధార్‌పై కేంద్రం కీలక నిర్ణయం.. ప్రైవేట్ సంస్థలకు అనుమతి!




ఆధార్‌ను అంత ముఖ్యమైన పత్రంగా పరిగణిస్తున్నప్పటికీ, కేంద్ర ప్రభుత్వం అందులో ఒక పెద్ద మార్పును ప్రకటించింది. భవిష్యత్తులో ప్రైవేట్ కంపెనీలు ప్రజల ఆధార్‌ను యాక్సెస్ చేయగలవు. ప్రైవేట్ కంపెనీలు ప్రజల ఆధార్ వివరాలను యాక్సెస్ చేయడానికి వీలుగా భారతీయ పౌరులకు ఆధార్ అత్యంత ముఖ్యమైన గుర్తింపు కార్డులలో ఒకటి. ఆధార్ కార్డులో కాలానుగుణంగా కొన్ని మార్పులు చేస్తోంది కేంద్రం. ఆ విషయంలో కేంద్ర ప్రభుత్వం ఆధార్ కార్డుకు సంబంధించి కొత్త నోటిఫికేషన్ జారీ చేసింది. అంటే ప్రైవేట్ కంపెనీలు ఆధార్ కార్డు వివరాలను ఉపయోగించుకోవడానికి అనుమతించింది. భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ భారతదేశంలోని ప్రతి పౌరుడికి 12 అంకెల ఆధార్ కార్డును జారీ చేస్తుంది. 12 అంకెల సంఖ్యతో పాటు, ఆధార్ కార్డులో పేరు, వయస్సు, చిరునామా, మొబైల్ నంబర్, వేలిముద్రతో సహా కొన్ని ముఖ్యమైన వ్యక్తిగత సమాచారం కూడా ఉంటుంది. ఆధార్‌లో అంత ముఖ్యమైన వివరాలు ఉన్నందున, దానిని భారత పౌరులకు ముఖ్యమైన గుర్తింపు పత్రంగా పరిగణిస్తారు. ప్రభుత్వ మంత్రిత్వ శాఖ లేదా విభాగం కాకుండా ఏదైనా సంస్థ ఆధార్ ప్రామాణీకరణను ఉపయోగించాలనుకుంటే తప్పనిసరిగా అందుకు కారణాలను కేంద్రానికి గానీ, యూఐడీఏకి గానీ వివరించాలని కేంద్రం నోటిఫికేషన్‌లో పేర్కొంది. ఈ ప్రతిపాదన ఒక నిర్దిష్ట ప్రయోజనం కోసం ప్రామాణీకరణ ఎందుకు అవసరమో, అది ప్రజలకు ఎలా ప్రయోజనం చేకూరుస్తుందో కూడా ప్రైవేట్ సంస్థలు వివరించాల్సి ఉంటుంది. దానిని సంబంధిత ప్రభుత్వ మంత్రిత్వ శాఖ లేదా విభాగానికి పంపాలి. ఏదైనా దుర్వినియోగానికి సంబంధించినవి ఉంటే అనుమతి ఉండదు. అయితే ఈ ప్రైవేట్ సంస్థలు ఆధార్ యాక్సెస్ చేసేందుకు పలు నిబంధనలు విధించింది కేంద్రం. సంస్థలు ఆధార్ యాక్సెస్ చేసేందుకు కారణాలు ఏమిటి? ఆధార్ వివరాలను పొందాలంటే అందుకు కారణాలు కేంద్ర ప్రభుత్వానికి గానీ, యూఐడీఏఐకి గానీ ప్రైవేట్ సంస్థలు వివరించాలి. అలాగే ఆ వివరాలన్నీ కూడా ప్రజలకు సమ్మతమైనవిగా ఉండాలి. కేంద్రం విధించిన నిబంధనలకు సరిగ్గా ఉండాలి. అందులో ఏ ఒక్కటి కూడా వ్యతిరేకంగా ఉంటే కేంద్రం అనుమతి ఇవ్వదు. ఆధార్ కార్డులపై వేలిముద్రలు, ఐరిస్ వంటి సమాచారాన్ని ఉపయోగించి మోసానికి పాల్పడిన సంఘటనలు అనేకం జరుగుతున్నాయి.

స్పోర్ట్స్

# ఇంగ్లాండ్‌తో తొలి వన్డేలో భారత్ ఘన విజయం




ఇంగ్లాండ్‌తో జరిగిన తొలి వన్డేలో టీమ్?ఇండియా విజయం సాధించింది. ఇంగ్లాండ్‌తో జరిగిన 5 మ్యాచ్?ల టీ20 సిరీస్‌ను కైవసం చేసుకున్న భారత్? వన్డే సిరీస్‌లోను కూడా శుభారంభం చేసింది. ఇంగ్లిష్ జట్టుతో మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో భాగంగా నాగ్‌పూర్ వేదికగా జరిగిన తొలి ఓడీఐలో 4 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. 249 పరుగుల లక్ష్యాన్ని 38.4 ఓవర్లలో ఛేదించింది. 4 వికెట్ల తేడాతో గెలుపొందింది. యంగ్? బ్యాటర్ శుభ్‌మన్ గిల్(87), శ్రేయస్ అయ్యర్ (59), అక్షర్ పటేల్ (52) అర్ధశతకాలు బాదారు. కాగా, ఓపెనర్లు యశస్వి జైస్వాల్(15), రోహిత్ శర్మ(2) నిరాశ పరిచారు. ఇంగ్లాండ్ బౌలర్లలో మహమూద్, రషీద్‌కు చెరో 2 వికెట్లు, ఆర్చర్, బెతెల్ తలో వికెట్ తీశారు. 249 పరుగుల సాధారణ లక్ష్యంతో బ్యాటింగ్?కు దిగిన టీమ్‌ఇండియాకు ఆదిలోనే ఎదురుదెబ్బ తగిలింది. జోఫ్రా ఆర్చర్ వేసిన ఐదో ఓవర్లో ఓపెనర్ యశస్వ జైస్వాల్(15) షాట్‌కు ప్రయత్నించి కీపర్ చేతికి చిక్కాడు. ఆ తర్వాతి ఓవర్లోనే జట్టు సారథి రోహిత్ శర్మ కేవలం 2 పరుగులు మాత్రమే చేసి పెవిలియన్‌కు చేరాడు. అయితే వన్ డౌన్‌లో వచ్చిన శుభ్‌మన్ గిల్ క్రీజులో పాతుకుపోయాడు. సెకండ్ డౌన్‌లో వచ్చిన శ్రేయస్ అయ్యర్‌తో కలిసి సూపర్ ఇన్నింగ్స్ ఆడాడు. వీరిద్దరూ మూడో వికెట్‌కు 113 పరుగులు జోడించారు. ఇద్దరూ హాఫ్? సెంచరీలు బాదారు. మిడిలార్డర్‌లో వచ్చిన రాహుల్ (2)- రషీద్ బౌలింగ్‌లో కాట్ అండ్ బౌల్డ్‌గా పెవిలియన్ చేరాడు. అక్కడికి స్వల్ప వ్యవధిలోనే మహమూద్ బౌలింగ్‌లో భారీ షాట్‌కు ట్రై చేసి గిల్ బట్లర్‌కు క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. అనంతరం హార్దిక్ పాండ్య (9), రవీంద్ర జడేజా (12) బాధ్యతాయుత ఇన్నింగ్స్ ఆడి టార్గెట్?ను ఛేదించారు.

అంతకుముందు టాస్ గెలిచి బ్యాటింగ్‌కు దిగిన ఇంగ్లాండ్? 47.4 ఓవర్లలో 248 పరుగులకు ఆలౌట్? అయింది. కెప్టెన్ బట్లర్ (52), బెతెల్ (51) హాఫ్? సెంచరీతో ఆకట్టుకున్నారు. ఓపెనర్ ఫిలిప్ సాల్ట్ (43) మెరుపు వేగంతో ఇన్నింగ్స్ ప్రారంభించినప్పటికీ సమన్వయ లోపంతో రనౌట్‌గా వెనుదిరిగాడు. మరో ఓపెనర్ డకెట్ (32) కీలక ఇన్నింగ్స్ ఆడాడు. మిగతా వారెవరూ పెద్దగా రాణించలేదు. అరంగేట్ర బౌలర్ హర్షిత్ రాణా తొలి మ్యాచ్‌లోనే అద్భుత ప్రదర్శన చేశాడు. కీలకమైన 3 వికెట్లు పడగొట్టి ఔరా అనిపించాడు. జడేజా మూడు వికెట్లు తీయగా అక్షర్ పటేల్, మహ్మద్ షమీ, కుల్‌దీప్ యాదవ్ తలో వికెట్ తీశారు.

## అరంగేట్రం మ్యాచ్‌లో కళ్లు చెదిరే ఫీల్డింగ్.. జైస్వాల్ క్యాచ్ చూస్తే వావ్ అనాల్సిందే



"క్యాచ్ పట్టు, మ్యాచ్ గెలువు" అనే నానుడి క్రికెట్‌లో ఉండనే ఉంది. తాజాగా టీం ఇండియా తరపున వన్డేల్లో అరంగేట్రం చేసిన యశస్వి జైస్వాల్ కూడా తన అద్భుత ఫీల్డింగ్‌తో సత్తా చాటి ఇంగ్లండ్ జట్టుకు కోలుకోలేని షాక్ అందించాడు. తనలాగే అరంగేట్రం చేస్తున్న హర్షిత్ రాణా బౌలింగ్‌లో జైస్వాల్ అద్భుతమైన క్యాచ్ పట్టాడు. ఆ ఇద్దరు అరంగేట్ర ఆటగాళ్లు ఇంగ్లాండ్ డేంజరస్ ప్లేయర్లను ఎలా పెవిలియన్ చేర్చారో ఓసారి చూద్దాం.. టీం ఇండియా వన్డే జట్టులో ఇద్దరు ఆటగాళ్ళు అరంగేట్రం చేశారు. తొలిసారి వన్డే ఆడుతున్నప్పటికీ.. నాగ్‌పూర్‌లో ఇంగ్లాండ్ భారీ షాక్ అదించి, అరంగేట్రంలోనే సత్తా చాటాడు. ఒకానొక సమయంలో భారీ స్కోరు సాధించే మూడ్‌లో కనిపించిన ఇంగ్లాండ్ జట్టుకు, టీమిండియా తరపున అరంగేట్రం చేసిన ఇద్దరు ఆటగాళ్ళు – యశస్వి జైస్వాల్, హర్షిత్ రాణా కోలుకోలేని విధంగా దెబ్బ కొట్టారు. హర్షిత్ వేసిన బంతిని యశస్వి క్యాచ్ పట్టిన విధానం చూస్తే.. మెచ్చుకోకుండా ఉండలేదరంతే. ఈ క్యాచ్‌తో మ్యాచ్ గమనమే మారిపోయింది. ఆ తర్వాత ఇంగ్లాండ్ స్కోరు బోర్డు కొంత నియంత్రణలోకి వచ్చేలా చేశారు. ఇంగ్లాండ్ ఇన్నింగ్స్‌కు ఫిల్ సాల్ట్, బెన్ డకెట్ బలమైన ఆరంభాన్ని ఇచ్చారు. ఓపెనర్లు ఇద్దరూ స్కోరు బోర్డును వేగంగా పెంచుతూ కనిపించారు. కానీ, వారి సమన్వయ లోపానికి తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వచ్చింది. ఫలితంగా ఫిల్ సాల్ట్ రనౌట్ అయ్యాడు. అయితే, బెన్ డకెట్ రూపంలో డాషింగ్ బ్యాట్స్‌మన్ ఇంకా క్రీజులోనే ఉన్నాడు. బెన్ డకెట్ అనే ఈ ముప్పును తొలగించే పని టీమిండియాకు చెందిన ఇద్దరు అరంగేట్ర ఆటగాళ్ళు తీసుకున్నారు. జైస్వాల్ తన మొదటి మ్యాచ్‌లోనే సత్తా చాటాడు. అద్భుతమైన ఫీల్డింగ్‌తో ఇంగ్లండ్ డేంజరస్ ప్లేయర్‌ను పెవిలియన్ చేర్చాడు. వెనుకకు పరిగెత్తుతూ, రెండు చేతులతో అద్భుతంగా క్యాచ్ అందుకున్నాడు. ఈ వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో తెగ వైరలవుతోంది.

## ఆస్ట్రేలియాకు బిగ్ షాక్..
## ఛాంపియన్స్ ట్రోఫీ నుంచి నలుగురు దిగ్గజాలు ఔట్




2025 ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీకి ముందు ఆస్ట్రేలియాకు ఎదురుదెబ్బ తగిలింది. ఒకరిద్దరు కాదు ఏకంగా నలుగురు ఆటగాళ్లను జట్టు నుంచి తొలగించారు. దీనిలో ఒక ఆటగాడు వన్డే నుంచి రిటైర్మెంట్ ప్రకటించాడు. కెప్టెన్ పాట్ కమ్మిన్స్ సహా ముగ్గురు ఆటగాళ్లను జట్టు నుంచి తొలగించారు. ఆస్ట్రేలియా కెప్టెన్ పాట్ కమ్మిన్స్ గురించి చెప్పాలంటే, భారత్‌తో జరిగిన ఐదు టెస్ట్‌ల సిరీస్ ముగిసిన తర్వాత అతనికి చీలమండ గాయం అయినట్లు గుర్తించారు. కమ్మిన్స్ ఈ గాయం నుంచి సకాలంలో కోలుకోలేకపోయాడు. అతను ఇప్పుడు రాబోయే ఛాంపియన్స్ ట్రోఫీ 2025 నుంచి పూర్తిగా దూరంగా ఉన్నాడు. ఆస్ట్రేలియా మరో ఫాస్ట్ బౌలర్ జోష్ హాజిల్‌వుడ్ కూడా కొంతకాలంగా గాయాలతో బాధపడుతున్నాడు. భారత్‌తో జరిగిన సిరీస్ సమయంలో, అతనికి కాఫ్ సమస్య వచ్చింది. ఆ తరువాత అతను తుంటి గాయం కారణంగా ఆస్ట్రేలియా జట్టుకు దూరంగా ఉన్నాడు. పాట్ కమ్మిన్స్, జోష్ హాజిల్‌వుడ్ తర్వాత, ఆస్ట్రేలియా ఫాస్ట్ బౌలింగ్ ఆల్ రౌండర్ మిచెల్ మార్ష్ కూడా రాబోయే ఐసీసీ టోర్నమెంట్‌కు దూరంగా ఉండబోతున్నాడు. మిచెల్ మార్ష్ పేరు ఇప్పటికే లిస్ట్‌లో లేదు. ఆస్ట్రేలియా సెలెక్టర్ జార్జ్ బెయిలీ కూడా ఛాంపియన్స్ ట్రోఫీ 2025 నుంచి అతని తొలగింపును ధృవీకరించారు. ఈ ముగ్గురు ఆటగాళ్లతో పాటు, ఆస్ట్రేలియాకు చెందిన మరో ఫాస్ట్ బౌలింగ్ ఆల్ రౌండర్ మార్కస్ స్టోయినిస్ కూడా అకస్మాత్తుగా వన్డే క్రికెట్ నుంచి రిటైర్ కావడం ద్వారా అందరినీ ఆశ్చర్యపరిచాడు. 2025 ఛాంపియన్స్ ట్రోఫీ కోసం ఆస్ట్రేలియా జట్టులో అతని పేరు ఉంది. కానీ, ఇప్పుడు అతని స్థానంలో మరొక ఆటగాడిని తీసుకోవలసి ఉంటుంది. స్టోయినిస్ ఆస్ట్రేలియా తరపున టీ20 అంతర్జాతీయ ఫార్మాట్‌లో ఆడటం కొనసాగిస్తున్నాడు. ఇప్పుడు కమ్మిన్స్, జోష్ హాజిల్‌వుడ్ స్థానంలో సీన్ అబాట్, స్పెన్సర్ జాన్సన్ ఆస్ట్రేలియా జట్టులో చోటు సంపాదించవచ్చు. బ్యూ వెబ్‌స్టర్ ఫాస్ట్ బౌలింగ్ ఆల్ రౌండర్‌గా చోటు సంపాదించడంలో ముందున్నాడు. మార్ష్ స్థానంలో భారత్‌తో జరిగిన చివరి టెస్ట్ మ్యాచ్‌లో అరంగేట్రం చేయడం ద్వారా అతను ఆకట్టుకున్నాడు.

# ప్రభాస్‌కు జోడీగా సాయి పల్లవి



పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ ప్రస్తుతం వరుస సినిమాలతో ఫుల్ బిజీగా గడుపుతున్నాడు. రీసెంట్ గా రెండు బ్లాక్ బస్టర్స్ తో ఫుల్ జోష్ లో ఉన్నాడు రెబల్ స్టార్. ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో వచ్చిన సలార్ సినిమా సంచలన విజయం సాధించింది. యాక్షన్ ఎంటర్టైనర్ గా తెరకెక్కిన ఈ సినిమా భారీ విజయాన్ని అందుకుంది. మరోసారి ప్రభాస్ సత్తా ఎంతో బాక్సాఫీస్ కు రుచి చూపింది సలార్ ఈ సినిమా దాదాపు రూ. 700కోట్లకు పైగా వసూల్ చేసింది. ఇప్పుడు ఈ సినిమాకు సెకండ్ పార్ట్ ను తెరకెక్కించనున్నారు. అలాగే నాగ్ అశ్విన్ దర్శకత్వంలో కల్కి సినిమా చేశాడు ప్రభాస్. ఇక ఈ సినిమా గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు.. బాక్సాఫీస్ ను షేక్ చేసింది కల్కి.. ఏకంగా రూ. 1000కోట్లకు పైగా వసూల్ చేసి ఇండస్ట్రీ హిట్ గా నిలిచింది. ఇక ఇప్పుడు బ్యాక్ టు బ్యాక్ సినిమాల షూటింగ్స్ తో బిజీ బిజీగా గడుపుతున్నాడు ప్రభాస్. త్వరలోనే రాజా సాబ్ సినిమాతో ప్రేక్షకుల ముందుకు రానున్నాడు. ఈ సినిమాకు మారుతి దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ సినిమాలతో పాటు సందీప్ రెడ్డి వంగతో స్పిరిట్, ప్రశాంత్ సలార్ 2, కల్కి 2 సినిమాలు చేస్తున్నాడు. వీటితో పాటు హనురాఘవపుడి దర్శకత్వంలో ఓ సినిమా చేస్తున్నాడు. హను తెరకెక్కిస్తున్న సినిమాకు ఫౌజీ అనే ఆసక్తికర టైటిల్ పరిశీలిస్తున్నారు. ఈ సినిమా యుద్ధనేపథ్యంలో ఉంటదని టాక్. కాగా ఈ సినిమా పూజాకార్యక్రమం ఆ మధ్య మొదలైంది. త్వరలోనే రెగ్యులర్ షూటింగ్ ను కూడా ప్లాన్ చేస్తున్నారు. అలాగే ఈ సినిమాలో హీరోయిన్ గా ఇమాన్వీ నటిస్తుందని కన్ఫార్మ్ చేశారు. అయితే ఇప్పుడు ఈ సినిమాలో మరో హీరోయిన్ కూడా నటిస్తుందని టాక్ వినిపిస్తుంది. ఫౌజీ సినిమాలో సాయి పల్లవి హీరోయిన్ గా నటిస్తుందని తెలుస్తుంది. పీరియాడిక్ కాన్సెప్ట్‌తో తెరకెక్కుతున్న ఈ సినిమాలో ఫ్లాష్ బ్యాక్ స్టోరీలో హీరోయిన్ గా సాయి పల్లవి అయితే బాగుంటుందని భావించిన దర్శకుడు ఆమెను సంప్రదించినట్టు తెలుస్తుంది. మరి ఈ వార్తల్లో వాస్తవం ఎంత అన్నది తెలియాల్సి ఉంది. గతంలో హనురాఘవపూడి దర్శకత్వంలో సాయి పల్లవి పడిపడి లేచే మనసు సినిమా చేసిన విషయం తెలిసిందే..

# రూ.5000లతో ఇండియాకు వచ్చింది.. అవకాశాల పేరుతో మోసపోయి..

బాలీవుడ్ హీరోయిన్ నోరా ఫతేహి గురించి చెప్పక్కర్లేదు. ఎలాంటి బ్యాగ్రౌండ్ సపోర్ట్ లేకుండా కేవలం 5000లతో ముంబై చేరుకుని అవకాశాల కోసం ప్రయత్నించింది. కెరీర్ తొలినాళ్లల్లో ఎన్నో సవాళ్లు, అవమానాలు ఎదుర్కొని.. తన ప్రతిభతో మెప్పించింది. సినిమాల్లో స్పెషల్ సాంగ్స్ ద్వారా చాలా పాపులర్ అయ్యింది. తెలుగులోనూ పలు చిత్రాల్లోనూ స్పెషల్ సాంగ్స్ చేసి అలరించింది. అయితే ఈ హీరోయిన్ కెరీర్ తొలినాళ్లలో ఎన్నో అవమానాలు, విమర్శలు ఎదుర్కొంది. అనేకసార్లు అవకాశాల పేరుతో మోసపోయింది. సినిమాల్లో ఛాన్స్ అని చెప్పి.. చివరకు ఆ ఆఫర్ మరో అమ్మాయికి ఇచ్చి మోసం చేశారు మేకర్స్. అలాగే బాడీ షేమింగ్ కామెంట్స్ ఎదుర్కొంది. రూ.5000లతో ముంబై వచ్చి.. అవకాశాల కోసం ప్రయత్నాలు మొదలుపెట్టింది. సినీరంగంలో నటిగా వెలగాలని ఎన్నో ఆశలలతో చేతిలో రూ.5000లతో ముంబై చేరుకుంది. ఆమె ఇండో మొరాకో కెనడియన్. మోడలింగ్ రంగంలోకి అడుగుపెట్టింది. ఆ తర్వాత తొమ్మిది మంది మానసిక రోగులు ఉన్న రోడ్డుపై బస చేసింది. బ్రెడ్స్, గుడ్లు తింటూ బ్రతికింది. కానీ ఇప్పుడు పాన్ ఇండియా సెన్సేషన్ అయ్యింది. ఇటీవల విడుదలైన తన సినిమా మడ్గావ్ ఎక్స్‌ప్రెస్ విజయంలో మునిగిపోయిన నోరా ఫతేహి, మషబుల్ ఇండియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో తన కెరీర్ తొలినాళ్లను గుర్తుచేసుకుంది. "నేను మూడు అపార్ట్‌మెంట్‌లో తొమ్మిది మంది మానసిక రోగులతో నివసించాను, అక్కడ నేను మరో ఇద్దరు అమ్మాయిలతో కలిసి గదిని పంచుకున్నాను. ఆ సమయంలో ఎన్నో బాధలు భరించాను. సినిమాల్లో ఆఫర్స్ కోసం తక్కువ పారితోషికం తీసుకోవడానికి రెడీ అయ్యాను. కొన్నిరోజులకు కేవలం గుడ్లు, బ్రెడ్స్ మాత్రమే తింటూ బతికాను. ఎన్నో ఆఫీసుల చుట్టూ తిరిగాను. అనేక అడిషన్స్ ఇచ్చాను. కానీ సినిమాలో ఛాన్స్ అని చెప్పి.. ఆ తర్వాత నా స్థానంలోకి మరో అమ్మాయిని తీసుకున్నారు. ఎన్నో అవమానాలు, తిరస్కరణలు, బాధాకరమైన అనుభవాలను ఎదుర్కొన్నాను " అంటూ చెప్పుకొచ్చింది. ఆ తర్వాత సినిమాల్లో ఆఫర్స్ అందుకుని అందం, అభినయంతో మెప్పించింది. దిల్బర్ పాటతో నోరా ఒక్కసారిగా ఫేమస్ అయ్యింది. దీంతో ఆమెకు హిందీలో వరుస ఆఫర్స్ వచ్చాయి. నోరా ఫతేహి ఎక్కువగా స్పెషల్ సాంగ్స్ ద్వారా అలరించింది.



# గోపీచంద్ పవర్ కంబ్యాక్ కోసం అభిమానుల ఎదురుచూపులు



మాచో స్టార్ గోపీచంద్ తన కెరీరులో బలమైన కంబ్యాక్ కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఈ మధ్య కాలంలో గోపీచంద్‌కు సరైన కంటెంట్ లభించకపోవడంతో అనేక సినిమాలు నిరాశపరిచాయి. దర్శకుడు శ్రీను వైట్లతో చేసిన 'విశ్వ' కూడా ఆశించిన ఫలితాన్ని ఇవ్వలేదు. 'భీమా' కమర్షియల్‌గా ఓకే అనిపించినప్పటికీ హిట్ ముద్ర పడలేదు. అటువంటి సినిమాలు 'రామబాణం', 'పక్కా కమర్షియల్', 'ఆరడుగుల బులెట్', 'చాణక్య', 'పంతం' వంటివి కూడా ఫలితాన్ని చూపించకపోయాయి. గోపీచంద్ తన పనిలో పూర్తి కష్టపడుతున్నప్పటికీ సరైన కథలు, స్క్రిప్ట్ దొరకడం లేదు. అయితే, తాజాగా గోపీచంద్ మరో రెండు డెంగి డైరెక్టర్ల ప్రాజెక్టులకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడని వార్తలు వస్తున్నాయి. ఒకవేళ ఈ ప్రాజెక్టులు పూజించబడితే, ఆయనకు సరైన కంటెంట్ లభించగలిగే అవకాశం ఉంది. మొదటి పేరు సంపత్ నంది. ఇంతకు ముందు ఆయనతో గోపీచంద్ చేసిన 'సీటీమార్' పెద్దగా ఆడలేదు. కానీ 'గౌతమ్ నందా' అనుకున్నంత విజయాన్ని సాధించలేకపోయింది. అయితే, సంపత్ మాస్ సినిమాలు, గోపీచంద్ కి సరిపోయే కథలతో ఉన్నాడని, అందుకే మూడవసారి ఈ కలయికలో పని చేయాలని నిర్ణయించుకున్నారని సమాచారం. ప్రస్తుతం సంపత్ నంది, హీరో శర్వానంద్ తో భారీ పాన్ ఇండియా చిత్రం చేస్తున్నాడు. అటువంటి సినిమా పూర్తయిన తర్వాత ఈ ప్రాజెక్టు మొదలవుతుందని అంచనా వేస్తున్నారు. రెండవ పేరు సంకల్ప్ రెడ్డి. ఆయన గతంలో 'ఘాజి' సినిమాతో మంచి పేరు సంపాదించుకున్నాడు. కానీ, 'అంతరిక్షం', 'ఐబీ 71' వంటి సినిమాలు అభిమానులను నిరాశ పరిచాయి. ఈసారి గోపీచంద్ కోసం సంకల్ప్ రెడ్డి పవర్ ఫుల్ బ్యాక్‌డ్రాప్‌లో పీరియాడిక్ కంటెంట్ సిద్ధం చేస్తున్నట్లు సమాచారం. ఇదే ఇప్పుడు మొదలు కావొచ్చని అంటున్నారు.

# ఇండస్ట్రీకి దూరంగా పూనమ్ బజ్వా



వివిధ కారణాలతో సినిమా ఇండస్ట్రీకి దూరంగా ఉంటున్నప్పటికీ సోషల్ మీడియా ద్వారా ఫ్యాన్స్ తో నిత్యం టచ్ లో ఉంటారు కొందరు అందాల భామలు. అలా ఇప్పుడు కూడా ఓ తెలుగు హీరోయిన్ నెట్టింట గత్తర లేపుతోంది. అందం అభినయం ఉన్న కూడా అవకాశాలు మాత్రం అందుకోలేకపోతుంది. ఇంతకూ ఆమె ఎవరో తెలుసా.? సినిమా ఇండస్ట్రీలో అందం అభినయం ఉండి అవకాశాలు రాక ఎదురుచూస్తున్న హీరోయిన్స్ చాలా మంది ఉన్నారు. అందం, నటనతో ప్రేక్షకులను ఆకట్టుకున్నప్పటికీ ఛాన్స్ లు రాక ఇండస్ట్రీకి దూరం అయ్యారు. అలాంటి వారు చాలా మంది ఉన్నారు. వారిలో ఈ ముద్దుగుమ్మ ఒకరు. హీరోయిన్ గా ఎంట్రీ ఇచ్చిన ఈ ముద్దుగుమ్మ ఆతర్వాత అంతగా గుర్తింపు తెచ్చుకోలేకపోయింది. దాంతో అవకాశాలు తగ్గి క్యారెక్టర్ ఆర్టిస్ట్ గా చిన్న చిన్న పాత్రలు చేసింది. అయినా కూడా ఆశించిన స్థాయిలో గుర్తింపు తెచ్చుకోలేకపోయింది. ఆతర్వాత కోలీవుడ్ లో అదృష్టాన్ని పరీక్షించుకుంది. తమిళ్ లో వరుసగా సినిమాలు చేసింది. కానీ లాభం లేకుండా పోయింది. అలాగే కన్నడ, మలయాళంలోనూ ట్రై చేసింది. అయినా సక్సెస్ అవ్వలేదు. ఓ దర్శకుడిని రహస్యంగా పెళ్లి చేసుకొని వార్తల్లోనూ నిలిచింది. ఇంతకూ ఈ ముద్దుగుమ్మ ఎవరో తెలుసా.? చాలా మంది ముద్దుగుమ్మలు ప్రస్తుతం ఇండస్ట్రీకి దూరంగా ఉంటున్నారు. వారిలో పూనమ్ బజ్వా ఒకరు. నవదీప్ హీరోగా నటించిన మొదటి సినిమాతో హీరోయిన్ గా పరిచయం అయ్యింది. ఆతర్వాత ప్రేమంటే ఇంతే అనే సినిమాలో నటించారు. ఆతర్వాత నాగార్జున హీరోగా నటించిన బాస్ సినిమాలో హీరోయిన్ ఫ్రెండ్ గా నటించింది. అలాగే అల్లు అర్జున్ నటించిన పరుగు సినిమాలో హీరోయిన్ సిస్టర్ గా నటించింది. ఇది కూడా చదవండి :ఆ హీరో ఎందుకూ పనికిరాడని వాళ్ల నాన్న తెగ బాధపడ్డాడు.. ఇంతకీ అతను ఎవరంటే ఆతర్వాత తమిళ్ లోనూ సినిమాలు చేసింది. అలాగే కన్నడ, మలయాళ భాషల్లోనూ సినిమాలు చేసింది. తెలుగులో చివరిగా బాలకృష్ణ నటించిన ఎన్.టి.ఆర్. కథానాయకుడు సినిమాలో కనిపించింది. ఈ సినిమాలో గారపాటి లోకేశ్వరి పాత్రలో నటించింది. ప్రస్తుతం ఈ చిన్నది అవకాశాలు లేక సోషల్ మీడియాతోనే ఎక్కువ సమయం గడుపుతుంది. తన గ్లామరస్ ఫోటోలు షేర్ చేస్తూ అభిమానులను ఆకట్టుకుంటుంది. ఇదిలా ఉంటే 'ఓం త్రీడి' సినిమాను తెరకెక్కించిన సునీల్ రెడ్డితో పూనమ్ కి రహస్యంగా పెళ్లి జరిగిందని వార్తలు వచ్చాయి. దీని పై క్లారిటీ లేదు. ప్రస్తుతం సోషల్ మీడియాలో ఈ అమ్మడి ఫోటోలు, వీడియోలు తెగ వైరల్ అవుతున్నాయి.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com